7. Our recommendations apply to the workers employed in the service unit at Bombay of Digivijiya Cement Company.

8. There are no valid reasons for excluding the Cement Unit of Mysore Iron & Steel Company from the scope of our recommendations. Therefore, our recommendations apply to the workers of that Unit.

9. The Industry does not appear to have the capacity to bear the burden of wage increases recommended in this report. The Government may be pleased to consider this aspect.

10. Our recommendations will not extend to the new Cement Factories for a period of 18 months from the date of commencement of the production. During this period, they shall be required to pay 75 % of the revised wages, Dearness Allowance etc , recommended by us.

11. We are of the opinion that our recommendations should take effect from 1st April, 1967.

POINT OF INFORMATION

re : Relief measures for the cyclone Victims.

(శ్రీ) బి. నిరంజనరావు :—అధ్యక్షా, అధిక వర్షాలు పడిన తరువాత ముఖ్య మంత్రిగారు స్టేటుమెంటు యిచ్చారు. ఇచ్చి అప్పుడే దాదాపు 7, 8 రోజులు అయిపోయింది. ఇంతవరకు ఆ ప్రాంతాలలో ఏమీ సహాయము జరక్కపోవడం వల్ల వ్యవసాయ కూలీలు, సన్నకారు రైతులు వ్యవసాయ పనులు లేక కూటికి అలమటిస్తున్నారు. వారికి ఎటువంటి సహాయము చేయమని జిల్లా కలక్టర్లకు ఉత్తరువులు ఇచ్చారు. వారికి ఏమి పంపించారు అన్నది ఈ సభకు తెలియదు. అక్కడ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. నేను నోటీసు కూడా ఇచ్చాను. దాని మీద ఏ ఒక్క మంత్రిగారయినా ఏమి చేసినదీ చెపితే బాగా ఉంటుంది, ఇది చాలా విచారకరమైన విషయము.

(శ్రీ) భాట్టం శ్రీరామమూర్తి :—నేను నిన్నటి రోజునే అసెంబ్లిలో దీని విషయం ప్రస్తావనకు తెచ్చాను. రెండు రోజులలో నిర్ణయము చేస్తామన్నారు, ఏమి చర్యలు తీసుకునేది తెలియజేస్తామని చెప్పారు. ప్రజల పరిస్థితి చాలా దుర్భరంగా ఉంది. చాలా దారుణంగా ఉంది. ఇప్పటికైనా సరే ఏమిచర్యలు తీసుకున్నది సభాపేదికమీద పెట్టాలి. ఇది కాక ఇంకా ఏమయినా ఉంటే దాని మీద తరువాత చర్చించుకోవచ్చు.

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ వై. వెంకటాస్వామి) :—ఐయమ్ఎస్ లోన్సు క్రింద పార్టు రెపరమ్స్ లోన్స్ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వాన్ని రు. 11 కోట్లు అడగడం జరిగింది. ఆ సందర్భంగా డైరక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌ని మొన్న ఢిల్లీకి పంపడం కూడ జరిగింది. వారు ఈ రోజో రేపో రావాలి అనుకుంటున్నాము. వారు రాగానే అ రు. 11 కోట్లు విడుదల అవుతుంది. ఇదివరకు బాకీలు, డ్యూస్ ఉన్నవారికి కూడా అటువంటి తేడా లేకుండా ప్రెష్‌గా లోన్స్ ఇవ్వడానికి కూడా ఏర్పాట్లు జరుగబోతున్నాయి.

(శ్రీ) బి. నిరంజనరావు :—పనులు పోయినవారికి పనులు కల్పించాలి అంటే ఢిల్లీకి పంపించారు అంటున్నారు...

(శ్రీ) వై. వెంకట్రావు :—అంతేకాదు. కమ్యూనిటీ నర్సరీస్ రెయిజ్ చేయడానికి కాని, ప్లాంటు ప్రొటెక్షన్‌కి కాని సబ్సిడీ ఇవ్వాలని ఆర్డర్లు చేయబోతున్నాము. డైరక్టరు ఆఫ్ అగ్రికల్చరు ఢిల్లీ నుంచి రాగానే, రేపో ఎల్లుండో ఆర్డర్సు ఇవ్వబోతున్నాము.

(శ్రీ) భాట్టం శ్రీరామమూర్తి :— ఇదివరకు అనేకమైన సూచనలు, సలహాలు ఇవ్వబడ్డాయి. మరల భూమి దున్నుకునేందుకు, విత్తనాలు సప్లయి చేసేదానికి ఋణాలు ఇచ్చేదానికి, ఇళ్ల స్థలాలు ఇచ్చేదానికి, ఆల్టర్‌నేటివ్ ఎకామొడేషను

ఇచ్చేదానికిఅనేక మైన సూచనలుచేయబడ్డాయి ఇవిఅన్నీతిరిగిఆలోచిస్తామనిచెప్పారు. ఏటిమీద స్పెసిఫిక్‌గా ఏమయినా జి. వో. జారీ చేశారా? ఇటువంటి నిర్ణయము తీసుకున్నామని ప్రభుత్వం ప్రకటించాలి. అలాకాకుండా మానోటి మాటే జి.వో. అనుకోమని చెప్పినప్పటినుంచి ఇక మాటలతో సరిపెట్టి జి. వో. లు ఇవ్వడం మానేశారా? జి వో. ఇస్తారా, ఇవ్వరా? ఇస్తే ఏమిఇచ్చారు? మాకు తెలియపరుస్తారా, తెలియపర్చరా?

(శ్రీ) వై. వెంకటాద్రివు:— ప్రభుత్వానికి జి. వో. ఇవ్వాలనే ఆలోచన ఉంది...

(శ్రీ) పూల సుబ్బయ్య:—ఎమిలిరేటివ్ మెజర్స్, సహాయక చర్యలు ఏమిటి అవి విభిన్న రూపంగా ఉన్నాయి. (1) మేత తీసివేయడం, (2) వారికి పనులు కల్పించడం (3) ఆర్థిక సహాయం చేయడం .. వగైరా. ఇవి అన్నీ కూడా ఏ ఏ చర్యలు ఎలా తీసుకోవాలి అన్నది స్పెసిఫిక్‌గా ఇనస్ట్రక్షన్స్ ఇచ్చారా అన్నది ప్రశ్న యొక్క సారాంశము. దానికి వారు అసలు ఇచ్చారా? అట్లా ఇనస్ట్రక్షన్స్ జారీచేశారా లేదా అన్నప్రశ్నకు ఏదో రూ. 11 కోట్ల క్రెడిట్ అడిగాము, వారు రాలేదు అంటే...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— వారి డిపార్టుమెంటుకు సంబంధించినంతవరకు వారు చెప్పారు.

(శ్రీ) బి. నిరంజనరావు:— పనులు లేని సన్నకారు రైతులకు, వ్యవసాయ కూలీలకు మీరు ఏమి సహాయము చేస్తున్నారు?

(శ్రీ) వై. వెంకటాద్రివు:— ఇప్పుడు ఐ,యమ్ఎస్ లోన్సు క్రింద దెబ్బ తిన్న ప్రాంతాలలో రూ. 5 కోట్లు ఇవ్వడానికి నిర్ణయం చేసుకొన్నారు. అంతేకాకుండా ఈ లోన్సు ఇచ్చేటప్పుడు పాత బాకీలతో నిమిత్తం లేకుండా స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి ఇవ్వాలని, ఎట్లా అయితే సబ్సిడీ ఉందో దానినే కంటిన్యూ చేయాలన్న నిర్ణయం చేసుకున్నాము, అంతేకాకుండా సాండు కాస్టు ఎక్కడ ఉన్నదో అక్కడ కాస్టు రిక్లమేషను 50 శాతం స్మాల్, మార్జినల్ ఫార్మర్స్‌కి ఇవ్వాలని కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది. పెస్టిసైడ్స్, సీడ్సు కూడా స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి 50 శాతం సబ్సిడీగా ఇవ్వాలని కూడా నిర్ణయము జరిగింది. అంతేకాకుండా ప్లాంటు ప్రొటెక్షన్ మెజర్స్‌కి కూడా సబ్సిడీ ఇవ్వాలన్న నిర్ణయం జరిగింది. ఇవి అన్నీ పొందుపరచి రేపో ఎల్లుండో జి వో. ఇవ్వాలని నిర్ణయం చేసుకున్నారు. గౌరవసభ్యులు నిరంజనరావుగారు వ్యవసాయం ఏమిచేస్తున్నారని అడిగారు. వరద దెబ్బ తిని నిరాశ్రయులై రక్షితప్రాంతాలకు వచ్చినవారికి, కొన్ని ప్రాంతాలలో బాగా దెబ్బతిన్నవారికి ప్రభుత్వం ఈనాటి వరకు రేషన్ ఇచ్చి ఆదుకుంటోంది. అంతేకాకుండా కేనాల్స్ బ్రీచ్ అయినచోట్ల డ్రెయిన్స్ బ్రీచ్ అయినచోట్ల వాటిని మరమ్మత్తులు చేయడానికి రూ. 8 కోట్లు

ఇవ్వడం జరిగింది. ఈ వర్క్స్ క్రింగ, 'షెడ్ పర్ వర్క్' స్కీము క్రింద వీరందరిని ఎంగేజ్ చేస్తాము. రేపు బీ కార్యక్రమాలలో వీరందరిని తరువాత చేర్చాలని ప్రభుత్వం అనుకుంటోంది.

(ఇంటరప్షను)

మిస్టర్ డెప్యూటీ స్పీకరు:— మీరు ఫార్మల్ మోషన్‌తో రావాలి.

(శ్రీ) భాట్టం శ్రీరామమూర్తి — స్పెసిఫిక్‌గా మోషన్ ఇస్తాము. రేపు ప్రొద్దున రెడీగా రమ్మనమని చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ఈ నిమిషంకు మీరు ఫార్మల్‌గా మోషను ఇవ్వండి. మీరు అడిగినదానికి వారు ఆన్ ది స్పాట్ చెప్పారు

(శ్రీ) వి. రంగారావు:— ఇప్పుడు బుడమేరు వరదలు రావడం వల్ల ఎన్ని గ్రామాలు మునిగిపోయినాయి. ఎన్ని ఎకరాలలో పంట నష్టమయింది? ఆ వివరాలు ఏమయినా ప్రభుత్వంవారు తెప్పించారా? తెప్పిస్తే చెపుతారా?

(శ్రీ) వై. వెంకటాద్రి:— కృష్ణా జిల్లాలో 1.25 లక్షల యెకరాలు నష్టపడటము జరిగినట్లు తెలిసింది. అంతకంటె హాఫ్ హేండెడ్‌గా చెప్పలేను కావాలంటే రేపు వివరాలు ఏ గ్రామాలతో యెంత నష్టం అన్నది తెప్పిస్తాను ఒక గ్రామములో 1500 యెకరాలు ఉంటె 1400 యెకరాలు కూడా నష్టపడటం జరిగింది. నేను బుడమేరు ప్రాంతములో తేలప్రోలు దగ్గర కొన్ని ప్రాంతాలు చూశాను. 1500 యెకరాలు ఆయకట్టు ఉన్న గ్రామంలో 1400 యెకరాలు నష్టపడింది. పార్టీలీ సబ్‌మెర్షన్ కొన్ని, ఫుల్లీ సబ్‌మెర్షన్ కొన్ని గ్రామాలు ఉన్నాయి. కావాలంటే సమితివైజ్ బ్రేకప్ తెప్పిస్తాను. నేను కొన్ని ప్రాంతాలు చూసినప్పుడు తయారుచేసిన వివరాలు ఉన్నాయి. కావాలంటే అందజేస్తాను.

Matters under Rule 329

Reg : Non-payment of large amounts to the sugar eane growers by the Cooperative Sugar Faetories in Visakhapatnam District.

9-40 a. m.

(శ్రీ) భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, ఈ పంచదార మిల్లులలో రైతుల దగ్గరనుంచి చెరుకు తీసుకున్నారు. ఫ్యాక్టరీ సీజను అయిపోయింది. చెరుకు తీసుకొన్న తరువాత దాని ఖరీదు చెల్లించాలి. కాని అలా చెల్లించబడ లేదు. లక్షల రూపాయలు ప్రభుత్వం యివ్వవలసి వున్నది కోఆపరేటివ్ మిల్లులు యివ్వవలసి వున్నది. ఏ రకంగా రైతాంగం తట్టుకుంటారు? వీరికి యివ్వక పోతే ఏమి చేయాలి? ఉదాహరణకు తుంపాల షుగర్ ఫ్యాక్టరీ సంగతి మనవి చేస్తాను. దాదాపు 25 లక్షల రూపాయలు యివ్వాలి రైతాంగానికి. క్రిందటి మాటు పరద వచ్చినది, ఎంతో నష్టం వచ్చినది. ప్రజానీకం ఎంతో బాధ

పడ్డారు, వారి దగ్గరనుంచి చెరకు కొని వారికి డబ్బు చెల్లించడంలేదు. డబ్బు చెల్లించకపోతే ప్రభుత్వం చూసి ఊరుకుంటే రైతు ఏమి చేయాలి ? రైతుగురించి కష్టం అయినా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోపోతే ఎలా ? రైతు దగ్గరనుంచి తీసుకొన్న చెరుకుకు ప్రభుత్వంపూచీపడి వారంరోజుల లోపల డబ్బు యిచ్చే ఏర్పాటు ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను, లేకపోతే ఘోరం అవుతుంది. దారుణం అవుతుంది. అప్పుడు ప్రజలు వారే తగిన చర్యలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వచ్చే సంవత్సరం మిల్లు అడే పరిస్థితి కూడ కనబడడం లేదు. అటుపంటి ప్రమాదం ఏర్పడుతున్నది. రైతు దగ్గరనుంచి ఎగ్రిమెంట్ కట్టించుకోవడంలేదు. ఆ మిల్లుకు చెరుకు యివ్వండి అని చెప్పడంలేదు ఆ మిల్లును యిప్పటిసరకు ఓవర్ ఆయిలింగ్ చేయడం వగైరా పని ప్రారంభించలేదు. వచ్చే సంవత్సరం మిల్లు అడే పరిస్థితి లేదు. ఆడిన సంవత్సరానికి డబ్బు యిచ్చే పరిస్థితి లెదు. తుంపాల ఫాక్టరి పరిస్థితి గురించి చెప్పాను. ఇదిగాం యితర ఫాక్టరీస్ కూడ ఉన్నాయి. తక్కిన గౌరవసభ్యులు చెపుతారు. మంత్రిగారు దీనిగురించి ఆలోచన చేస్తామని చెప్పారు. సంతోషమే, దీనిని గురించి ఒక సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. సంతోషమే. తొందరలో ఈ పని చేసి దీనిమీద తగిన చర్య తీసుకుంటారని నమ్ముతున్నాను.

శ్రీ కె. గోవిందరావు :— అధ్యక్షా, తుంపాల షుగర్ ఫ్యాక్టరీ గురించి అనేక కారణాలవల్ల చిక్కులు వచ్చినాయి. మన రాష్ట్రంలో ఒక వైపున పంచదార పరిశ్రమకు కొత్త వాటికి లైసెన్స్‌లు యిస్తు ఉన్న వాటికి, చిక్కులలో ఉన్న వాటిని ప్రభుత్వం అదుకోకపోతే చాల ప్రమాద పరిస్థితులు ఏర్పడుతాయని మనవి చేస్తున్నాను. బొబ్బిలి యూనిట్ ప్రైవేటు ఫ్యాక్టరి ఉంటే దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం కోసం సిద్ధపడింది. వాళ్ళకు ఉన్నటువంటి యిబ్బందులు తొలగించి యిప్పుడు నిజామ్ షుగర్ ఫ్యాక్టరి వారిచేత రన్ చేయిస్తున్నారు, చాల సంతోషం. గత సంవత్సరం లక్ష టన్నులకు మించి క్రషింగ్ చేసిన తుంపాల షుగర్ ఫ్యాక్టరిలో తాత్కాలికంగా కొన్ని ఇబ్బందులు వచ్చినాయని వాటికి తగిన శ్రద్ధ ప్రభుత్వం తీసుకోకపోతే అక్కడ ఉన్నటువంటి ఎకానమి అంతా రూయిన్ అయిపోయే పరిస్థితులు వున్నాయి. అక్కడ అనేక వేల మంది ఫ్యాక్టరికి చెరకు యివ్వడానికి రిలీజ్ చేశారు ఇవ్వబోతున్నారు అక్కడ పని చేసేటటువంటి 700 మంది కార్మికులు ఉన్నారు. వారిది పెద్ద సమస్య ప్రభుత్వం కొంచెం సావధానంగా యోచించి చేయాలి. వారు కొద్దిగా వర్కింగ్ కాపిటల్ అడుగుతున్నారు, ఇతరత్రా ఏమి అడగడం లేదు. కొంచెం వర్కింగ్ కాపిటల్ యిచ్చే మాట అయితే, యిప్పుడు డి కంట్రోల్ జరిగింది. దానిని ఆధారం చేసుకొని ఏదో విధంగా నడుపుకుంటామని దానిని బాగు చేసుకుంటామని అనుకుంటున్నారు. అట్లాగే రెండున్నర కోట్ల రూపాయలు లోన్ కూడ కావాలని అంటున్నారు ప్రభుత్వం దీనిపైన శ్రద్ధ తీసుకొని, ఉదాసీన భావం కాకుండా సానుభూతితో వ్యవహరించి తగినంత వర్కింగ్ కాపిటల్ యిప్పించి పని ప్రారంభం

చేయడం కోసం అవకాశం కల్పించాలి. ఇప్పుడు ఏ మాత్రం ఆఫర్స్ కూడ తీసుకోవడానికి అవకాశం లేకుండా వున్నది. సీజన్‌కు రెండు నెలలు మాత్రమే వున్నది. దయచేసి దానిని గురించి నిర్ణయం చేయాలని, ఆఫీసర్స్ అందరిని మీట్ చేసి దీనిపైన నిర్ణయం చేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

4.10 p.m.

శ్రీ వి. సన్యాసినాయుడు :— అధ్యక్షా, మిత్రులు మాట్లాడినట్లు ఈ షుగర్ ఫ్యాక్టరి చాల ఆధ్వాన్న స్థితిలో వున్నది. విశాఖపట్టణం జిల్లాలో తుంపాల షుగర్ ఫ్యాక్టరి ఈ రోజున షుమారు 22 లక్షల రూపాయలు రైతులకు బకాయి ఉన్న మాట వాస్తవం. నా నియోజ వర్గంలోనే ఉన్న రైతులకు 5 లక్షల రూపాయలు బాకీ ఉన్న మాట వాస్తవం. రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్న సంగతి మీకు తెలుసు. అనేక రకాల అప్పులు తీసుకువచ్చి పెట్టుబడి పెట్టి చేసిన వ్యవసాయం. దానికి తోడు పెనుతుఫాను వచ్చి చెరకు పొలాలన్నీ చుట్ట బెట్టి విరిచిపారేసివది చచ్చిపోయిన చెరకు చాల వున్నది. ఇటువంటి పరిస్థితిలో చెరకు తీసుకొని డబ్బు యివ్వకుండా ఉంచే ఈ రోజులలో వ్యవసాయం చేయడం చాల హాస్యా స్పదంగా వుంటుంది. ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరి యాజమాన్యం వారు మొత్తం బకాయి ఎంతో తెలియనీయ లేదు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ బాకీకి పూర్వం కూడ వారి దగ్గర డబ్బు లేని పరిస్థితులలో స్టేట్ బ్యాంక్‌లో 40,50 లక్షల రూపాయలదాకా మధ్యగా ఉండి అప్పులు ఇప్పించారు. ఈ రోజున ఆ రకమైన ఏర్పాట్లు లేక చెరుకు డబ్బు యివ్వకపోవడం ఉన్నటువంటి పరిస్థితులలో యాజమాన్యం వారు సమాధానం చెప్పలేదు. రైతులు ఆందోళన చెందుతున్నాను. ఇప్పుడు ఈ చెరుకును ఎలా పోషించి ఫ్యాక్టరి యివ్వాలనే ఆందోళన వున్నది. మంత్రిగారు సరైన సమాధానం యిచ్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

*శ్రీ ఎమ్. ఆదయ్య (పాయకరావు పేట) : అధ్యక్షా, విశాఖ జిల్లాలో షుగర్ ఫ్యాక్టరీస్ అన్నిటి పరిస్థితి అధ్వాన్న గా వున్నది. పాయకరావు పేట షుగర్ ఫ్యాక్టరిలో కూడ రైతులు 15, 20 వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన తరువాత కూడ ఆ రైతుల చెరుకుకు కటింగ్ ఆర్డర్ యివ్వకుండా వేరే వారి ఒంధువులకు, చుట్టాలకు కటింగ్ ఆర్డర్ యిచ్చుకుంటూ ఉన్నారు. ఇండెంతో ఉన్న షేర్ హోల్డర్స్‌ను ఓవర్ లుక్ చేసి వారికి సరైన ప్రాతినిధ్యం లేకుండా ఉన్నందు వలన, రైతులు చెరుకు తక్కువ ధరకు అమ్ముచున్నారు. వెంటనే కమిటి వేసి అక్కడ వున్న పాలకవర్గం మీద చర్య తీసుకోమని సభాముఖంగా కోరుతున్నాను.

శ్రీ కె.బి. నళసప్ప :—అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు చెప్పిన విషయాలు చాలమటుకు వాస్తవమే. ముఖ్యంగా విశాఖపట్టణంలో నాలుగైదు పెద్ద ఫ్యాక్టరీలు ఉన్నాయి. అన్ని జిల్లాలు ఉన్న విశాఖపట్టణం జిల్లాలో పెద్ద ఫ్యాక్టరీలు ఉన్నాయి. అందులో ఏటికొప్పాక భారతదేశంలో ప్రప్రథమ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరి అని పేరు గాంచినది. అనేక చిక్కులలో నైవది.

ఈక్కడ మేనేజిమెంట్ వారు ఎవరైనా చెరకు రైతులకు డబ్బు యివ్వడం మాత్రం ఆలస్యం జరుగుతున్నది. సంవత్సరం సంవత్సరానికి ముదిగిపోతున్నది. దాని విషయంలో చర్యలు తీసుకుంటున్నాము. ఎట్లా రికనర్ చేయాలని ఆలోచన చేస్తున్నాము.

విశాఖ పట్టణము జిల్లా భీమసింగి, అనకాపల్లి, చోడవరం, ఏటికోప్పాక మరియూ పాయకరావు పేటలో సహకార చక్కెర కర్మాగారములు ఉన్నవి. ఈ ఐదు (5 కర్మాగారములు 1977-78 గానుగాడు సీజనులో పనిచేసి అంతకు ముందు సీజను కంటె ఎక్కువ చెరకును గానుగాడినవి. పంచదార లెవీ ధర తక్కువగా ఉండుట, బహిరంగ మార్కెట్టులో ధర బాగా పడిపోవుట, ఉత్పత్తి ఖర్చు పెరుగుట, ఎక్కువకాలం గానుగాడుట మున్నగు కారణములచే ఈ కర్మాగారములకు నష్టము సంభవించినది. అన్ని ఫ్యాక్టరీలు కేంద్రప్రభుత్వము నిర్ణయించిన ధరకన్న ఎక్కువ ధరకు రైతులకు చెల్లించి యున్నది ఈ ఐదు ఫ్యాక్టరీలు ఈ క్రింద ఉదాహరించిన విధముగా చెరుకు ధర రైతులకు చెల్లించవలసి యున్నది.

		1977-78 సీజనుకు చెల్లించవలసినది. (రూ. లక్షలలో)
1.	భీమసింగి	24-90
2.	అనకాపల్లి	25-54
3.	చోడవరం	29-92
4.	ఏటికోప్పాక	54-13
5.	తాండవ (పాయకరావుపేట)	12-58

ఆంధ్రప్రదేశ్ చెరకు (అమ్మకము కొనుగోలు) చట్టనిబంధన 19 (2) ప్రకారము కర్మాగారములు చెరకు అప్పగించిన పదునాల్గు రోజులలో రైతులకు చెరకు ధరను చెల్లించవలసి యున్నది. అట్లు చెల్లించని ఎడల చెరకు అందించిన రోజు నుండి పదునాల్గు రోజుల అనంతరము 15% వడ్డితో సహా చెరకు ధరకు చెల్లించవలసి యున్నది. సదరు మొత్తమును భూమి పన్ను బకాయిలో పరిగణించి వసూలు చేయబడును. చెరకు సప్లయి చేసిన రైతులు వడ్డితో సహా చెరకుధరను వసూలు చేసుకొనుటకు హక్కు కలిగియున్నారు.

కేంద్ర ప్రభుత్వము నిర్ణయించిన చెరకుధర టన్నుకు రూ. 85-00 కాగా అనకాపల్లి సొసైటి వారు టన్నుకు రూ. 110-00 చెప్పున చెల్లించి యున్నారు. ఈ కర్మాగారము 1977-78 సీజనులో సుమారు రూ. 89 లక్షలు నష్టము పొందినది. రైతులకు చెల్లించవలసిన చెరకు ధర బకాయిల నిమిత్తమున్నూ కాకుండా 1978-79 సీజనులో గానుగాడుటకును. రూ. 65 లక్షలు ఆర్థిక సహాయము

చేయవలసినదిగా ప్రభుత్వము వారిని సదరు సొసైటి కోరియున్నది. సదరు కోరిక ప్రభుత్వము వారి పరిశీలనలో ఉన్నది.

పంచదారపై కంట్రోలు రద్దుచేయబడిన దృష్ట్యా మన రాష్ట్రములోని పంచదార కర్మాగారములు అధిక రాబడులను సంపాదించి చెరకురైతు బకాయిలను త్వరలో తీర్చగలవని ఆశించబడుచున్నది. ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పిన కంప్లయింట్స్ మా దగ్గర రాలేదు. ఆతాండవ షుగర్ ఫాక్టరీకి ఆ రైతులకు ఏరయినా అన్యాయం జరిగితే అది పరిశీలించబడుతుంది.

(శ్రీ ఎమ్. ఆదెయ్య :—రెండు నెలల క్రితం మేనేజ్‌మెంట్ గురించి ఆ పరిస్థితుల గురించి కలెక్టరుగారికి, ముఖ్యమంత్రి గారికి, మంత్రిగారికి రిపెన్‌గా విన్నవించడం జరిగింది మంత్రిగారికి అందలేదంటే మేము ఏమై పోవాలో అర్థం కావడం లేదు. అక్కడ కట్టింగ్‌కు ఆర్డర్ యివ్వకుండా బాధపడుతూ ఉంటే రైతులు షేర్‌హోల్డర్స్ అయి 15 వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన వారికి గత్యంతరం లేకపోతే ఏమైపోవాలని ప్రశ్నిస్తున్నాను.

(శ్రీ కే. బి నరసప్ప :—తాండవ విషయం చాలా పెద్దగా వున్నది. మొట్టమొదట 600 టన్నులతో ప్రారంభించి 1500 టన్నుల వరకు ఎక్స్‌పాండ్ చేయాలని అనుకొన్నారు. ఎక్స్‌పాన్షన్ క్రింద తీసుకోవాలనా, క్రొత్త యూనిట్ క్రింద తీసుకోవాలనా అని మేము భారత ప్రభుత్వంతో పోరాడుతున్నాము. క్రొత్త యూనిట్‌గా తీసుకుంటే ఆల్‌యిన్‌సెటివ్స్ వారికి వస్తాయి. ఎక్స్‌పాన్షన్ క్రింద తీసుకుంటే వారికి ఏమి రావు కాబట్టి ఆ విషయంలో మేము ప్రయత్నం చేస్తున్నాము. ఫెనాన్స్ కార్పొరేషన్ కూడ బాకి తెచ్చి యిప్పుడు అక్కడ రైల్వే యార్డులో ఉన్న 50, 60 లక్షల రూపాయల సరుకును డెలివరి తీసుకోవాలి. ఎక్స్‌పాన్షన్ స్కీము తయారు అవుతున్నది. ఈ సంవత్సరం ప్రొడక్షన్‌లోకి పోవాలి వాటి విషయంలో మేము భారత ప్రభుత్వంతో యింకా సంప్రతింపులు జరుపుతున్నాము. మీరు చెప్పిన కంప్లయింట్స్ మాత్రం మాకేమి తెలియదు.

ఇక గోవిందరావుగారు చెప్పిన విషయాల గురించి నిన్న నేను చెప్పాను. ఒకనాడు, వారికి కన్వీనియెంట్ డేట్ నాడు, అందరూ కలిసి, మా కన్‌సర్న్‌డ్ ఆఫీసర్సు కూడా వుంటారు, వారి కష్టసుఖాలు విచారించడం జరుగుతుంది. డబ్బు శాంక్షను చేయాలని ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పాము. త్వరలోనే ఒక మీటింగు ఎరేంజ్ చేసి, పెద్ద లందరితో యీ విషయం డిస్కస్ చేయడం జరుగుతుందని మనవిజేస్తున్నాను.

(శ్రీ కాట్టం శ్రీరామమూర్తి :—మీటింగు పెడుతున్నామన్నారు, సంతోషం. అయితే, రైతులకు చెల్లించవలసిన డబ్బు విషయంలో ప్రభుత్వం ఏమైనా నిర్ణయం తీసుకున్నదా? వారి వద్ద నుంచి చెరుకు తీసుకున్నారు, వారికి డబ్బు మాత్రం

చెల్లించలేదు. వారు యిబ్బందిలో వున్నారు, వాని గురించి ప్రభుత్వం తీసుకునే చర్య ఏమిటి?

(శ్రీ) కె బి. నరసప్ప :—ఇవన్నీ కోఆపరేటివ్ సొసైటీస్, ప్రభుత్వం డైరెక్టుగా ఇంటర్ ఫీరియర్ కాలేదు. చెరుకు సప్లయ్ చేసిన రైతులకు యింత యింటరెస్టు యివ్వాలని వుంది. వారు కోర్టుకు వెళ్లి నష్టపరిహారం కోరవచ్చు.

(శ్రీ) భాట్టం శ్రీరామమూర్తి :—ఇందులో ప్రభుత్వం తీసుకునే చర్య ఏమీ లేదా?

(శ్రీ) కె.బి నరసప్ప :—మేము కొంత డబ్బు వర్కింగ్ కాపిటల్‌గా సహాయం చేసి రైతుల బకాయిలు చెల్లించడానికి సహాయం చేయడానికి ప్రయత్నిస్తున్నాం.

(శ్రీ) భాట్టం శ్రీరామమూర్తి :—రైతులనుంచి యీ కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ చెరుకు తీసుకుని డబ్బు చెల్లించలేదు. వారు చాలా యిబ్బందులకు లోనవుతున్నారు. వారికి ఆ డబ్బు చెల్లించేట్లు చేయడానికిగాను తగు చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం పూనుకుంటుందా, లేదా?

(శ్రీ) కె.బి. నరసప్ప :—లాండ్ రెవెన్యూ రికవరీ యాక్టు క్రింద డబ్బు వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నాం. డైరెక్టుగా కాదు. తూర్పు సొసైటీ చేయవలసి వుంటుంది.

(శ్రీ) భాట్టం శ్రీరామమూర్తి :—ఆ డబ్బు రైతులకు చెల్లించేటట్లు చేస్తారా, లేదా?

(శ్రీ) కె. బి. నరసప్ప :—చేస్తాం.

(శ్రీ) వి. సన్యాసినాయుడు :—చేస్తాం అంటున్నారు మంత్రిగారు. ఎంత కాలంలోగా వారికి చెల్లించేటట్లు చేస్తారు? అక్కడ రైతులు చాలా ఆందోళన పడుతున్నారు. ఇప్పుడు వారికి పెట్టుబడిలేదు. అందువలన ఫలానా టైములోగా అని మంత్రిగారు ఖచ్చితంగా చెప్పాలి.

(శ్రీ) కె. బి. నరసప్ప :—ఖచ్చితంగా చెప్పలేను. మంత్రిగారితో కూడా చర్చించడం జరిగింది. త్వరలోనే — యీ బడ్జెట్ అయిన తరువాత, వర్కింగు కాపిటల్‌గా కొంత డబ్బు వారికి...

(శ్రీ) వి సన్యాసినాయుడు :—నెల తరువాత వారికి డబ్బు యిస్తే చెరకు పోతుంది. ఇప్పుడు వారికి పెట్టుబడి కావాలి. ఎంత త్వరగా యివ్వగలరో ప్రభుత్వం చెప్పాలి.

(శ్రీ) కె.బి. నరసప్ప :—ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా యిస్తాము.

(శ్రీ) ఎమ్. ఆదయ్య :—పాయకరావుపేట విషయం మంత్రిగారు మనవి చేశారు. ఆ విషయం అందరికీ తెలుసు. అయితే, నా మనవి ఏమిటంటే—

ఫ్యాక్టరీ అభివృద్ధి కొరకు ప్రయత్నిస్తున్నామంటున్నారు. అయితే, ఆ ఫ్యాక్టరీ అభివృద్ధి కొరకు షేర్ హోల్డర్సుగా వున్నవారిని ఓవర్ లుక్ చేసి, వారి బంధువులకు చుట్టాలకు యిచ్చుకునే పరిస్థితి యికముందు రాకుండా చూడాలి మంత్రిగారు.

(శ్రీ) కె. వి. నరసప్ప :—ఆ వివరాలన్నీ పంపించండి, పరిశీలిస్తాం.

re : Non-Payment of salaries to the staff of the Colleges of Bapiraju Dharma Samstha (West Godavari District)

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో వున్న చింతలపాటి బాపిరాజు ధర్మసంస్థల యాజమాన్యం క్రింద నడుస్తున్న విద్యాలయాల్లో వున్న అధ్యాపకులకు, దానికి సంబంధించిన సిబ్బందికి గత రెండు సంవత్సరాలనుంచి జీతాలు అందడంలేదని, సక్రమంగా చెల్లింపు జరగడంలేదని, అనేక లోపాలు దానిలో జరుగుతున్నాయని—ఆ విషయాన్ని అనేకసార్లు మన సభాదృష్టికి, గౌరవనీయులయిన ఆప్పటి విద్యామంత్రిగారి దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇవన్నీ చెప్పినప్పుడు, యీ విధంగా విజ్ఞప్తులు చేసినప్పుడు పోయిన ప్రభుత్వంలో విద్యాశాఖామంత్రిగా వున్న గౌ. మండలి వెంకట కృష్ణారావు గారు 18—12—77న యీ విద్యా సంస్థలన్నింటినీ ప్రభుత్వం తీసుకుంటుందని, ప్రభుత్వం తీసుకుని ఆ అధ్యాపకులకు, సిబ్బందికి సక్రమంగా జీతాలు చెల్లించే వ్యవస్థ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. ఆ తరువాతనైనా, అది అమలు పరచబడలేదు. మరల కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడు ఆప్పుడు విద్యామంత్రిగా వున్నవారు కూడా 27-8-78 న యీ విద్యా సంస్థలన్నింటిని, ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని వారికి సక్రమంగా జీతాలు చెల్లించే ఏర్పాటు చేస్తామని మరల వీరు కూడ హామీ యివ్వడం జరిగింది ఇదంతా జరిగినప్పటికి-దాదాపు రెండు సంవత్సరాలు అయిపోతూ వుంటే అక్కడున్న అధ్యాపకులకు జీతాలు చెల్లించకపోవడం వలన, వారు పెట్టుకున్న విజ్ఞప్తులను ప్రభుత్వం యిప్పటివరకూ పరిశీలించకపోవడంవలన, మార్గాలన్నీ వారు చూసి యిక గత్యంతరంలేని పరిస్థితిలో, యీ హైదరాబాద్ నగరంలో మన సెక్రటేరియట్ ఎదురుగా-దానికి సంబంధించిన అధ్యాపకులు, సిబ్బంది 1-8-78 నుంచి నిరాహారదీక్ష కార్యక్రమానికి పూనుకోవలసి వచ్చింది ఇది ఎంత శోచనీయమైన పరిస్థితి అంటే — యిప్పటివరకు యీ సమస్యను రెండు అసెంబ్లీలలో, యిద్దరు విద్యామంత్రులు—అంతకుముందు లోపలగాని, బయటగాని దీనిపై తీవ్రమైన చర్చ జరిగి, దీనిని నిర్వహిస్తున్న యాజమాన్యం వారే యీ యాజమాన్యాన్ని ప్రభుత్వానికియ్యమని, ప్రభుత్వమే తీసుకుని మెయిన్‌టెయిన్ చేయమని చెప్పడం జరిగిందని ఆనాడు పత్రికలలో వచ్చింది. వారిచ్చిన ఎస్యూరెన్స్ ఆ విధంగానే వుందా ? లేక విత్‌డ్రా చేసుకున్నారా ? విత్‌డ్రా చేసుకుంటే దానికి కారణాలేమిటి ? వారు విత్‌డ్రా చేసుకోవడం, చేసుకోకపోవడం, ప్రభుత్వం తీసుకోవడం ఆ మాట అట్లా వుండగా, మనం ఒక ప్రక్కన విద్యాభివృద్ధి జరగాలి అంటున్నాం; రెండు

సంవత్సరాల నుంచి వారికి జీతాలు సక్రమంగా చెల్లించబడడం లేదు, మంత్రులు హామీ యిచ్చినప్పటికీ అవి అమలు జరగలేదు. ఇది చాలా శోచనీయమైన విషయం. అందువలన, మీ ద్వారా నేను మంత్రిగారిని కోరేదేమంటే—యిప్పటికి జరిగిందేదో జరిగిపోయింది. అనేక కారణాలు దానికి వుంటే వుండవచ్చు. ఇప్పుడు ప్రభుత్వమే యీ బాపిరాజు విద్యా సంస్థలన్నిటినీ స్వాధీనం చేసుకొని, అక్కడ పని చేస్తున్న అధ్యాపకులకు, స్టాఫ్‌కు సక్రమంగా, డైరెక్టర్‌గా పేమెంట్ యిచ్చే ఏర్పాటు చేసి, యిక్కడ నిరాహారదీక్ష చేస్తున్న అధ్యాపకులను విద్యామంత్రిగారుస్వయంగా వారి ప్రతినిధులను కలుసుకొని తక్షణమే నిరాహారదీక్షను విరమింపజేసి, వారు మరల తిరిగి తమ సంస్థలకు వెళ్లేటట్లుగా అక్కడ ఆగిపోయిన విద్యా కార్యక్రమాన్ని కొనసాగించేట్లుగా చేయడానికిగాను తగిన చర్యలు తీసుకోవలసిందిగా, యీ విషయంలో ప్రైమ్ లిమిట్‌తో సహా స్పష్టమైన హామీ యివ్వవలసిందిగా నేను మీ ద్వారా విద్యామంత్రిగారిని కోరుతున్నాను.

విద్యాశాఖమంత్రి (శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి) :—అధ్యక్షా, ప్రథమంగా, నేను తయారుజేసిన స్టేట్‌మెంట్‌ను చదివి, ఆ తరువాత ఏ దయినా వివరాలు కావలసి వుంటే తెలియజేస్తాను.

అధ్యక్షా, ధర్మ సంస్థలు కళాశాలల విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు 23-12-77న శాసనసభలో అప్పుడు విద్యాసాంస్కృతిక వ్యవహారాల శాఖామంత్రిగారు 13 కళాశాలలు స్వాధీనం చేసుకోబడతాయని హామీ యిచ్చారు. ఆయన యీ క్రింది విధంగా వివరించారు.

13 కళాశాలలు స్వాధీనం చేసుకోబడతాయని, వాటి పని తీరు, ఆస్తిపాస్తులు మున్నగు వాటిపై నెలాఖరులోగా సవివరమైన నివేదిక సమర్పించడానికి కళాశాలల జాయింట్ డైరెక్టర్‌ను పంపుతానని హామీ యిచ్చారు. అందుచేత, సత్వర చర్యలు తీసుకోవాలి, కళాశాలల వ్యవహారాలు పరిశీలించడానికి పంపబడిన జాయింట్ డైరెక్టర్ రికార్డ్సు పరిశీలించి, సంస్థ ఆస్తులు, అప్పులపై నివేదికను సమర్పించారు. ధర్మ సంస్థ ప్రత్యేకాధికారి తన నివేదికలో సంస్థలన్నింటికి కలిపి మేనేజిమెంటు 40 లక్షల రూపాయలు లెక్క చెప్పాలని తెలియజేశారు. కళాశాలలు స్వాధీనం చేసుకునే విషయంలో వివరాలు తయారవుతున్నందున వాటిని స్వాధీనం చేసుకునే విషయం యింకా తేలలేదు. కార్యదర్శి చాంబరులో యిటీవల జరిగిన సమావేశంలో సంస్థకు చెందిన కొంతమంది ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు. కళాశాలల స్వాధీనానికి సంబంధించిన వివరాలు మున్నగునవి, తేది విషయం పెండింగులో వుండగా ప్రత్యేకాధికారి తన నిర్వహణలోని కళాశాల ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని నిర్ణయించబడింది. సహాయం పొందిన ఆయిదు డిగ్రీ కళాశాలల విషయంలో వేతనాలు, కంటిన్‌జెన్సీస్ మున్నగు వాటి క్రింద సాలినా రూ. 10.42 లక్షలు ఖర్చు అవుతుందని ఉన్నత విద్యాశాఖ డైరెక్టరుగారు లెక్కకట్టారు. ప్రణాళికేతర బడ్జెట్ కేటాయింపులో, సహాయక

గ్రాంటు క్రింద చేయబోయే పొదుపు నుంచి యీ ఖర్చు భరించవచ్చునని కూడా ఉన్నత విద్యాశాఖ డైరక్టర్ తెలియజేశారు. ఆర్థిక శాఖ అనుమతి లభించిన వెంటనే ఒక నిర్ణయం తీసుకోబడి ఉపాధ్యాయుల వేతనాలు చెల్లింపునకై గ్రాంట్సు విడుదల చేయబడతాయి.

ప్రభుత్వం—పూర్వ ప్రభుత్వం చేసిన కమిట్‌మెంట్స్ ఏమైనా వుంటే, అవి ప్రస్తుత పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకం కానంతవరకు, వాటిని తప్పకుండా ఆనర్ చేయాలనే వుద్దేశంతో వున్నది. ఈ విషయంలో పార్టీ విభేదంతో సంబంధం లేదు. పూర్వ ప్రభుత్వం చేసిన కమిట్‌మెంటును ఆనర్ చేయాలనే వుద్దేశం ప్రభుత్వానికి ఉన్నదని గతంలో కూడా నేను మనవిజేసి వున్నాను. అందుకుగాను తీసుకోవలసిన చర్యల విషయంలో కూడా ఆ సంస్థల నిర్వాహకాధికారులయిన ప్రభాకర్‌జీని, కోదాటి నారాయణరావుగారిని కూడా పిలిపించి, గతంలో ఆ సంస్థలను నిర్వహించిన మూర్తిరాజుగారిని కూడా పిలిపించి—యీ సంస్థల నిర్వహణ విషయంలో యీనాడు తిరిగి మీరు బాధ్యత తీసుకోవడం అది మీకు వుపయోగపడే విషయం కాదు, అది మంచిది కూడా కాదు, ప్రభుత్వం తీసుకోవడానికి నిర్ణయం జరిగింది. కాబట్టి దానికి సంబంధించిన లెక్కలు మిగతా విషయాలు మీరుచెప్పే విషయాలు ఏమైనా వుంటే చెప్పమని వారిని నేనుకోరగా, రెండుసార్లు మీటింగు జరిగింది. ఆ రెండు సార్లు మీటింగులో కొన్ని వివరాలు
10-00 a.m. తెలియపరచబడినవి. ఆ తరువాత స్పెషల్ ఆఫీసర్ యిచ్చిన రిపోర్టును కూడా పర్యావలోకనం చేసి, తరువాత ఉపాధ్యాయ బృందాల యొక్క ప్రతినిధులను పిలిపించి వారితోకూడ ఒక మీటింగు ఏర్పాటు చేసి—యీ విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది, ప్రొగ్రెసివ్‌గా, తప్పకుండా వెంటనే చేయడం జరుగుతుంది. అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం. కాని ప్రతిదానికీ ఒక ప్రాసెస్ వుంటుంది.

18 కాలేజీలలో గ్రాంట్-ఇన్-ఏడ్ కు ఎడ్మిట్ కాని వాటిని తీసుకోడానికి ఇబ్బంది ఉండదు. కాని ఐదు కాలేజీలకు గ్రాంట్-ఇన్-ఏడ్ ఎడ్మిట్ కాలేదు. అదనంగా రు. 10.42 లక్షలు ఖర్చు అవుతుంది. విద్యాలయాలు ప్రారంభమైన తరువాత తీసుకోవలసి వస్తే తీసుకోడం తప్పదు. ఉన్న ఎసెట్స్, లయబిలిటీస్ ఆస్థిపాస్తులు అనేవి వేరే పర్సియివేటు వ్యక్తి చేతులలో ఉన్నాయా, అప్పుడు ఏమి చేయాలి, నోటీసు ఇవ్వాలా—ఇటువంటి విషయాలన్నీ ఎడ్మినిస్ట్రేటివ్ డిటైల్స్ అన్నీ నేరించి చేయవలసిన విషయాలన్నీ మీకందరకు తెలుసును. జాప్యం చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా నిర్ణయం తీసుకుని చేయాలనే ప్రభుత్వానికి ఉంది, అందుకే స్పెషల్ ఆఫీసరును అప్పాయింట్ చేశాం. ఉపాధ్యాయుల జీతాలకు సంబంధించినంతవరకు తక్షణమే జీతాలు యివ్వడానికి ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశాలు యివ్వడం జరిగింది. నిన్ననే సెక్రటరీ, ఎడ్యుకేషన్‌తో మాట్లాడినాము. సాధ్యమైనంత త్వరలో చర్యలు తీసుకోడానికి ఆదేశాలు యిస్తున్నాం. ఉపాధ్యాయులు ఆందోళన పడవలసిన అవసరం లేదని వారికీ కూడా తెలుసు. వారు నా వద్దకు దాదాపు

15 సార్లు వచ్చి ఉంటారు. వారి విషయాలు వ్యక్తిగతంగా కూడా తెలుసుకుంటున్నాను. వారిపట్ల నాకు సానుభూతి ఉంది. మంగళసూత్రాలు అమ్ముకునే పరిస్థితులున్నాయని నాకు తెలుసు. విద్యాలయాలలో ఒక్కదానిని తీసుకోవాలన్నా ఎన్నోచర్యలు తీసుకోవలసి యుంటుంది. ఇన్ని విద్యాలయాలను తీసుకోవాలన్నప్పుడు దానికి సంబంధించిన అవకతవకలు కొన్ని ఉంటాయి. లీగల్ ఇంప్లికేషన్స్ ఉంటాయి కనుక వాటిని వర్క్ ఔట్ చేస్తున్నాము. ఇందులో జాప్యం చేసే ఉద్దేశం లేదని, జాప్యం ఉండదని సభ వారికి తమ ద్వారా తెలియచేస్తున్నాను.

(శ్రీ) ఎమ్, వెంకయ్య నాయుడు :—మంత్రి గారు ఉపాధ్యాయులపట్ల సానుభూతి చూపించారు, సంతోషించదగిన విషయం. ఏడ్ ఉన్న వాటికి డైరెక్ట్‌గా జీతాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చామని అన్నారు. మిగతా ఐదు కళాశాలల ఉపాధ్యాయుల మాట ఏమిటి? వారు నిరాహార దీక్ష చేస్తున్నారు. వారిని విరమింప చేసి త్వరలో కళాశాలలు ఏని చేసేట్లు చేయాలి కదా. చాలా లీగల్ ఇంప్లికేషన్సు ఉంటాయి అన్నారు. స్పెషల్ ఆఫీసరును వేసారు కదా. ఆయన పరిశీలించే రిపోర్టు ఇచ్చి ఉంటారు. తరువాతనే పోయిన ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఆ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పుడు ఉన్న వారే ఇప్పుడూ ఉన్నారు. ఇంకా జరుగకపోవడానికి ఇంకా బలవత్తరమైన కారణాలు ఉన్నాయని అనిపిస్తున్నది బైటవారికి మంత్రి గారికి ఉన్న ఆందోళన డిపార్టుమెంటులో మిగతా వారికి ఎందుకు లేదు? ప్రతి సారి మంత్రి గారికి చెప్పుకుంటున్నదే. స్పెషల్ ఆఫీసరు రిపోర్టు ఇచ్చినప్పటికి పోయిన ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికి మంత్రి గారికి సానుభూతి ఉన్నప్పటికి ఎందుకు జరగడం లేదు? శాసనసభ జరుగుతున్నప్పుడే పరిష్కారాలు ఈ విధంగా ఉంటే శాసనసభ ఐన తరువాత వారిని గురించి పట్టించుకునే వారుంటారా? జిల్లాల నుంచి ఉపాధ్యాయులు వచ్చి సెక్రటేరియట్ ముందు నిరాహారదీక్షలు చేసే పరిస్థితులుండకూడదు ఐదు కళాశాలల ఉపాధ్యాయులకు కూడా ఇస్తామని చెప్పండి. రు. 10.42 లక్షలంటే పెద్ద మొత్తం కాదు. ఒక రోజు ఖర్చు కూడా కాదు ప్రభుత్వానికి మంత్రిగారు ఒకరోజు చేసే పనులకు రు. 10 లక్షలు అవుతుంది. ఉపాధ్యాయులకు ఇవ్వడానికి ఏమి ఇబ్బందో అర్థం కావడం లేదు.

(శ్రీ) వి. వెంకట్రామరెడ్డి :—వెంకయ్య నాయుడుగారు చెప్పిన విషయాన్నే మరల వివరంగా చెప్పారు. నేను కూడా సమాధానం చెప్పాను. మరల చెప్పాను అనే తృప్తి కోసం చెప్పడం తప్ప మరేమి లేదు. ఐదు కళాశాలలు తీసుకుంటే రు. 10.42 లక్షలు ఖర్చు అవుతుంది. ప్రణాళికేతర నిధుల నుంచి ఈ ఖర్చు భరిస్తామని చేయబోతున్నామని చెప్పాను. వాటికి కూడా ఎలిజిబిలిటి ఉంటే గ్రాంట్-ఇన్-ఏడ్ ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వమే టేకప్ చేసినపుడు అన్ని ఇవ్వడం జరుగుతుంది. జాప్యంఉండదని మనవి చేస్తున్నాను. శాసనసభ సమావేశం ఉంటేనే సమాధానం ఈ విధంగా ఉందని గౌరవ సభ్యుడు అన్నాడంటే ఏదో మాట కోసం చెప్పారేమో అనుకుంటాను, ఎంత యాక్టివ్‌గాచేస్తున్నామో వారికికూడా తెలుసు.

(శ్రీ) ఎమ్. వెంకయ్య నాయుడు:—ఒకటి రెండు సంవత్సరాలకు గ్రాంట్-ఇన్-ఎడ్ ఇచ్చిన కళాశాలలు ఎన్నో ఉన్నాయి, రాజకీయమైన వత్తిడివల్ల ఇచ్చినవి. అక్కడ తిండి లేక ఇబ్బంది పడుతుంటే, మంత్రిగారు చెప్పినట్లు, మంగళసూత్రం అమ్ముకునే పరిస్థితులుంటే, మేము తీసుకుంటామని స్పష్టంగా ప్రకటన చేయండి.

(శ్రీ) బి. వెంకట్రామరెడ్డి :—మూడవసారి చెప్పిస్తున్నారు. తీసుకుంటున్నాం. అని చెప్పాను. జీతాలు ఇవ్వబోతున్నాం అని చెప్పాను. తేదీ చెప్పడంకాదు వీలైనంత త్వరలో జరుగుతుంది, అంతకంటె చెప్పడం సాధ్యం కాదు.

(శ్రీ) పి. సుందరయ్య:—గ్రాంట్-ఇన్-ఎడుకి క్వాలిఫై కానివి తీసుకుంటాం అంటున్నారు. ఈ ప్రొసీజరుకు కొంత టైం పడుతుంది. ఆరు మాసాలు పట్టవచ్చు. సంవత్సరం పట్టవచ్చు. ఐదు కళాశాలల్లో లెక్చరర్సు పని చేసారు కనుక ఇప్పుడు కంటిన్యూగా పనిచేయాలి కనుక భవిష్యత్తులో తీసుకుంటామని హామీ యిచ్చారు కనుక ఈ లోపల, వారికి జీతాలు వచ్చే వరకైనా, సెప్టెంబరు నుంచి ఐనా బట్వాడా చేయడానికి వాగ్దానం చేస్తే బాగుంటుంది. మీరు తీసుకోమంటే అది వేరే సంగతి. ఈ లోపల వారికి జీతాలు అందే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

(శ్రీ) బి. వెంకట్రామరెడ్డి:—స్పష్టంగా చెప్పానని అనుకుంటున్నాను. ఎడ్ వాక్ గా బడ్జెటు కేటాయింపులలో ప్రణాళికేతర ఫండ్సు నుంచి ఇస్తున్నామని చెప్పాను. రెడ్ టేప్ అలస్యం అవుతుంది అనుకోవచ్చు. వీలైనంత తొందరగా చేస్తాం.

(శ్రీ) పి. సుందరయ్య:—ఈ లోపల అప్పుగానైనా ఇస్తారా? తరువాత ఎడ్జస్టు చేసుకోవచ్చు,

(శ్రీ) బి. వెంకట్రామరెడ్డి :—అప్పుగా ఇవ్వడానికి ప్రొవిజను లేదు. మనం ప్రేం చేసిన చట్టాలే ఉన్నాయి. ఇటీజ్ ఎ హ్యూమన్ కన్సిడరేషన్ I agree. అది మనస్సులో పెట్టుకునే ఎంత తొందరగాచేయడానికి వీలుంటే అంత తొందరగా చేస్తాను.

(శ్రీ) పి. సుందరయ్య :—ఒకటి రెండు మాసాలు అనుకోవచ్చా—

(శ్రీ) బి. వెంకట్రామరెడ్డి :—ఎంత త్వరిగా వీలైతే అంత త్వరగా—

(శ్రీ) పి. సుందరయ్య:—ఒక నెల ?

10-10 a.m. (శ్రీ) బి. వెంకట్రామరెడ్డి :—ప్రయత్నం చేస్తాం.

*(శ్రీ) సి హెచ్. యస్. ఆర్. హెచ్. పి. పి. మూర్తి రాజు (తాడేపల్లిగూడెం) :—అధ్యక్షా, బాపిరాజు ధర్మ సంస్థను నేనే ప్రారంభించాను. నేనే ఒక ట్రస్టును క్రియేట్ చేసి ఎన్నో విద్యా సంస్థలను పెట్టించాను. ప్రభుత్వ

సహాయముతో చేశాను. వెంగళరావుగారి ప్రభుత్వం వచ్చిన తరువాత, యమ్. వి. కృష్ణారావుగారు విద్యామంత్రి అయిన తరువాత నా దగ్గర డిగ్రీ మాష్టరుగాను, సెక్రటరీగాను పనిచేసినవారిని యమ్. యల్. సి. చేసిన తరువాత వచ్చిన ఖర్మ కాని ఇంకేమీ కాదు. మంచి చేసినపుడు అపకారం జరుగుతుందని శాస్త్రములో చెప్పారు. అది యిపుడు యదార్థమయినది. 4 సంవత్సరాల నుంచి రాజకీయ కక్షలతో జరిగింది. ఇతరులు కాని, అప్పోజిషన్ వారు కాని చేసినది కాదు. రాజకీయ కక్షలలో మా ప్రభుత్వము వున్నపుడు, మా ప్రభుత్వములో వున్న మంత్రి చేసిన పని. ఇది యింతవరకు ఆగడానికి కారణము మంత్రిగారు కాని ఇంక ఎవ్వరూ కానేకాదు. రాజకీయ కక్షకాదు అంటే ఓక హైకోర్టు జడ్జీని వేసి ఎంక్వయిరీ చేయమనండి, నేను సిద్ధముగా వున్నాను అన్యాయము ఎక్కడ, ఎట్లా జరిగిందో తెలుస్తుంది. మా మీద ఎలిగేషన్సు పెట్టించారు. వాటిని ఇవాల్టివరకు ఫైనలైజ్ చేయరు. రాజకీయంగా సాధించడానికి పెట్టింది తప్ప ఇంకొక కారణము కన్పించడం లేదు. ఉపాధ్యాయులకు జీతాలు యివ్వడము లేదు. ఎంతకాలము జీతాలు ఇవ్వరో అంతకాలము నామీద అల్లరి చేయిస్తూ వుంటారు. రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగిస్తుంది కాబట్టి ఉపాధ్యాయులకు జీతాలు యివ్వడం లేదు. ఎందుకు వారికి జీతాలు యివ్వడం లేదు. ప్రభుత్వం దగ్గర డబ్బు లేక యివ్వడం లేదా? కంటిన్జెన్సీ అమౌంట్ నుంచి లేసి యివ్వండి. డబ్బు లేదని చెప్పడము కారణము కానే కాదు. నా మీద రూ. 49 లక్షలు బాకీ వుందని చెబుతున్నారు నా ఇన్స్టిట్యూషన్స్, ట్రస్టు నుంచి తీసుకున్నపుడు నాకు రూ. 60 లక్షలు కాంపెన్సేషన్ యివ్వాలి. ఆ డబ్బు యిచ్చి తీసుకోండి. ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే యివ్వండి. దానికి అప్పులు వున్నాయి. ఆ అప్పులను మాకు తీర్చివేసి ట్రస్టును తీసుకోండి. రాజకీయ కక్షతో ఏదో సాధించాలంటే ఏమీ చేయలేము, ఈనాడు అప్పోజిషన్ వారికి పెద్ద బాధ్యత ఏమీ లేదు. ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే యివ్వాలని అంటారు. దానితోపాటు రెండవ పక్క కూడ చూసుకొనవలసిన బాధ్యత కూడ అందరికీ వుంది. నేను తప్పు చేస్తే శిక్షను అనుభవించవలసినదే. కాని ప్రభుత్వము తప్పు చేసినదా, ఉపాధ్యాయులు తప్పు చేశారా? నా వల్ల తప్పు జరిగినదా అనేది తెలుసుకోవాలనేది నా కోరిక. చేసినంత కాలము చేశాము. ఈ ట్రస్టును వుంచుకోడానికి సిద్ధముగా లేము. ఉపాధ్యాయులు ఉపవాసాలు చేస్తూ వుంటే దానికి నేను స్వయముగా వెళ్ళి ఉపాధ్యాయులను చంపడం యిష్టము లేక కాంపెన్సేషన్ లేకుండా స్కూల్స్‌ని తీసుకోవాలని ప్రభుత్వానికి వ్రాసి యిచ్చాను. ప్రభుత్వం ఎందుకు తీసుకొనలేదు? ఉపాధ్యాయులకు జీతాలు ఎందుకు యివ్వలేదు? ఇవాళ ఎయిడ్ లేకపోతే తీసుకొనడానికి వీలులేదంటున్నారు. ఎయిడ్ తీసుకొనడానికి సంబంధం లేదు. ప్రభుత్వం తీసుకోవాలనుకుంటే తీసుకోవచ్చు. ప్రత్యేకముగా ఒక వ్యక్తి మీద కక్ష సాధించాలంటే మాత్రము ఏమీ కాదు. నాలుగు సంవత్సరాలు చూసిన తరువాత ఈ ప్రభుత్వానికి రెండుసార్లు ముఖ్యమంత్రి గారికి ఉత్తరములు వ్రాశాను. చెప్పాను. నా మీద కక్ష

సాధింపుతో స్పెషల్ ఆఫీసరును వేశారు. వారిచ్చిన జి.ఓ.లో ఏమి యిచ్చారు? వేసిన స్పెషల్ ఆఫీసర్ చేత ఏమి చేయించాలో అందరికి తెలుసు. స్పెషల్ ఆఫీసర్ రిపోర్టును నాకు యివ్వాలని అడిగితే అది సీక్రెట్ రిపోర్టు యివ్వడానికి వీలు లేదు అన్నారు 2 సంవత్సరాలు అవు చేశారు నేను చూడడానికి అవకాశం యివ్వాలంటే రెండు సంవత్సరాల తరువాత దాన్ని గురించి అడిగారు. నేను రిప్లయి యిస్తే దానిని ఎందుకు ఫైనలైజ్ చేయరు? స్కూల్స్‌ని ట్రస్టుని అప్పగించడానికి సిద్ధముగా వున్నాను. దానికి వున్న బాకీలను ఎవరు యిస్తారు? ఎసెట్స్ అండ్ లయబిలిటీస్ తేలుస్తామని చెప్పారు. 4 సంవత్సరాలైనా తేల్చలేదు ఎమర్జెన్సీ కాలములో కోర్టుకు కూడ వెళ్ళడానికి దారి లేకుండా పోయింది. అందువల్ల విషయాలన్నీ ఈ సభలో అందరికి తెలియాలి కనుక నాకు కొంచెము చెప్పుకొనడానికి అవకాశము యిప్పించాలి. అందరికి తెలియడానికి ఈ విషయాలన్నీ చెబుతున్నాను. ఇందులో నాకు ఏమీ కోరిక లేదు. ట్రస్టును విడిచిపెట్టడానికి సిద్ధముగా వున్నాను. దీనికి సంబంధించిన సంస్థలు నాకు ఆక్కర్లేదు. కాని న్యాయం జరగాలి. నేను ఏదో తింటున్నాననిఅంటున్నారు. అటువంటిది ఏమీ లేకుండా వుండడానికిగాను సర్వోదయ నాయకులు శ్రీ ప్రభాకర్ జీ గారికి, కోదాటి నారాయణరావు గారికి, కోదండ రామిరెడ్డి గారికి అప్పగించిన నేనుగాని, నా కుటుంబ సభ్యులు కాని ఎవ్వరమూ లేకుండా వదిలివేశాము. అయినప్పటికి ప్రభుత్వ ధోరణి మారలేదు. వారి దృష్టి మారలేదు. గుణము మారలేదు నామీద కక్ష సాధింపు మారలేదు. చివరి వరకు సాధించాలని చూస్తున్నారు. ఈనాటికి కూడ ఉపాధ్యాయులను రెచ్చగొడుతున్నారు. అట్లా చేసినందువల్ల ప్రభుత్వానికి కలిసి వచ్చింది ఏమిటి? ఉపాధ్యాయులు అర్థము చేసుకొనలేకుండా వున్నారు. ఆ సంస్థలను తీసుకోమని అంటూ వుంటే ఎందుకు ప్రభుత్వం తీసుకొనడం లేదు. నన్ను అల్లరి చేస్తుంటే ఊరుకుంటున్నారు. మరల ఉపాధ్యాయులు ఉపవాసాలు చేస్తున్నారు. నేను ట్రస్టులో లేకపోయినప్పటికి ట్రస్టు వారిని అడగకుండా నేను వారిసి యిచ్చాను. ప్రభుత్వము తీసుకొనలేదు. ఈనాటికి అదే పరిస్థితి వుంది. నా మీద వున్న ఎలిగేషన్స్ అన్నీ ప్రూవ్ చేసి ఫైనలైజ్ చేసేవరకు ఏమీ చేయటానికి వీలు లేదు. ఆ సంస్థలను ప్రభుత్వం తీసుకొనడానికి నాకు ఎప్పుడూ అభ్యంతరం లేదు. ఎసెట్స్ అండ్ లయబిలిటీస్‌ని తేలుస్తామన్నారు. ఎప్పుడు తేలుస్తారో చెప్పండి. 40 లక్షల రూపాయలు నా మీద బాకీ పెట్టి నేను ఏదో తిన్నానని ఎలిగేషన్స్ పెట్టి నా ఇన్‌స్టిట్యూషన్స్‌ని ఇంకొకరికి అప్పగిస్తూ వుంటే ఇది ప్రభుత్వమా? డెమ్రక్రసీకి సంబంధించినదా అని అడుగుతున్నాను. నేను దేనికయినా సిద్ధముగా వున్నాను. ఒక హైకోర్టు జడ్జిని వేసి విచారణ చేయించండి. లేకపోతే ఎడ్యుకేషన్

డిపార్టుమెంటులోని సీనియర్ ఆఫీసర్స్‌చేత విచారణ చేయించండి. మీ యిష్టము వచ్చినవారిని వేసి తప్పులు వ్రాయించి నేను వాటిని ఒప్పుకోవాలని అడగడం ఏమి న్యాయము? ఎవరైతే ఉపాధ్యాయులను రెచ్చగొట్టారో; ఎవరైతే వారికి జీతాలు యివ్వలేదో, ఎవరైతే మిస్ యూజ్ చేశారో అటువంటివారిని వేసి నన్ను సాధిస్తున్నారు? వారిచేత నడిపించి, ఉపాధ్యాయులకు జీతాలు యివ్వడం మానివేసి నా మీద అభాండాలు వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. న్యాయము చేయండి. విద్యాశాఖలో ఆరోజున వున్నవారు వున్నారు విద్యామంత్రిగా పి వి. నరసింహారావుగారు అప్పుడు ఉన్నారు. సెక్రటరిగా రామ్మూర్తిగారు వుండేవారు. స్కూల్సు పెట్టిన రోజులు అవి. వారంతా ప్రభుత్వమునకు చెందినవారే. మేము చెబితే వినేవారేమీ కాదు. వారు ఏమి చెప్పినా కట్టు బడి వెంటనే దీనిని వదల్చుకొనడానికి సిద్ధముగా వున్నాను. ఎన్ని రోజులు ఈ ఎలిగేషన్స్‌ని ఇట్లా వుంచి నన్ను రాజకీయంగా నాశనము చేయదలచుకున్నారు? ప్రభుత్వము న్యాయముగా చేస్తుందని చెబుతున్నది. కాని నేను చెప్పినది ఒక్క గంట కూడా వినడానికి సిద్ధముగా లేరు. ఏమి న్యాయము చేస్తారు? వెంగళ రావుగారు మళ్లీ మళ్లీ పిలిచేవారు. పిన్నాను కదా వెళ్లు అనేవారు. అదేస్థితి నడుస్తోంది. ఇప్పటికైనా ఎలిగేషన్స్‌కి నేను యిచ్చిన సమాధానాలను పైనపైజు చేయాలి. ఈలోపల ఉపాధ్యాయుల జీతాలు ఆపకూడదు. ఒక్క నిమిషము కూడ ఆగడానికి వీలులేదు. జీతాలు యివ్వకపోతే చాల యిబ్బంది పడిపోతారు. కాలేజీలను తీసుకుని కమిటీలకు యివ్వాలని అన్నారు. ఎవరు ఈ కమిటీలు? వారికి ఏమి సంబంధము? వారికి యిచ్చిన తరువాత మాత్రము ఏమి జరిగినది? ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ యొక్క ఇంటరెస్టు మీకు ఉందా? ప్రయివేటు మెంబర్స్ ఏమైనా చేశారా? ఇంక ఏమి చేస్తారో తెలియదు. దొంగ సాకులు చెబితే ప్రయోజనం లేదు. నామీద వున్న ఎలిగేషన్స్ అన్నీ తేల్చండి. నేను సమాధానము యిచ్చి 2 సంవత్సరాలైనది. దానిని చూసి ఏమి అడిగారు? చాల విచిత్రమైన విషయము. డబ్బు యిస్తాము, స్కూల్సు పెట్టండని చెప్పారు. స్కూల్సు పెట్టి కొన్ని రోజులు నడిపిన తరువాత డబ్బు యివ్వము అంటే ఏమి కావాలి? 5 సంవత్సరాల తరువాత జూనియర్ కాలేజీలకు యిస్తామని తరువాత గ్రాంటు యిచ్చారా? హైస్కూల్స్‌కి ఏమి గ్రాంట్సు యిచ్చారు? నా తరువాత పెట్టిన సంస్థలకు గ్రాంట్స్‌యిచ్చి ముందు పెట్టిన నాకు ఎందుకు యివ్వ లేరు? నాకు గ్రాంట్లు రాకుండా చేశారు. ఫండ్స్ రిలీజు చేయవద్దని ఒక డి.ఇ. ఓ. కి చెప్పి, యింకొక ప్రక్క జీతాలు యివ్వడం లేదని టీచర్లచేత పిటిషన్స్ నా మీద పెట్టించారు. టీచర్లను జీతాలు వుచ్చుకోవద్దని నామీద ఎలిగేషన్స్ పెట్టించారు. విద్యా సంస్థలు పెట్టి దేశాన్ని బాగుచేద్దామని చేశానుకాని ఏదో రాజకీయముగా పైకి వద్దామని చేసినదికాదు. ఇప్పుడు పూర్తిగా గ్రాంట్లు ఇవ్వడం యివ్వ పోవడం విషయం కాదు. ఎయిడ్‌తో నడిచే సంస్థలన్నింటిని ప్రభుత్వం తీసుకుంటుందని అంటున్నారు. అట్లా వాటిని తీసుకొనడానికి వీలులేదు.

10-20 a.m.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు:—అధ్యక్షా, గౌరవసభ్యులు చాల సీరియస్ ఎలిగేషన్స్ చేశారు. చాలా కుంభకోణం వుందని అన్నారు. అసలు యిది అర్థం కాకుండా వుంది. ఏ ప్రభుత్వం మీద ఎలిగేషన్సు చేసింది. ఈ ప్రభుత్వం ఆ ప్రభుత్వం రెండు ప్రభుత్వాలు కలసి చేశాయా? అధికార సభ్యులు అసలు ప్రభుత్వం వుంచా లేదా అని అడుగుతున్నారు. We are demanding a House Committee to go into the entire affair. ముందు టీచర్సుకు సాలరీస్ యిస్తామని డిక్లేర్ చేసి హౌసు కమిటీని వేస్తే ఆ కుంభకోణం యొక్క నిజానిజాలు బయటపడుతాయి తప్ప లేకపోతే లాభంలేదు. ప్రస్తుత ప్రభుత్వానికి మంచిది గాదు. ఇంతకుముందు ప్రభుత్వములో భాగస్వాములుగా వున్నవారికి మంచిది కాదు. ప్రభుత్వ పార్టీకి చెందిన గౌరవసభ్యులు యింత తీవ్రమైనటువంటి ఆరోపణ చేశారు. గ్రాంట్సు దగ్గరనుండి, కళాశాల మేనేజ్‌మెంటు దగ్గర నుండి స్పెషల్ ఆఫీసరు, ఆఖరుకు మంత్రిగారి వరకు తీవ్రమైనటువంటి ఆరోపణలు చేశారు: కాబట్టి విద్యామంత్రిగారు హౌస్ కమిటీని వేయించడానికి ఒప్పుకోవాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—అధ్యక్షా, మూర్తిరాజుగారు మాట్లాడుతూ ఎన్నో విషయాలు చెప్పారు. రాజకీయమైన కక్షలతో టీచర్సుకు సంబంధంలేదు. వారికి కావలసింది వారు పని చేసినటువంటి కాలానికి యివ్వవలసిన జీతం. రెండు సంవత్సరాలనుండి జీతాలులేవు. ఆ కళాశాలను తీసుకుంటామని యిప్పుడు మంత్రిగారు ప్రకటించారు. సంతోషం. అనుమానపడవలసిన అవసరం లేదని చెప్పారు. వారికి జీతాలు టైమును ఎక్కువ తీసుకోకుండా యిస్తామంటే కాదు, అసెంబ్లీ ఆయ్యే లోపల జీతాలు యిచ్చామని యిచ్చే బాధ్యత తీసుకొని అమలు చేశామని ప్రకటన చేయాలి. ఎలాగు చర్య తీసుకుంటారు. అక్కడ ఆందోళన పడుతున్నారు. సత్యాగ్రహం చేస్తున్నారు. నిరాహారదీక్ష చేస్తున్నారు. నిర్ణయం తీసుకున్న తరువాత ఎందుకు ప్రకటన చేయకూడదు? టైములో ఎందుకు చేయకూడదు? టైము యీజ్ ఎసెన్స్. దయతో అసెంబ్లీ ముగిసే లోపల పేమెంటు జరుగుతుందని చెప్పాలి. మూర్తిరాజుగారు, మీరు వేసిన ఎంక్వయిరీ సంతృప్తికరంగా లేదని చెప్పారు. జ్యుడిషియల్ ఎంక్వయిరీకి సిద్ధముగా వున్నానని, సభలో హౌస్ కమిటీని వేయాలని చెప్పినప్పుడు హౌస్ కమిటీని అయినా వేయండి లేక జ్యుడీషియల్ ఎంక్వయిరీని అయినా వేయండి. కాని వీటి అన్నిటితో ముడి పెట్టకుండా-ఎంక్వయిరీ ఆపకండి-ఉపాధ్యాయులకు తొందరగా పేమెంటు జరిగేట్లు చూడండి.

(శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి:— మిస్టరు డిప్యూటి స్పీకరు సర్. ఈ సమస్యలో మూడు విషయాలున్నవి. ఒకటి వందలాది ఉపాధ్యాయులయొక్క జీవితాలు, రెండు, ఇంత పేరుమోసిన లెక్క, మూడు సీనియరు గౌరవ సభ్యుల యొక్క గౌరవము. ఈ మూడింటిని పరిష్కరించవలసిన అవసరం వుంది. వారు

ఏమంటున్నారు? ఈ యినిస్టిట్యూషన్ను కోఆపరేటు చేయండి, ఎసెట్సు అండ్ లయబులిటీస్ సెటిల్ చేయండి అని. ప్రభుత్వం ఏమంటుందంటే 40 లక్షల కుంభ కోణం వుంది అంటున్నది. కాబట్టి యిక్కడ ప్రతిపక్షంలో చెప్పినట్లుగా గౌరవసభ్యులు ఉదారముగా ఒప్పుకున్నట్లుగా జ్యుడీషియల్ ఎంక్వయిరీని గాని హౌస్ కమిటీని గాని తప్పకుండా ఏర్పాటు చేయాలి. మొట్టమొదట యినిస్టిట్యూషన్సును కోఆపరేటు చేస్తే యీ ఎలిగేషన్సు, ఎసెట్సు అండ్ లయబులిటీస్స్, హౌస్ కమిటీ రిపోర్టు తర్వాత తెల్చుకోడానికి ఆస్కారం వుంటుంది. ఎసెట్సు, లయబులిటీస్, ఎలిగేషన్సు విషయం హౌస్ కమిటీకి విడిచి పెట్టి Pending enquiry of the House Committee, these Institutions may be taken over.

(శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. Under what section this subject is being discussed here? ఎందుకంటే కాల్ ఎటెన్షన్ మీద డిస్కషన్ చేయడమనేది ఎప్పుడు జరుగ లేదు.

Mr. Deputy Speaker :—Under Rule 329. I am sorry, this is not a Call Attention Motion. You are not aware of it. This is under Rule 329, I have permitted it.

(శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— ఒక గంట డిస్కషను ఏర్పాటు చేయండి. మాకు కూడ మాట్లాడడానికి ఛాన్సు వుంటుంది.

Mr. Deputy Speaker :—I have no objection if the Minister wants to reply.

(శ్రీ వూల సుబ్బయ్య :— ఈ చర్చల వల్ల రెండు అంశాలు వున్నవి. అయిదు కళాశాలల్లోని లెక్చరర్సుకు వెంటనే జీతాలు యివ్వడం. రెండవది, అధికారములో ఉండిన ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వ సభ్యులు ప్రభుత్వం మీద ఎలిగేషన్సు వేయడం. అధికార సభ్యులు ప్రభుత్వము పైన చేసినటువంటి ఆరోపణలు చాలా నిర్దుష్టంగా వున్నవి. అందువల్ల యీ ఆరోపణలకు జ్యుడిషియల్ ఎంక్వయిరీ కొరకు అడగడం లేదు. హౌస్ కమిటీ చాల ఉచితంగా వుంటుంది. హౌస్‌లో వున్నం అయింది, ప్రభుత్వం పైన ఆరోపణలు కౌంటర్ ఆరోపణలు వున్నవి. వాటిని తప్పకుండా విచారణ చేస్తే తప్ప ప్రభుత్వానికి గౌరవం దక్కదు. సభ్యుల గౌరవాన్ని సభ యొక్క హుందాతనాన్ని రక్షించాలంటే యింతకంటే మంచి సమయం లేదు హౌస్ కమిటీని వేయడానికి. మంత్రిగారు ఒప్పుకోవాలి. నిజనిజాలు బయటపడుతాయి. ఎవరు తప్పు ఎవరు ఒప్పు అనేది ప్రపంచానికి తెలియాలంటే హౌస్ కమిటీ ఎంతైనా సబబు, అవసరం, ఉచితమని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ సిహెచ్.ఎస్.ఆర్.హెచ్.వి.పి. మూర్తిరాజు :—ఈనాడు కాలేజీలను తీసుకోడానికి ప్రభుత్వం వుంది. తీసుకుంటారు. ముందు తీసుకుంటే మా సంగతి చూడరు, అందుచేత జీతాలు యివ్వమనండి, తరువాత టైనలైజ్ చేయమనండి.

శ్రీ బి వెంకట్రామరెడ్డి :— అధ్యక్షా, గౌరవసభ్యులందరు చేసిన ప్రసంగాలను విన్నారు. ఒక విషయం మాత్రం నిర్దుష్టంగా క్లియరు చేయదలచుకున్నాను. కాలేజిని మేనేజ్ చేసేవారు ఏ పార్టీవారు అయినా - కాంగ్రెస్ (ఐ) కాని జనతా గాని కమ్యూనిస్టు గాని మాకు పార్టీలతో నిమిత్తం లేదు. ప్రభుత్వం కాలేజిని మేనేజ్ చేసేవారిని మేనేజ్‌మెంటు దృష్టితో చూస్తుంది గాని పార్టీ దృష్టితో చూడదు. రెండవది, గత ప్రభుత్వం కక్ష దృష్టితో చేసిందని మూర్తిరాజుగారు అన్నారు. దానికి నాకు సంబంధం లేదు. నేను ఫ్యాక్ట్సుకు సంబంధించిన విషయం మాట్లాడుతున్నాను. ప్రభుత్వానికి వున్నటునంటి యింటరెస్ట్ ఏమిటంటే ఆ సంస్థకు సంబంధించిన కాలేజీలు అన్ని సక్రమంగా నిర్వహించబడాలని, ఆ సంస్థలో వుండే వుపాధ్యాయులకు సక్రమంగా జీతాలు రావాలని, ఆ సంస్థ క్రింద చదివే విద్యార్థులకు ఏ యిబ్బంది వుండకుండా ఏమి చేయాలో అది చేయడం ప్రభుత్వ కర్తవ్యం గాని పార్టీ దృష్టితోచేసే ప్రమేయం, కక్ష దృష్టితో చేసే ప్రమేయం లేదు అని మూర్తిరాజుగారికి, ఆపోజిషను సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఇక వారి వేతనాలకు సరబంధించిన విషయం చెప్పాలి. ఇట్ యీజ్ హ్యూమన్ ప్రాబ్లం. శ్రీరామమూర్తిగారు చెప్పినట్లు యీ సెషను పూర్తి అయ్యే లోపల వారికి వేతనాలు ఇచ్చేట్లు చూస్తానని హామీ యిస్తున్నాను. దాని గురించి భయం అక్కర లేదు.

10-30 a.m. చేకోవరుకు సంబంధించినంతవరకు నిర్దుష్టమైన చర్య తీసుకోబడుతుందని, యిది కక్షతో కాదు, విద్యాలయాలపైన వుండే శ్రద్ధతో. విద్యార్థులపైన ఉపాధ్యాయులపైన వుండే శ్రద్ధతో విద్యా విషయములో కాజ్ ఆఫ్ ఎడ్యుకేషను మీద శ్రద్ధతో చేస్తామని మనవిచేస్తున్నాను ఇందులో పార్టీ దృషి లేదని మనవిచేస్తున్నాను.

ఎసెట్సు లయబులిటీస్ విషయములో సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఏనాడు అయితే చేకోవరు చేస్తామో ఆనాడు యీ సభ ముందు ఎసెట్సు లయబులిటీస్ మొత్తం ఎకౌంటు అన్ని కాలేజీలకు సంబంధించినది నివేదిక యివ్వడం జరుగుతుంది. ఈ ఎకౌంట్సు అన్ని సభ ముందు వుంచుతాను గాబట్టి ప్రస్తుతం జ్యుడిషియల్ ఎంక్వయిరీ గాని హౌస్ కమిటి గాని వేసి జాప్యం చేయవలసిన అవసరం లేదు అంతకుముందుగానే చర్యలు తీసుకోవడం జరుగుతుంది గాబట్టి న్యాయాన్యాయాలు ఆ తరువాత నిర్ణయం చేయవచ్చు. దీనిమీద ఫర్‌దర్ గా చర్చ అనవసరమని మనవిచేస్తున్నాము

Sri M. Venkaiah Naidu:— The member has made sweeping allegations against the present Government.

Sri B. Venkataram Reddy :— When we are not worried about it, why should he bother about it?

Sri M. Venkaiah Naidu— We are worried.

Sri B. Venkata Reddy:—That is why I said there is no question of party here.

ADJOURNMENT MOTION

re : Law and Order situation in Sabzi Mandi and other areas in the old city.

شری سلطان صلاح الدین اویسی : — جناب اسپیکر صاحب اڈجورنمنٹ موشن کا مقصد حکومت کی توجہ ان واقعات کی طرف مبذول کروانا ہے ۔ یہ محض ضابطہ کی تکمیل نہیں ہے.....

مسٹر اسپیکر — آپ تھوڑے سے وقت میں ہی بیان کیجئے ۔

شری سلطان صلاح الدین اویسی : آپ جانتے ہیں کہ ہم کوئی شاعر یا افسانہ نویس نہیں ہیں کہ بلاوجہ وقت ضائع کریں ۔ مسئلہ چونکہ باقی رہ گیا ہے اس لئے روز روز کہنا پڑتا ہے۔ کل ہوم منسٹر صاحب نے بیان دیا تھا۔ ہم نے یہ خیال کیا کہ جو کچھ ہو گیا ، ہو گیا ۔ ایوان میں بھی بہت ممبروں نے اپنے خیالات کا اظہار کیا تھا ۔ ہم یہ سمجھ رہے تھے کہ معاملہ ختم ہو جائیگا ۔ لیکن ہم یہاں بیٹھے ہوئے امن کی بات کر رہے ہیں لیکن وہاں جھگڑے چل رہے ہیں اب تک دس ہزار آدمی بے خانماں ہو چکے ہیں۔ تین آدمی رات میں مر چکے ہیں ۔ غنڈے ہر طرف پھیل چکے ہیں اور گھروں کو آگ لگا رہے ہیں۔ پہاڑی شاہ شبلی اور گنگا باؤلی میں فسادات ہو رہے ہیں۔ وہاں پر لکھن سنگھ نامی ایک شخص رہتا ہے جس نے پہاڑ سے ایک بڑا پتھر لڑھکا دیا ۔ جھرہ ، پہاڑی شاہ شبلی مستعد پورہ اس طرح پندرہ محلوں میں یہ آگ پھیل گئی ہے ۔ پرانے پل پر چاقوؤں سے حملے کئے جا رہے ہیں ۔ میری اطلاعات یہ ہیں اب بھی شہر آگ کی لپیٹ میں ہے ۔ آپ جانتے ہیں ضبط اور صبر کی انتہا ہوتی ہے ۔ ایک طرف پولیس فسادات سے نمٹنے کے لئے ناکافی ثابت ہو چکی ہے تو دوسری طرف لوگ پریشان ہیں آج پرانا شہر ہمارے رحم و کرم پر ہے۔ ہم نے اس سلسلہ میں شرافت کا مظاہرہ کیا ورنہ ہمارے لئے کوئی بڑی بات نہ تھی ۔ ہم نے ہر طریقے سے طوفان کو تھاما لیکن اب ہمارے صبر کا زیادہ امتحان نہیں لیا جا سکتا ۔ کیونکہ صبر اور ضبط کی بھی کوئی انتہا ہوتی ہے ۔ مجھے افسوس کے ساتھ کہنا پڑتا ہے اس ملک میں ناگ سانپ کو تو دودھ پلایا جاتا ہے لیکن انسانوں کو کاٹا جاتا ہے۔ کیا اسی کا نام انسانیت ہے ۔ عورتوں کے برقعے اتار لئے جا رہے ہیں ۔ دس ہزار آدمی بے خانماں ہو چکے ہیں ۔ حیدرآباد جل رہا ہے۔ برقعہ پوش خواتین کی بےحرمتی کی جا رہی ہے ۔ اور آپ خاموش تماشائی بنے ہوئے ہیں۔ دواخانہ عثمانیہ میں تین سو زخمیوں کو شریک کیا گیا لیکن وہاں زخمیوں کے علاج کا کوئی انتظام نہیں

گیا گیا۔ بلکہ یہ کہہ کر کہ ان لو گوں کا چالان کیا جانے والا ہے اون کو پڑھا دیا گیا۔ آپ جانتے ہیں کہ سنہ ۱۹۶۲ ع میں بھی جبکہ یہاں کے وزیر داخلہ ایک مسلمان تھے ایسے ہی واقعات رونما ہوئے تھے۔ جب کبھی کوئی مسلمان یہاں ہوم منسٹر ہوتا ہے تو فسادات کروائے جاتے ہیں۔ اس وقت احمد علی خان صاحب یہاں کے ہوم منسٹر تھے اس وقت فسادات کروائے گئے۔ اب شری ایم ایم ہاشم صاحب ہوم منسٹر ہیں تو اب بھی فسادات کروائے جارہے ہیں فسادات کو روکنے میں آج پولیس ناکام ہو چکی ہے۔ آپ کیوں نہیں فوج کو بلاتے تاکہ فسادات پر قابو پایا جا سکے۔ جب ہم نے چیف سکریٹری اور ہوم سکریٹری سے کہا تو انہوں نے کہا کہ فوج نہیں بھیجی جا سکتی۔ میں یہ پوچھنا چاہتا ہوں کہ آخر کس وقت فوج بھیجی جائیگی۔ خود پولیس کمشنر کہتے ہیں کہ اگر فوج بھیجی جائے تو انتظام ہو سکتا ہے لیکن فوج نہیں بھیجی جاتی۔ میں یہ کہونگا کہ جو لو گ اس مجرمانہ غفلت کے ذمہ دار ہیں ان کو پھانسی کے تختہ پر لٹکایا جائے۔ جو لو گ انسانی جانوں سے کھیل رہے ہیں ان کو کافی سزا دیجائے۔ کیوں ہوم منسٹر صاحب وہاں جانے کیلئے تیار نہیں ہوتے میری سمجھ میں نہیں آتا۔ اس وقت بھی مستعد پورہ، سلم کیفے کے سامنے میٹنگ جاری ہے لیکن کوئی پوچھنے والا نہیں ہے۔ یہ کیسے ہنگامے کئے جا رہے ہیں میری سمجھ میں نہیں آتا۔ شہر میں اس قسم کے واقعات ہو رہے ہیں لیکن چیف منیسٹر صاحب یہاں موجود نہیں اس وقت ان پر وہی مثال صادق آتی ہے ''روم جل رہا تھا اور نیرو بانسری بجا رہا تھا۔''

(اپوزیشن بنچس کی جانب سے ''شیم، شیم'' کی آوازیں)

میں آپ لو گوں کے اس طرح ''شیم شیم'' پکارنے سے متاثر نہیں ہوسکتا نہ ہی خوش ہوسکتا ہوں۔ میں آپ لوگوں سے خلوص چاہتا ہوں۔ آپکی پارٹی کا کوئی بھی مسلمان ممبر وہاں پوچھنے کے لئے نہیں آیا۔ اس کے برعکس ہم نے وہاں ایک ایک آدمی سے جاکر اسکے حالات پوچھے۔ یہاں چیف منسٹر صاحب موجود نہیں ہیں۔ حیدرآباد میں ایسے واقعات ہو رہے ہیں کیا اون کا کام نہیں تھا کہ وہ یہاں موجود رہتے۔ آج آندھرا پردیش میں نظم و نسق خراب ہو چکا ہے۔ گزشتہ دس برس میں یہاں پر فسادات نہیں ہوئے تھے۔ ایمرجنسی کے دوران

(శ్రీ) వెళ్ళకూరు రామచంద్రారెడ్డి (కోవూరు):—అధ్యక్షా, నెల్లూరు జిల్లాలోని కోవ్వూరులో షుగర్ ఫ్యాక్టరీ ఒకటి స్థాపించారు. 1978 డిశంబరు ఆఖరికి పంచదార తయారుచేయడానికి కూడా నిర్ణయించారు. ఆ షుగర్ ఫ్యాక్టరీ మేనేజిమెంటువారు సీడ్ వేయడానికి 600 ఎకరాలలో ప్రోత్సహించారు. రైతులు 350 ఎకరాలలో విత్తనం చెరకు వేసారు. ఎకరానికి ఖుమారు 40 టన్నుల చెరకు వస్తుందని, టన్నుకు 250 రూపాయలు చొప్పున వస్తుందని, ఆరు మాసాలలో దానిని సీడ్ క్రింద తీసుకుంటామని మేనేజిమెంటువారు రైతులకు చెప్పారు. కాని సంవత్సరంన్నర అయినప్పటికీ ఆ రైతులదగ్గర ఆ చెఱకు తీసుకోవడం లేదు. మేనేజిమెంటువారు ఇష్టం వచ్చిన వారి దగ్గర కొంచెము తీసుకొంటున్నట్లు తెలుస్తున్నది. ఇప్పుడు కోవ్వూరు తాలూకాలో సుమారు 166 ఎకరాల 46 సెంట్లలో ఉన్న చెఱకు ఎందుకూ పనికిరాకుండా తయారైంది. ముదిరిపోయిన చెఱకు కత్తానానికి పనికిరాదని చెబుతున్నారు. ఈ రైతాంగానికి ఇంత నష్టం రావడానికి కారణమైన మేనేజిమెంటువారికి అనేకసార్లు రైతులు వ్రాయి చెప్పినా వినిపించుకోవడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. వారు కరపత్రాలు వేసారు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రభుత్వం అక్కడికి కేన్ కమీషనర్‌కు పంపించారు, ఆయన వచ్చి ఆ పొలాలన్ని చూసారు. ఆ షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించినటువంటి ప్రాంతంలో సుమారు 6, 8 మంది ఎమ్.ఏ.ఎలు ఉన్నప్పటికీ ఎవరి సలహా తీసుకోకుండా ఆ కమీషనర్‌ను తెచ్చి చూపారని

పోవడం జరిగింది. ఈనాడు రైతులు పడుతున్న బాధలను విచారించ లేకుండా పోయింది. ఆ కమీషన్ ఆ ఎమ్.ఎల్ ఏలను పిలిస్తే ఎంతో బాగుండేదని మనవి చేస్తున్నాను. అసెంబ్లీలో ఈ షుగర్ ఫ్యాక్టరీలను గురించి వింటూ ఉంటే ఎందుకు ఈ షుగర్ ఫ్యాక్టరీలు పెట్టారని అనిపిస్తున్నది. ప్రతి చోటా ఆందోళన చేస్తున్నారు. షుగర్ ఫ్యాక్టరీ పెట్టిన చోట రైతులు నష్టపడుతున్నారనే ఘోష వినిపిస్తున్నది. కొత్తగా ఈ షుగర్ ఫ్యాక్టరీలను పెట్టడానికి ఎందుకు ప్రోత్సహిస్తున్నారో అర్థం కావడంలేదు. ఈ విషయంలో మంత్రిగారు తుణ్ణంగా ఆలోచించి క్రొత్తగా పెట్టే షుగర్ ఫ్యాక్టరీలలో రైతులకు ప్రోత్సాహం ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఈనాడు కోవూరు తాలూకాలో హరిజన, గిరిజన, బడుగు వర్గాలకు చెందిన రైతులు దీనిని గురించి ఎక్కువగా నష్టపడి ఉన్నారు. ఆ షుగర్ కేన్ తీసి బయటకు పారేయడానికి కూడా శక్తి లేనటువంటి పరిస్థితిలో ఉన్నారని మనవి చేస్తున్నాను. రైతులకు మేనేజిమెంటువారు వాగ్దానం ప్రకారం ఆ షుగర్ కేన్ తీసుకొని ఆ రైతులను రక్షించవలసిందిగా కోరుతున్నాను.

కోవూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ 1978 డిశెంబరు నాటికి ఉత్పత్తి ప్రారంభించగలదని ఆశింపబడుతున్నది. నిర్మాణపు పని సాగుతున్నది ఫ్యాక్టరీ మొట్టమొదట దాదాపు 2,400 ఎకరాలలో చెరకును ఉత్పత్తి చేయవలసివుంది. ఈ ఫ్యాక్టరీ జోను క్రింద వున్న భూములు అన్నీ వరి పండించే పొలాలు కొన్ని పెన్నారు నది డెల్టాలోను, మరికొన్ని రిజర్వాయరు క్రింద వున్నాయి. వరి పంటకు బదులుగా చెరకును పండించేందుకు పెంపకందార్లు అంగీకరించేట్లుగా ఫ్యాక్టరీ మేనేజిమెంటు కృషి చేయాల్సివుంది. కాబట్టి సొసైటీ ఒక చెరకు విత్తన ఉత్పత్తి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నది. ఇందుకు సంస్థవారు, రవాణా ఛార్జీలకు సబ్సిడీ ఇస్తూ విజయవాడ, చిత్తూరుల నుండి విత్తనాలను పొందుతున్నాగు. ఈ విత్తనాలు చెరకు పెంపకం నిమిత్తం రైతులకు పంపిణీ చేయబడ్డాయి విజయవాడ, చిత్తూరుల నుండి పొందిన విత్తనాలు 328 ఎకరాల భూమిలో చేయడము జరిగింది విత్తనాల నిమిత్తం వారు పెంచే చెరకును తాము కొనుగోలు చేస్తామని రైతులకు మేనేజిమెంటు హామీ ఇచ్చింది సొసైటీ వివిధ రేట్లకి 3821 టన్నుల చెరకును కొనుగోలు చేసింది. ఇందుకయిన ఖర్చు రూ. 7 39,090.42లు. ప్రాజెక్టును ప్రారంభించడంలో ఆలస్యం వుంటుంది గనుక మేనేజిమెంటు చెరకును కొనకపోవచ్చునే భయంతో సొసైటీ సభ్యులు విత్తనాలను తీసుకొని, చెరకును పెంచేందుకు ముందుకు రావడంలేదు పెంచిన చెరకు అంతా విత్తనాలకు గాని గానుగాడించడానికి గాని పనికిరాదు ఒకవేళ ఫ్యాక్టరీ మేనేజిమెంటు పెంపకందార్ల నుండి చెరకు మొత్తాన్ని కొనుగోలు చేయవలసివస్తే దాని పరిష్కరించే మార్గాలను అది కనుగొనవలసివుంటుంది

ఏ ఇతర ఫ్యాక్టరీని గాని చెరకు అవసరం లేనందుచేతను, ఏ ఇతర సభ్యులు గాని చెరకును పెంచేందుకు విత్తనాలు తీసుకోడానికి ముందుకు రాకపోవడంచేతను

ఫ్యాక్టరీ 828 ఎకరాలలో పెంచిన చెరకును కొనలేకపోయింది. గానుగాడించడానికి చెరకు తగినదా లేదా అనే విషయాన్ని తెలుసుకొనేందుకు, పంట పరిస్థితి, అది విత్తనాలకు లేక గానుగాడించడానికి తగినదో లేదో తెలుసుకొనేందుకు సాంకేతిక అభిప్రాయం తీసుకొనబడుతున్నది. సాంకేతిక నివేదిక అందిన తరువాత, లభ్యమయ్యే చెరకును కొనుగోలు చేసే విషయంపై సొసైటీ ఒక నిర్ణయాన్ని తీసుకొనవలసి వుంటుంది.

ఇప్పుడే గౌరవసభ్యులు శ్రీ రామచంద్రారెడ్డిగారు చెప్పారు. ఇకముందు కొత్త చక్కెర ఫ్యాక్టరీలు పెట్టడం మంచిదికాదని అనుకొంటున్నాము. అదే విధంగా భారత ప్రభుత్వం కూడా కొత్త లైసెన్సులు ఇవ్వడం లేదు ఉన్నవాటిని సరిచేసుకొనడానికి చాలా కష్టంగా ఉంది. డీ కంట్రోలు అయిన తరువాత మంచి రేటు దొరికితే, చెరకు ఉత్పత్తిదార్లకు ఉత్సాహం ఉంటే — ఉన్నవాటిని అయినా సరిచేసుకొవడానికి వీలుంటుంది. ఇప్పుడే రామచంద్రారెడ్డిగారు చెప్పినట్లు త్వరలోనే ఆ సొసైటీ మేనేజింగు డైరెక్టరుని పిలిపించి, సెక్రటేరియట్‌లోని కొంతమందిని పిలిపించి, రామచంద్రారెడ్డిగారిని దానికి సంబంధించిన యింకా ఎవరినైనా, చైర్మన్ గారిని పిలిపించి ఏదో విధంగా ఉన్న చెరకును అమ్మడానికి ప్రయత్నం చేస్తాము కాని ఏ విధంగానూ వనికిరాకుండా ఊరికే కేబుల్‌లో వేయడానికి పనికి వచ్చేటట్లు వుంటే, అది మాత్రం సొసైటీ వారే మేరు హోల్డర్స్ వారి డబ్బే మళ్ళి పోతుంది కాబట్టి వారు పునరాలోచిస్తారని చెప్పి నేను ఉంచుకుంటున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—166 ఎకరాల 40 సెంట్లు ఒక కోవూరు తాలూకాలోనే ముఖ్యంగా గిరిజన బలహీన వర్గాల వారి చేతిలో వుందని మనవి చేసినాను. త్వరగా దీనిని పూర్తిచేయకపోతే వేరే వారు పెట్టుకునేదానికి కూడా అవకాశం లేదు కాబట్టి ఎన్ని రోజులలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తారని నేను అడుగుతున్నాను? 12-10 p.m.

శ్రీ కె. బి నరసప్ప :—త్వరలోనే ఎం. డి. గారిని పిలిపించి ఎంత త్వరగా వీలు అయితే అంత త్వరగా యీ సమస్య తీలుస్తాము.

re. Non-purchase of sugar cane from ryots by the Amudalavalasa Co-operative Sugar Factory, Srikakulam District.

శ్రీ కె. బి. నరసప్ప :— అధ్యక్షా, ఆముదాలవలస సహకార వ్యవసాయ పారిశ్రామిక సంఘం లిమిటెడ్ మేనేజిమెంటు పర్మిట్లు అక్రమంగా జారీచేసినట్లు ఫ్యాక్టరీ మేనేజిమెంటుకుగాని లేక చెరకు కమీషనరుకుగాని ఎట్టి ఫిర్యాదులు లేక విన్నపాలు అందలేదు. 1977—78 గానుగాడు కాలంలో ఆ సంఘం 2.41 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు సరఫరా చేయటానికి ఒప్పందం చేసుకుంది. 1976-77 గానుగాడు కాలంలో 1.61 లక్షల టన్నులు గానుగాడగా,

1977-78 లో 2.26 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు గానుగాడించబడింది. 1976-77 లో 9.04 శాతం దిగుబడి ఉండగా, 1977-78 సీజనులో దిగుబడి 7.97 శాతం మాత్రమే వచ్చింది. మామూలు సీజనుకంటే ఎక్కువ కాలంపాటు గానుగాడటమే దిగుబడి పడిపోవడానికి కారణం.

ఒప్పందం చేసుకున్న పరిమాణంలో నుండి సుమారు 89,000 మెట్రిక్ టన్నుల చెరకును శ్రీ విజయరామగజపతి సహకార పంచదార ఫ్యాక్టరీకి మళ్ళించడానికి ఫ్యాక్టరీ ఏర్పాట్లు చేసింది. ఆ విధంగా ఫ్యాక్టరీ ఒప్పందం చేసుకొన్న చెరకుకంటే 15,000 మెట్రిక్ టన్నుల చెరకును అధికంగా వినియోగించింది. అందుచేత చెరకు పెంపకందార్లకు ఎట్టి నష్టం వాటిల్లదు.

1977-78 చెరకు సంవత్సరం 30-9-78 తేదీతో ముగుస్తుంది కాబట్టి ఎంత నష్టం వచ్చేది ఇప్పుడే నిర్ణయించడం సాధ్యంకాదు. అందుచేత ఏ అధికారిపైన చర్య తీసుకొనే ప్రశ్నకు ఇప్పుడు తావులేదు.

శ్రీ ఎం వి. పరాంకుశం (వునుకూర్) :—ఆమదాలవలస కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ మేనేజిమెంటు సక్రమమైన పద్ధతిలో పని చేయని సందర్భంలో 1977-78 సీజనులో షుమారు ఇటు రైతాంగానికి అటు ఫ్యాక్టరీకి 90 లక్షల రూపాయల వరకు నష్టము కలిగించింది. దానికి కారణము ఏమిటంటే ఫ్యాక్టరీ పుట్టినప్పటినుంచి సమర్థవంతమైన మేనేజింగు డైరెక్టరు లేకపోవడం చేత స్థానిక వ్యక్తి సి.డి.ఓ.గా ఉండడం చేత ఫ్యాక్టరీ మొత్తం అతని చేతిలో పెట్టుకొని అతని ఇష్టానుసారంగా ఇటు రైతులకు అటు ఫ్యాక్టరీకి నష్టము కలిగిస్తున్నాడు. అయితే ఈ 80 లక్షల రూపాయల వరకు ఎట్లా నష్టము వచ్చింది అంటే ఫ్యాక్టరీ కెపాసిటీ రోజుకి వెయ్యి టన్నులు అయితే ఆయన 4 వేల టన్నుల కెపాసిటీ కేన్ కటింగు ఆర్డర్సు జారీ చేయడం జరిగింది. అక్కడ షుగర్ ఫ్యాక్టరీలో లారీ ఉన్నప్పటికినీ స్వంత లారీ ఆర్డరు పెట్టుకోమని జారీ చేస్తే ఆ రైతులు అదే పరిసరంగా రోజుకి 500 రూపాయల చొప్పున అద్దెకు తెచ్చి లారీలోడు చేసి షుగర్ ఫ్యాక్టరీకి వెడితే 48 గంటలకు కూడా అన్ లోడు కాకపోతే ఒక లోడు సరుకు 7, 8 టన్నులు ట్రాన్స్‌పోర్టు అయితే దాని ఖర్చు వెయ్యి రూపాయలు అగపడుతోంది. ఇలాగ డబ్బు తీసుకొని కటింగు ఆర్డర్లు ఇష్టానుసారంగా ఇచ్చి ఆ ఫ్యాక్టరీకి ఇటు రైతాంగానికి అధిక నష్టము కలిగిస్తున్నాడు. ఈ ఫ్యాక్టరీ సి.డి.ఓ. రంగారావు. ఈ విషమ పరిస్థితిలో భయపడి అక్కడ రైతాంగం, కొంతమంది భయపడి చెరకును కొట్టకుండా ఫ్యాక్టరీకి సరఫరా చేయకుండా నివ్వెబెట్టి తగలబెట్టారు. అక్కడ రంగారావు సి. డి. ఓ.గా పనిచేస్తున్నాడు. అతను లోకల్ వ్యక్తి. అక్కడ పొలిటికల్ ఇన్‌ఫ్లుయన్స్ కూడా అతనికి ఉంది. అక్కడ ముఖ్యంగా నాన్-మేర్ హోల్డర్స్ దగ్గర డబ్బు తీసుకొని ఎగ్రిమెంటు తీసుకొని వేర్ హోల్డర్స్‌ను ఓవర్ లుక్ చేస్తూ కేన్ కటింగు ఆర్డర్స్ జారీ చేయడం జరిగింది. ఒకవేళ కటింగు

ఆర్డర్లు ఏదోరకంగా సంపాదించినా డబ్బు ఇచ్చే వారికే లారీ, లేని వారికి ఇవ్వక పోవడం ఒకవేళ ఇచ్చినా లేటుగా ఇవ్వడం, అలాగ జరిగింది. ఎండిపోయిన చెరకు ఫ్యాక్టరీకి రావడం జరిగింది. ఫ్యాక్టరీ క్లోజు చేసే దినానికి ఆ ముందు రోజుకి కటింగు ఆర్డర్ ప్రకారం చెరకు రోడ్డు మీద పడవేస్తే తెలిసి కూడా సి.డి.ఓ. రంగారావు నారీ ప్లయి చేయకుండా అలాగే ఇప్పటికీ కూడా రోడ్డు మీద వడి ఉంది. ఆ విషయం జిల్లా కలెక్టరు దృష్టిలో పెట్టాము. అప్పుడు చెరకు సంగతి ఏమిటయ్యా అని అడిగితే మరి ఫ్యాక్టరీ క్లోజు చేస్తుంటే మనం ఏమి చేస్తాము అని వారు అన్నారు. ఇది చాల విచారకరమైన విషయం. ముఖ్యంగా ఇప్పుడు ఈ ఫ్యాక్టరీ సీజనులో ఎరువులు సప యి చేస్తున్నారు. ఈ సి. డి. ఓ రంగారావు బస్తా ఒక్కొంటికి ౫ రూపాయల చొప్పున వసూలు చేస్తున్నాడు. కొన్ని లక్షల రూపాయల ఎరువులు ఇప్పుడు రైతులకు సరఫరా చేస్తున్నారు అతడు బస్తా ఒక్కొంటికి ౫ రూపాయల చొప్పున వసూలు చేస్తే ఎన్ని లక్షల రూపాయలు రైతుల దగ్గర ఆయన వసూలు చేసాడో తమకు తెలుసు. ఈ వేళ రంగారావు పరిస్థితి చూస్తే ఆకు కోటీశ్వరుడు ఆయ్యాడు. ఇంత అవినీతి చేసిన ఉద్యోగి మీద ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోలేదో నాకు అర్థము కాలేదు. ఆతను ఆ ఫ్యాక్టరీలో ఉన్నంత కాలం రైతులని అనేక ఇబ్బందులు పెట్టి ఈ ప్రభుత్వం ఆ ఫ్యాక్టరీలో రైతాంగాన్ని బాధి చేయకు అవతారు అని ఇమకు మనవి చేస్తున్నాను. ఎట్టి పరిస్థితులలోనూ కూడా రంగారావు ఆ ఫ్యాక్టరీలో ఉండకూడదు. ఆయనను ట్రాన్స్‌ఫర్ చేయాలి, ఆతనిని బరఖాస్ చేయాలి.

(శ్రీ) కె. బి. నర్సప్ప :—అధ్యక్ష, గౌరవ సభ్యులు చేసిన ఆరోపణలు నిజంగా వాటిని వ్రాత పూర్వకంగా నాకు ఇచ్చిన లోడనే మా డిపార్టుమెంటు డైరెక్టర్ ఆఫ్ షుగర్‌ను తక్షణమే అక్కడకు పంపించి అక్కడి కలెక్టరుగారి ద్వారా అక్కడ ఉన్నటువంటి రైతుల ద్వారా సరి అయిన సమాచారం సంపాదించి మీకు సమర్పించ గలనని చెబుతున్నాను.

re : Loss to the Share-holder—ryotsdue to the purchase of Sugar cane from the non-share holders by the managament of the Etikoppaka Sugar Factory in Visakhapatnam District.

(శ్రీ) కె. నరసప్ప:-అధ్యక్ష, ఎటికొప్పాక సహకార వ్యవసాయ, పారిశ్రామిక సంఘ లిమిటెడ్ మేనేజిమెంటు చెరకు కొట్టడానికి అక్రమంగా ఉత్తరువులు జారీచేసిన విషయం గురించి ఎట్టి విన్నపములుగాని, ఫిర్యాదులుగాని ఇంతవరకు అందలేదు.

1976_77 గానుగాడ కాలంలో 1.22 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు 12-20 p. m.
గానుగాడగా 1977_78 కాలంలో ఫ్యాక్టరీ 1.66 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు గానుగాడించింది. అవిధంగా నిరుడుకంటే ఈ ఏడాది 94 వేల మెట్రిక్ టన్నుల చెరకు అధికంగా గానుగాడబడింది. 1976-77లో ఫాక్టరీ సగటు దిగుబడి 9.59 శాతం ఉండగా 1977_78లో దిగుబడి 8.05 శాతంమాత్రమే ఉన్నది.

దీనినిబట్టి ఈఏడాది సగటుదిగుబడి పడిపోయినట్లు తెలుస్తున్నది. ఇందుకు కారణం దీర్ఘకాలం ఫ్యాక్టరీ గానుగాడటమే దిగుబడి పడిపోవటం మూలంగా 77-78కాలంలో ఫ్యాక్టరీకి నష్టం వాటిల్లవచ్చు చక్కర సంవత్సరం ముగిసే తేది తర్వాత అంటే 30-9-78 తర్వాత మాత్రమే ఫ్యాక్టరీ నిర్వాహణకు సఫిబ ధించిన వాస్తవ ఫలితాలు నిర్ధారించడానికి వీలవుతుంది.

శ్రీ పి. సన్యాసినాయుడు :—మంత్రిగారు చెప్పినటువంటి సమాధానము నా కాల్ అటెన్షన్‌కి సంబంధించినదిగా కనపడడంలేదు. ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ విషయంలో అక్కడ జరిగినటువంటి అన్యాయాన్ని మార్చి ఎసంబ్లీ సైములో స్పీకరుగారికి కాల్ అటెన్షను నేను సబ్‌మిటు చేశాను ఒకవారము రోజులతర్వాత మంత్రిగారు డైరెక్టరుగారికి ఆదేశాలు పంపించాలన్నారు. అక్కడ ఏమి అన్యాయం జరగకుండా చూస్తాము. మీకు వార్త వస్తుంది అని నాకు ఒక లేఖ పంపించారు. నేను 1½ నెలలు వెయిటు చేశాను. జవాబులేదు సరికదా ఇంకా అక్రమాలు అన్యాయాలు, ఈ కటింగ్ ఆర్డర్సు ఇవ్వడంలో అనేక రకాలైన అన్యాయాలు జరుగుతూఉంటే రైతులు అందరూకూడా అందోళనచెంది ఒక మీటింగు ఏర్పాటు చేయడం జరిగింది. ఆ మీటింగులో వారు అంతా కూడా నిర్ణయించి మళ్ళి ప్రభుత్వానికి షుగర్ మంత్రిగారికి కూడా టెలిగ్రాములు పంపిచడము జరిగింది. దానికి కూడా ఏవిధమైన జవాబు రాలేదు తరువాత నా కాల్ ఎటెన్షన్ నోటీసు పంపించాను ఇది కూడా రిటర్ను వస్తే మళ్ళీ రిక్వెస్టుపై చేసి ఎలా చేయించడానికి ప్రయత్నం చేశానని మీకు మనవిచేస్తున్నాను. 1977వ సంవత్సరంలో వరదలు విస్తృతంగా వచ్చి చెరుకు అంతా విరిగిపోయి పడిపోయిన మాట వాస్తవం. రైతాంగం ఎంతో నష్టపడింది ఏటికొప్పాక ఫ్యాక్టరీ మంచి ఫ్యాక్టరీ అని గంట క్రితం మంత్రిగారు చెప్పారు అది రోజుకు వెయ్యి టన్నులు కెపాసిటి ఉన్న ఫ్యాక్టరీ కావి వాటాదారుల సలహా లేకుండా మేనేజిమెంట్‌వారు దాని విస్తరణ కార్యక్రమం ప్రారంభించి, పాత మెషినరీ తెచ్చి దానిని అడించడానికి ప్రయత్నం చేశారు. చెరకు ఫ్యాక్టరీలు తెరవవలసిన దానికంటే ఒక నెల వెనక్కు ప్రారంభించారు. ప్రారంభించడమే కాకుండా చీట్లు ఇవ్వడంలో చాలా అసభ్యకరమైన ప్రవర్తన చేస్తున్న మాట వాస్తవం. దీనికి కారణం ఏమంటే సాధారణంగా వాటాదారులకు చీటీలు కావాలి. కేన్ కట్టింగ్ ఆర్డరు వాటాదారు చేతికి వచ్చేటట్లు సూపర్‌వైజర్ చూడవలసిన అవసరం ఉంది అలాకాకుండా కొంతమంది పెద్దలనే, ఏజంట్లను గ్రామగ్రామాన పెట్టి ఈ చీట్లు ఇచ్చివారికి ఇష్టం వచ్చిన వారికే ఈ కటింగ్ ఆర్డరు ఇవ్వడం తప్ప వేరే కార్యక్రమం కాదు. ఇద్దరు పెద్దమనుష్యులను కూడా మధ్యన ఉంచారు-ఎలమంచిలి సర్‌పంచ్ తులసీరావు, కోవెలస్వామి అనే ఇద్దరు మనుష్యుల ద్వారా కటింగ్ ఆర్డర్సు తాలూకు కాగితాలు ఇవ్వడం, వారు అవి టన్నుకు 10 రూపాయల చొప్పున అమ్మడం. ఆ డబ్బు ఎక్కడికి వెళుతున్నదో ఏమో మాకు అర్థం అవడం లేదు. ఫ్యాక్టరీకి ఈ సీజన్ కాలంలో అద్దెకు తీసుకున్న లారీలను

కూడా ఈ బ్రోకర్సు ద్వారా ఇచ్చి చీటీలు గలవారి చెరుకు మాత్రమే తోలాలి గానీ ఇతరుల చెరకు తోలద్దని పెట్టారు. సామాన్య రైతుకు ఈ లారీలు సప్లయి చేయడం లేదు. ఈ రకమైన పరిస్థితిలో ఏండిపోయి పడిపోయిన చెరుకు ఈ రోజు ప్రవహిస్తున్న కాల్వల నిండా కట్టులు కట్టులుగా ఉంది. ఆ పీరు కూడా ప్రవహించడానికి అడ్డంగా ఉంది. నష్టపోవడమే కాకుండా, చెరకు కాలిపోవడమే కాకుండా రైతాంగానికి ఇంత నష్టం కలిగించినటువంటి మేనేజిమెంట్ మీద ప్రభుత్వం ఇటువైన అయినా చర్య తీసుకుంటుందా?

శ్రీ కె. బి నరసప్ప :—అధ్యక్ష, ఇంతకుముందు గౌరవసభ్యులు చెప్పిన ప్రకారంగానే వీరు కూడా అదే కంప్లయింట్సు చెబుతున్నారు. తక్షణమే మా డైరక్టరు ఆఫ్ షుగర్‌ను పంపించి శ్రీకాకుళం జిల్లాలో ఈ రెండు ఫ్యాక్టరీల మీద సమగ్రమైన రిపోర్టు తీసుకొని తమకు నివేదిస్తాను.

GOVERNMENT BILL

The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1978.

Sri M. Baga Reddy :—Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1978.

Mr. Deputy Speaker :—Motion moved.

The question is :

"That leave to introduce the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1978 be granted."

The motion was adopted and the Bill was introduced.

శ్రీ వి హెచ్. విఠల్ రెడ్డి:—అధ్యక్ష, ఇప్పుడు వారు ఈ సవరణ తెచ్చారు. కానీ ఒరిజినల్ ఏక్టు ఇచ్చినట్లయితే మాకు ఉపయోగకరంగా ఉంటుంది దీనితో బాటు పంచాయితీ ఎమెండ్‌మెంట్ కూడా ఇచ్చారు. దానిది కూడా ఒరిజినల్ ఏక్టు ఇస్తే బాగుంటుంది.

శ్రీ. ఎమ్. బాగారెడ్డి :—రేపు ఇస్తానండి.

RULING BY THE CHAIR

re : Point of order regarding reference to the correspondence between Prime Minister and Chief Minister.

Mr. Deputy Speaker :—Sri S. Jaipal Reddy raised a point of order under rule 304 (v) of the Assembly Rules, when Sri Bhattam Sriram Murthy participating in the general discussion on the Budget referred to the correspondence between the Prime Minister and the Chief Minister regarding exemption of the Land belonging to Challapalli Sugars from the purview of the Land Ceiling Act. The contention of Sri Jaipal Reddy is that under the rules the name of the Prime Minister should not be dragged in. Many members have expressed their views in the matter and some of them also insisted on placing copies of the correspondence on the Table of the House. Sri Jaipal Reddy and some other members wanted me to give a ruling in the matter.

There are two points to be considered :

(i) whether the remarks made by Sri Bhattam Srirama Murthy regarding the correspondence between the Prime Minister and Chief Minister attract Rule 304 (v) of the Assembly Rules,

(ii) whether a direction can be given by the Speaker for placing the whole correspondence between the Prime Minister and Chief Minister on the Table of the House.

Adverting to the first point Mr. Bhattam Srirama Murthy asserted repeatedly that he was aware of the contents of the correspondence between the Prime Minister and the Chief Minister as he was a member of the Council of Ministers headed by Sri Vengal Rao. When a member makes a statement and asserts the authenticity of the statement, I had no alternative except to agree unless it is rebutted. Mr. Srirama Murthy also contended that he did not mention anything about the conduct of the Prime Minister and referred only to the letter written by the Prime Minister to the Chief Minister which he asserted was a statement of fact. Taking all these facts into consideration I consider that sub-rule 304 (v) of the Assembly Rules is not violated and so there is no point of order.

Coming to the next point about the desirability of giving direction to place the correspondence between the Prime Minister and the Chief Minister on the Table of the House I have to mention that there is no rule authorising me to direct the Government to place such correspondence on the Table of the House. On the other hand according to rule 304 v) of the Assembly Rules no question shall be asked in matters which are or have been subject of correspondence between the State Government and the Government of India or the Government of a State and no question shall be asked except as to matters of fact. Further as observed by Kaul and Shakdher in Practice and Procedure of Parliament "the responsibility for laying on the Table correspondence between the Central and State Governments or circulating it to members, rests with the Government and the Speaker does not undertake to determine for the Government the course of action they ought to take. Normally, such correspondence is not

laid on the Table". As mentioned by May in Parliamentary Practice, Nineteenth Edition at pp. 432-433 "It is the responsibility of the Government and not of the Chair to see that documents which may be relevant to debates are laid before the House and are available to members. It is not for the Chair to decide what documents are relevant.

Only when the Speaker himself has control of a document can he be involved in making it available to the House or a Committee.

I may also mention that on 21 st February 1956 when Mr. M.C. Chagla, Minister for Education, while answering a Call Attention Motion on incidents in the Banaras Hindu University Campus, mentioned what he had written to Chief Minister of Uttar Pradesh State. Sri Ranga, M.P. objected that it was a matter between the Union Government and the State Government and in their correspondence they were supposed to maintain the utmost confidence and secrecy and it ought not to be divulged in the House like that and that the Minister should not dismiss all that and creates a new precedent. Mr. Speaker then pointed out that it should not be made a Precedent and the discretion was to be exercised by the Minister himself as to whether he could disclose it or not.

In view of all these rullings and authorities it is for the Government or the concerned Minister to decide whether or not it is in public interest to place the correspondence between the Prime Minister and the Chief Minister on the Table of the House. In conclusion I hold that the demand made by the Hon'ble members to lay on the Table of the House the concerned correspondence is unsustainable.

(శ్రీ సి. వెంచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, తమ రూలింగ్ గురించి చర్చించే అవసరం ఉందని నేను అనుకోవడంలేదు. తమరు రూలింగ్ చాలా ముఖ్యమైన టువంటి చాలా సందర్భశుద్ధిగా ముఖ్యమైన అంశాను లేవనెత్తి నదుకు కూడా నేను ఒక విధంగా అభినందిస్తున్నాను ఏ కాగితాలు సందర్భశుద్ధిగా, రెలవెంటుగా ఉంటాయో, ఏవి సభా పేదికమీద పెట్టాలో, ఏవి పెట్టకూడదో అనే బాధ్యత మీద చర్చ వస్తున్న సందర్భంలో ప్రభుత్వంవారే నిర్ణయించి ఆ బాధ్యత తీసుకోవాలి గానీ స్పీకర్ డైరెక్షను ఇచ్చేటటువంటి రూల్సు ఏమిలేవు, అమోదించడంలేదు అన్నారు. బాగానే సెలవిచ్చారు. కానీఈసందర్భంలో తమరుసెలవిస్తూ ప్రభుత్వం యొక్క బాధ్యతనుకూడా సూచించేసినందుకు తమకుధన్యవాదాలు ప్రభుత్వానికి బాగా తెలుసు. భాట్టం (శ్రీ రామామూర్తి గారు తమ ఉపన్యాసములో చాలా బాధ్యతగా, చాలా హుందాతనంతో, చాలా పార్లమెంటరీ బాషలో చక్కని పద్ధతులలో పార్లమెంటుకు సంబంధించిన లేక కేంద్రప్రభుత్వానికి సంబంధించిన

ప్రధానమంత్రి అయినటువంటి మొరార్జిదేశాయ్ గారు ఈ ఆంధ్రరాష్ట్రంయొక్క భూసంస్కరణల చట్టానికి సంబంధించినటువంటి ఒక ప్రధానమైన అంశాన్ని ఒక ప్రత్యేకమైన భూస్వామికి అనుకూలంగా నిర్వచనం ఇచ్చే విధంగాను, సహాయం చేసే విధంగాను, తోడ్పాటు చేసే విధంగాను, ఉత్తరం వ్రాశారని చెప్పారు అలాంటి ఉత్తరము ఈ రాష్ట్రములో ఈ ప్రభుత్వం దగ్గర ఉన్నట్లయితే అది ఈ రాష్ట్ర ప్రజల యొక్క సొత్తు. ఈ రాష్ట్ర ప్రజల యొక్క సమస్యలు పరిష్కరించడంలో అడ్డు వచ్చే ఉత్తరం అది. అలాంటి విషయాన్ని ఈ ప్రభుత్వం సభావేదిపైన, ఈ టేబుల్ పైన పెట్టి చర్చకు అవకాశం ఇవ్వక పోవడం చాలా దారుణం, చాలా అన్యాయం. ఎందుకంటే ఈనాడు భూసంస్కరణలు, వాస్తవంగా చెప్పాలంటే ఈ రాష్ట్రం యొక్క అభివృద్ధి కావాలన్నా, ఈ రాష్ట్రం యొక్క ఆర్థిక సమస్యలు పరిష్కారం కావాలన్నా, ఈ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి కావాలన్నా భూసంస్కరణలు లాంటి ప్రధానమైన అంశాన్ని దాటవేస్తున్నారని, సాచివేత చేస్తున్నారని మేమంతా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఉన్నప్పుడు ప్రభుత్వము కోర్టులలో కేసులు ఉన్నాయి, మేము చేతకాకుండా ఉన్నాము మేము చేయడానికి వీలులేదని సాకులు చెపుతూ కాలక్షేపము చేస్తూ ఉన్నప్పుడు మేము ప్రధానంగా ఈ రాష్ట్రాభివృద్ధితోటి రాష్ట్ర సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రజాస్వామ్య ఉద్యమాన్ని ముందుకు తీసుకొని పోవడానికి భూసమస్యలు పరిష్కారము కావాలని కోరుతూ ఉంటే ఇలాంటి పెద్ద మనుష్యులు, బాధ్యతగలవారు అఖిల భారతంగా మొత్తం ప్రభుత్వానికి అధినేతగా ఉన్నవారు ఒక ప్రత్యేకమైన భూస్వామికి ఈ చట్టాన్ని సవరించాలనో, అమలు తించాలనో, మినహాయింపు ఇవ్వాలనో, వెంగళరావుగారిని, తరువాత చెన్నారెడ్డి గారిని, కోరుతూ ఉంటే ఇది నిజముగా రాష్ట్రం యొక్క ఆంతరంగిక వ్యవహారములో, రాష్ట్ర పరిపాలనలో అడ్డు తగలడం, ఆటంకం చేయడం తప్ప ఇంకొకటి కాదు. ఇది భావ్యము కాదని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

దీనిని చర్చించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బాధ్యత తీసుకోకుండా, ఈ సమస్యను టేబిల్ మీద పెట్టకుండా, చర్చకు ఆహ్వానించకుండా చేస్తూ ఉందో అర్థం కావడం లేదు xxx అందుని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను చర్చించాలని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker :—After having given the Ruling, it is for the Goveenment to look after. There is no point for argument now.

(interruptions from the Opposition Benches)

Sri S. Jaipal Reddy :—Sir, in your Ruling, you said, that Mr. Bhattam Sri Ramamurthy, as a Minister of the Cabinet knew a

*Expunged as ordered by the chair.

particular secret. Therefore he was asserting it as a matter of fact. He was not, under sub-section (v) of Rule 304, casting any reflection on the Prime Minister. Therefore, my point of order was out of order.

If Mr. Bhattam Sriramamurthy has not cast any reflections whatever, if he was only making a general statement, your Ruling may be correct. But after having heard your Ruling, a senior member like Mr. Rajeswara Rao, for whom I have great respect, while congratulating you on your Ruling, ventured to caste reflection on the office of the Prime Minister. If he is justified.....he may ask for placing all these papers on the Table of the House. It is a matter between the member and the Government. The House may decide in its wisdom. Without knowing the contents of the papers, without those papers being placed on the Table of the House, it was unfair and unwarranted on the part of a senior member like him to rush judgements and pronounce them in the course of his congratulatory talk on your Ruling.

I therefore think, this talk of Mr. Rajeswara Rao atleast, is covered by sub-section (v) of Rule 304 and therefore I would request the Deputy Speaker to give his Ruling on this particular point. Mr. Bhattam Sriramamurthy in so many words, said, that he had not cast reflections and your Ruling is based on that affirmative statement of Mr. Bhattam Sriramamurthy, but Mr. Rajeswara Rao has made a categorical reflection and comment pointing the Prime Minister . . . . .

Mr. Deputy Speaker :—You please sit down. Let us not go into these things again, but as it is, when the Ruling is given, and partiarly, it is for the Government but not for the Chair to decide, whether any matter, any paper or any correspondence between the Central Government and the State Government is to be placed on the Table of the House. It is not the Chair to do it. I have mentioned about it. So, kindly let us not go into the merits and demerits of the case. Whether they are facts or not, only when the Government intends to place before the House, then you will come to know about this. It is a question of fact. So, personally I feel that Mr. Rajeswara Rao really, should not have gone to that extent on that point, saying what exactly is written, whether it is a fact or not.....

(interruptions)

Sri S. Jaipal Reddy :—Sir, he has no right to cast personal aspersions.....

Mr. Deputy Speaker :—As far as the earlier Ruling was concerned, pertaining to Mr. Jaipal Reddy, there were many speeches and the Speaker, myself and almost the entire House heard the same .....

(Interruptions)

So, there is no question of my going again to the hearing....(interruptions)....As far as that particular point, which Mr. Jaipal Reddy has raised, is concerned it has to be seen, and unless the Government places it before the House, you cannot say anything....We can ask the Government to place it....

Sri S. Jaipal Rpddy :—Sir, you were saying about placing of papers on the Table of the House.....

Mr. Deputy Speaker :—Yes, if the Government wants....but I can't stress.....

Sri S. Jaiapal Reddy :—Sir, therefore I am not e pressing my opinion about that matter. The Chair was also well advised in refraining from expressing its opinion on that matter. It only pleads inability to issue a directive to the Government, which I think, is correct. Whether the Government would like to place on the Table of the House' or not it is a matter left to the Government and to the House. But the point here is, a senior member like Mr. Ch. Rajeswar Rao, proceeded on the premise, that such letters were there, and certain contents were there in those letters, and he had gone ahead with casting direct reflections on the Prime Minister.

I, therefore, wanted the Chairman to give a Ruling as to whether such reflections were in order. If they were not in order, should they not be expunged, because I have raised a question about the admissibility of the material which contained the reflections on the office of the Prime Minister, by the Hon'ble member.

Therefore, a Ruling is immediately called for. Because the mistake made by the Chiar in the first stage is likely to be repeated and if this is going to become a convention, well, it will be to my advantage. .

Mr. Deputy Speaker :—No, Mr. Jaipal Reddy, I am sorry... it is not a mistake. We have to go into various aspects and unless we go into the details, we cannot give a Ruling just sitting and hearing anybody ...I am sorry..you cannot say that. But anyway, there is a ponit in your argument, whether Mr. Rajeswer Rao really attributed some motives to the Prime Minister. Unless and otherwise we see the letter...(interrnptions) I can understand... I understand, there is no point in that ... (interruptions).

Sri S. Jaipal Reddy :—Mr. Rajeswar Rao has no right to speak about the norms of democracy.....

Sri M. Venkaiah Naidu :—Sir, Rule 304 (v) says : Reflect upon the conduct of persons in high authority unless the discussion is based on a substantial motion drawn in proper terms''. అని స్పష్టంగా వున్నది. మీరు రూలింగ్ యిచ్చారు. మీ రూలింగ్ మంచిదేనని ఒప్పుకుంటున్నాము. దానియొక్క మెరిట్స్‌లోకి మేము పోవడం లేదు. ఇప్పుడు ఏ రూల్ క్రింద రాజేశ్వరరావుగారిని ఈ ఎలిగేషన్ చేసే దానికోసం మీరు అనుమతించారు ? ఒక రూలింగ్ యిచ్చిన తరువాత అభిప్రాయాలు చెప్పనిచ్చే పక్షంలో మేముకూడ ప్రతిసారి రూలింగ్ యిచ్చినప్పుడు ఒక పార్టీ గురించి గాని, ఒక నాయకుడి గురించిగాని, యింకోరకంగా గాని మా యిష్టంవచ్చిన కామెంట్స్ చేయవచ్చు.

We demand that it should be expunged.. ...

Mr. Deputy Speaker :—Better, you see, the remarks made by Mr. Ch. Rajeswar Rao be expunged, as it is violative of Rule 304 (v) Unless and otherwise you see the document, (I mean) or the letter or the correspondence, let us not go into that. You ask the Government to place before the House. Let us not go into that .....But you cannot come to a conclusion.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—తమరు చెప్పిన అభిప్రాయంతో నూటికి నూరు పాళ్ళు ఏకీభవిస్తున్నాను. ఏ పరిస్థితిలోకూడా వాదన లేకుండా, చర్చ లేకుండా అంత గౌరవమైన వ్యక్తే కాదు, ఏ వ్యక్తిపైన కూడ యిక్కడ రిమార్క్సు చేసే అవసరం నాకు ఉన్నదని అనుకోవడం లేదు. అటువంటి బాధ్యతా రహితమైన పని నేను చేయను. నా ఉద్దేశ్యం ఏమంటే—అటువంటి ప్రధానమైన సమస్య మీద ప్రధానమంత్రిని యిన్‌వాల్వ్ చేస్తూ ఈ విధంగా చేసినారని ఆ కాగితాలు ప్రభుత్వం మా ముందు పెట్టాలి అనేది వాదన, అది అడగడమే నని స్పష్టం చేస్తున్నాను. ఇలాంటి ప్రధానమైన బాధ్యతగల వ్యక్తితో చెప్పబడుతున్న ఉత్తరప్రత్యుత్తరాలు, ఆ కాగితాలను ఈ సభావేదికమీద పెట్టకపోయినట్లయితే రాష్ట్రం యొక్క ప్రధాన సమస్య, రాష్ట్రాభివృద్ధి సమస్యకు విఘాతం కలుగుతుందనే ఉద్దేశ్యంతో చెప్పాను. ప్రభుత్వం యిప్పటికయినా కాగితం తీసుకువచ్చి పెడుతుందా ?

Mr. Deputy Speaker:— I have made it clear in this. I cannot insist the Government to place it before the House. It is for the Government to see whether it is to be placed or not ...

శ్రీ పూల సుబ్బయ్య:— రూలింగు యిస్తామని చెప్పిన తరువాత ఆ కరెస్పాండెన్స్ టేబిల్ మీద పెట్టాలని డిమాండ్ చేశాము. దానికి డైరెక్షన్ యిస్తామని చెప్పారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నేను రూలింగు యిచ్చాను. మీరు విన్నారా I have already made it very clear.. పెట్టాలనేది I cannot insist the Government,

శ్రీ పూల సుబ్బయ్య:— అది చాల ముఖ్యమైనది. కేంద్రానికి రాష్ట్రానికి సంబందించిన...

Mr. Deputy Speaker:— You cannot insist the Government. Let Government take a decision, whether it is really feasible, possible or permissible to place before the House. I have no objection.

Sri Poola Subbaiah:— I am not going into merits.. భూ సంస్కరణలకు సంబంధించి అతి ముఖ్యమైన విషయంపైన ఆ లెటర్ దుమారం రేగొడుతున్నది. అది రిఫ్లెక్షనుగాను డెబ్బతినే విధంగాను వున్నది ఆ కరెక్ సాండెన్స్ యదాల్డమా కాదా ? యదార్థం అయితే ఎందుకు వ్రాశారు. దాని వల్ల మనరాష్ట్రానికి కలిగే నష్టం ఏమిటి ? ఇవన్నీ కావాలి కదా ? ఆ కరెక్ పాండెన్సు మాకు రావాలి.

Mr. Deputy Speaker:— That is all right ... You have submitted your point. It is for the Government to consider ...

శ్రీ పూల సుబ్బయ్య:— ఆ రికార్డు యిక్కడ పెట్టడం చాల అవసరం.

Mr. Deputy Speaker:— How long you are going to discuss on a point of order like this? It is left to the Government. That is what I am telling. It is for the Government to do it... How much time will you take on point of order...

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:— గౌరవనీయులైన ఖాట్టం శ్రీరామమూర్తి గారు బడ్జెట్ స్పీచ్ సందర్భంలో ప్రధానమంత్రిగారి లెటర్ గురించి బైటపెట్టారు. దానిపైన మీరు రూలింగు యిచ్చారు. మీ రూలింగును ఖాతరు చేయవలసిఉంటుంది. ఖాట్టం శ్రీరామమూర్తి గారు బాధ్యతగల వ్యక్తి. భూ సంస్కరణల గురించి ప్రధానమంత్రిగారు లెటర్ వచ్చినది అని చెప్పారు. వారు అన్నది సరయినది కాదా ? ప్రధానమంత్రి దగ్గర నుంచి వచ్చిన లెటర్ వున్నదా లేదా ? ఒకవేళ లెటర్ ఉన్నట్లయితే అది బైటపడితే ఏ విధంగా భూసంస్కరణల గురించి ఆ లెటరులో వున్నది స్పష్టంగా తెలుస్తుంది. అది తెలుసుకొనేటందుకు లెటర్ యిక్కడ పెట్టాలని నా అభిప్రాయం.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదు. సుబ్బయ్య గారు చెప్పినదే రిపీట్ చేస్తున్నారు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:— ఖాట్టం శ్రీరామమూర్తి గారే కాకుండా అధికార పార్టీలో ఉన్న శ్రీనివాసుల్ రెడ్డిగారు కూడ ప్రధానమంత్రి దేశాయ్‌గారి నుంచి లెటర్ వచ్చినది అని స్పష్టంగా స్టేట్‌మెంట్ యిచ్చారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదు.

(శ్రీ) సిహెచ్. శ్యామలరావు (చీపురుపల్లి):—ప్రతిపక్షాలవారు రెండు మాటలు చెప్పారు. శ్రీరామమూర్తిగారు చెప్పారు, భూసంస్కరణలకు సంబంధించి చిత్తశుద్ధితో అమలుజరిపడానికి కృతనిశ్చయంతో వున్నది. ప్రధాన మంత్రి భూసంస్కరణలకు సంబంధించిన వ్యవహారంలో జోక్యం చేసుకొన్నదానిని శ్రీనివాసుల్ రెడ్డిగారు ఖండించారు అన్న విషయం నిజమే, దానితో మేము ఏకీభవిస్తున్నాము. ఏ పరిస్థితులలోను మా ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కు పోయే పరిస్థితి లేదు. ఈ ఉత్తరప్రత్యుత్తరాలు ప్రధాన మంత్రిగారితో జరిగినది టేబుల్ మీద పెట్టాలని మేము కూడ ప్రభుత్వం తరపున అర్థిస్తున్నాము. ప్రధానమంత్రి జోక్యం చేసుకోవడం పొరపాటు. ఇది భూసంస్కరణలకు వ్యతిరేకం. రాష్ట్ర ప్రభుత్వం మీద ప్రధానమంత్రి...

(చాలమంది సభ్యులు తమ స్థానాలలోనుంచి లేచి నిలబడిరి).

(Interruptions)

Mr. Deputy Speaker:—Are you representing the Government here. I am very sorry for this. You can as well suggest but you cannot take the authorisation by the Government and speak on behal of the Government, when the senior Ministers are sitting here.

(శ్రీ) కె. గోవిందరావు:—ఇంత గొడవ జరిగిన తరువాత ప్రభుత్వం వారు దీనిని పట్టిగా కాదనకుండా ఉన్న పరిస్థితులలో మేము షార్ట్ నోటీస్ క్వశ్చన్ యిచ్చాము. దయచేసి దానిని ఎడ్మిట్ చేయించాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:—If it is in order, I will admit. The Ruling was given on the point of order.

(శ్రీ) కాట్టం శ్రీరామమూర్తి:—తమరు ఆశీనులైన ధర్మపీఠం మీద సత్యమేవ జయతే అని వున్నది. సత్యం ఏదో బైట పడాలి. తమరు యిచ్చిన రూలింగ్ ఏదైనప్పటికి ఉన్నటువంటి విషయాన్ని వెలుగులోకి తెచ్చేందుకు, సరైన చర్చ జరిగేందుకే నిజా నిజాలు మాకు, దేశానికి తెలిసేందుకు తోడ్పడేదిగా ఉండాలి. స్పీకరు గవర్నమెంట్‌ను భోర్సు చేయడం కష్టం. నేను దానిని అంగీకరిస్తున్నాను. గవర్నమెంట్ రియాక్టు కావాలి. Let them react... ఇదినిజమా కాదా, అవునా కాదా? చెపుతారా, చెప్పరా? ఇది నిజం కాదు అని చెప్పనివ్వండి. గవర్నమెంట్ ఎక్కడ? అంతల ప్రక్కన పశువాతం వచ్చినదా? ఎందుకు మాట్లాడడంలేదు? నిజమా కాదా అని ఎందుకు చెప్పడం లేదు? అవతల ప్రక్కన ఉన్నటువంటి ముఖ్యమంత్రిగారు ఎందుకు మాట్లాడరు? వారి తరపున ఉన్నటువంటి మనిషి ఎందుకు మాట్లాడరు? బెల్లం కొట్టిన రాయిలా కూర్చుంటారు ఎమిటి? వారు నోరు కదపరు ఏమి? ఈ మౌనవ్రతం పనికి రాదు అని చెపుతున్నాను. అవతల ప్రక్కన Let them say that "this is our view" ఇంత

డిస్కషన్ అయిన తరువాత ఎన్ని రోజులు అయిన తరువాత ఏదో ఒక నూట చెప్పకుండా కూర్చుంటారు ఎందుకు ? రియాక్ట్ కావట్లేదని చెప్పి నేను అడుగుతున్నాను.

(శ్రీ జి. రాజారామ్ :—నేను మనవి చేశాను. మళ్ళీ మనవి చేస్తున్నాను ప్రధానమంత్రి, ముఖ్య మంత్రిగారి మధ్య ఒక వేళ ఏదైనా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినట్లయితే అది తప్పనిసరిగా ముఖ్యమంత్రిగారి దృష్టికి మేము తీసుకు రాబోతున్నాము. వారు వచ్చినాక ఆలాంటి ఉత్తరప్రత్యుత్తరాలు ఉంటే అవి సభ ముందు పెట్టినట్లయితే పబ్లిక్ యింటరెస్ట్‌తో బాగా ఉంటుందా, బాగా లేదా అని అన్నీ విచారించి ప్రభుత్వం తప్పనిసరిగా నిర్ణయం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

ANNOUNCEMENT

re : Receipt of amendments to A. P. Gram Panchayats (Third Amendment) Bill, 1978, L. A Bill 22/78 :

Mr. Deputy Speaker: I am to announce to the House, that the amendments will be received upto 1-00 p.m., tomorrow i.e., 30th of August 1978, for the following Bill :

(1) A P. Gram Panchayats (Third Amendment) Bill, 1978' L.A. Bill 22/78.

Annual Financial Statement (Budget) for 1978-79 Voting of Demands for grants

12.50 p.m. (శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, చాలా ప్రాధాన్యాంశమైన విద్యపైన మనం చర్చ జరుపుతున్నాం. మంత్రిగారు దాదాపు 170 కోట్లపైచిలుకు డబ్బు గురించి ప్రతిపాదన పెట్టారు.

అధ్యక్షా, రాష్ట్రంలోను, మొత్తం దేశంలోను యీనాడు విద్యకు ఎంత ప్రాధన్యత, ప్రత్యేకత వున్నవో నేను ఎక్కువ వివరంగా చెప్పవలసిన అవసరం లేదు. ఆ విషయం అందరికి తెలుసు. మన దేశ ప్రగతి, మన దేశంలోవున్నటు వంటి 68-64 కోట్ల ప్రజలయొక్క అభ్యున్నతి, ఈనాడు మనం ముందడుగు వేస్తున్న పద్ధతి వీటన్నింటికి—ఎలాంటి విద్యా విధానాన్ని, ఏలాంటి విద్యాపద్ధతు లను మనం ఆచరిస్తున్నామో వాటిపైనే ఆధారపడివుంటుందనే విషయాన్ని నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. విద్యావిధానం మన అభివృద్ధికి మూలకందం అనే విషయాన్ని నేను తమదృష్టికితెస్తున్నాను. దురదృష్టవశాత్తు, భానిసత్వముతరువాత, 80 సంవత్సరాల తరువాత మన స్వతంత్ర భారతావనికి, స్వతంత్రమైనభారతదేశం యొక్క చరిత్ర. భారతదేశం యొక్క సంస్కృతి, భారతదేశం యొక్క నాగరికత వీటికి పునాదిగా నిలిచే మన పల్లెజీవితాన్ని, మన యువతరాన్ని ముందుకు తీసుకొనిపోవడానికి, తరతరాలనుంచి హస్తగతమవుతున్న నాగరికతను, సంస్కృతిని, సంపూర్ణంగా అవగాహన చేసుకుంటూ, ఆధునిక ప్రపంచంలో సాంకేతిక

పరిణామాల ఫలితాలను, విద్యా విజ్ఞానాలను వాటి అనుబంధాలను మేళవించి, జోడించి మన దేశ పరిగతికి ప్రయోజనకరంగా దేవిధంగా తీర్చిదిద్దుకోవలసిన సమగ్రమైన బృహత్తరమైన కార్యాన్ని 20 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా రూపకల్పన చేయడంలో మనం ఎంతగా విఫలమైనామనే విషయాన్ని గుర్తించాలని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను.

విద్యావ్యవస్థను, మంత్రిగారి ఉపన్యాసాన్ని చాలా జాగ్రత్తగా చదవడానికి చాలా జాగ్రత్తగా పరిశీలన చేయడానికి ప్రయత్నం చేశాను. వారుసూచించిన సలహాలను అర్థంచేసుకుని, మళ్ళీవారికి సలహాలు యివ్వడానికి శాయశక్తులా ప్రయత్నం చేశాను, కాని, అధ్యక్షా, నా రెండు రోజుల ప్రయత్నం విఫలమైనదని నేను చింతిస్తున్నాను. విద్యావిధానాన్ని కొత్తగా ఎలా పరికల్పనచేయడంలో విఫలమైనారని నేను చెబుతున్నాను. నా ఆలోచనను ఆకర్షించి, నా అభిప్రాయాలను ఆకర్షించి, ఏవైనా సలహాలు యిద్దామంటే, ఆ సలహాలను ఆకర్షించడంలో యీ ఉపన్యాసం విఫలమైనదని చెప్పడానికి నేను చింతిస్తున్నాను.

ఈ దేశంలో, యీ రాష్ట్రంలో స్టీరియోటైప్డ్ ఉపన్యాసాలు పోయి మంచి రోజులు వస్తాయని ఆశించడానికే వీలులేని పరిస్థితులున్నాయి. పద్దులు అడగడం, దానికి సంబంధించిన అంకెలు చూపించడం, డబ్బు కావాలి కాబట్టి శాంక్షన్ చేయమని అడగడం తప్ప మరింకేమీ వుండడం లేదు. ఈ దేశం, యీ రాష్ట్రంలోని యువతరం, భవిష్యత్తును తమ భుజస్కంధాలపై మోయవలసిన యువతరాన్ని తీర్చిదిద్దడానికి ఎలాంటి విద్యావిధానం అవసరమో దాని గురించి మంత్రిగారు, యీ ప్రభుత్వం తమ్మీయొక్క ఆలోచనలను ఏమైనా యిందులో పొందుపరిస్తే వాటిని పరిశీలించడానికి, సలహాలు యివ్వడానికి ప్రయత్నించేవాళ్ళం. మీకు అలాంటి అలోచనలు లేకుండా, తరతరాలనుంచి, వందల సంవత్సరాలనుంచి, ఏ పద్ధతిలో మన దేశంలో విద్యావిధానం కొనసాగుతున్నదో దానిని అలాగే కొనసాగిస్తాం అని వారు చెబుతుంటే వారికి కొత్తగా సలహాలు యివ్వడమంటే ఏ విధంగా యివ్వాలి? పరమశోచనీయమైన, సామ్రాజ్యవాదులు ప్రవేశపెట్టిన, మెకాలే విద్యావిధానాన్ని మీరు యింకా యీ దేశంలో కొనసాగించాలనుకుంటున్నారు. ఫ్యూడల్ భూస్వాములు, రాజులు, మహారాణులు, నవాబులు విద్యా విధానాన్ని యీ దేశంలో కొనసాగించి యీ దేశం యొక్క స్వాతంత్ర్యాన్ని అర్థరహితం చేసి, దేశం యొక్క పురోగమనానికి, కాళ్ళకు చేతులకు బంధనాలు వేసి కట్టివేసిన అదే పద్ధతిని మీరు కొనసాగిస్తున్నారు అని విమర్శించడం కంటే తాపీగా సలహా చెప్పే పరిస్థితి లేదు. విద్యావిధానంలో మౌలికమైన మార్పు తీసుకురావడానికి యీ ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించకూడదు? ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం అవసరంగా భావిస్తున్నాను.

శ్రీ వ్యాసా, దేశంలో అక్షరాస్యత అవసరం, నిరక్షరాస్యులు యింకా 75 కు పైగా వున్నారు. అక్షరాస్యత అవసరాన్ని గుర్తించి ప్రైమరీ ఎడ్యుకేషన్ విస్తరింపచేయండి. ఎక్కువగా పాఠశాలలు తెరవండి. ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులను వేయండి. ఉపాధ్యాయులు ఎక్కువగా వున్నారని. వారి అవరం యింకా ఎక్కువగా ఉన్నదని ప్రభుత్వం చెప్పినందుకు సంతోషం. ప్రాథమిక విద్యా విస్తరణకు ఎన్ని చర్యలు తీసుకోవాలో అన్ని చర్యలు తీసుకోండి అక్షరాస్యత పెంచండి. అయితే ఆ తరువాత సెకండరీ ఎడ్యుకేషన్‌లో మనం ప్రవేశపెట్టే పద్ధతి ఏమిటి? ప్రాథమిక విద్యలో క్వాలిటి కంటే క్వాంటిటికి ప్రాధాన్యత యిచ్చినా ఫరవాలేదనుకుంటాను. ఎందుకంటే క్వాలిటీ ఎలా వున్నా అక్షరాస్యత అయినా చేకూరుతుంది కాబట్టి, కొన్ని లక్షల మంది, కోట్ల మందిని ప్రైమరీ ఎడ్యుకేషన్‌లోకి తీసుకురావస్తున్నప్పుడు కొంతవరకు ప్రమాణాలు దిగిపోవడం సహజం. అది నేను అర్థం చేసుకుంటాను.

1-00 p.m. ఆ విధంగా ప్రమాణాలు తగ్గిపోయే పరిస్థితులలో కూడా మిమ్మల్ని అడ్డుకోవడానికి తయారుగాలేను. తప్పకుండా అర్థం చేసుకుంటాను. ఐతే మరి సెకండరీ విద్యకు లక్ష్యం ఏమిటి? గమ్యం ఏమిటి? పది సంవత్సరాలు సెకండరీ విద్య చదివిన విద్యార్థి 15-16 సంవత్సరాల వయస్సువాడై ఉంటాడు. సెకండరీ విద్య చదివి బైటకు వచ్చిన విద్యార్థిని ఏమి చేస్తావంటే ఎందుకూ పనికిరాకుండా ఉన్నానని చెబుతున్నాడు వ్యవసాయం నుంచికాని కుమ్మరి, కమ్మరి, వడ్రంగి మొదలయిన చేతి వృత్తుల నుంచికాని వ్యవసాయ కూలీల నుంచికాని వచ్చి పది సంవత్సరాలు విద్య నేర్చుకొని బైటకు వచ్చి తరువాత ఆ వృత్తిలో పనికిరాకుండా పోతున్నాడు. ఆ వృత్తిలో నేను చేరను అంటాడు వ్యవసాయ వృత్తి నుంచి వచ్చినవాడు వ్యవసాయము చేయజాలను అంటాడు. నాగలి పట్టి దున్నను అంటాడు. నాకు ఉద్యోగము కావాలి అంటాడు. బుష్‌షర్ట్ తొడుక్కొని పాంట్ [illegible] పనికాలు చేతుల్లో పట్టుకొని కాని పత్రికలు చదువుతూ కాని వుంటూ [illegible] తిరుగుతూ వెద్దగా ఏమి చేయనక్కరలేని ఉద్యోగం కావాలి అంటాడు. అది తప్ప నేను మరొకటి చేయజాలను అని అతడు చెబుతుంటే తల్లి [illegible] గతి ఏమి కావాలి? ఈ విద్యా విధానంలో నిరుద్యోగులను కుమ్మరి [illegible] కుండలు తయారు చేసినట్లు తయారు చేస్తున్నాం ప్రతి [illegible] ప్రతి సంవత్సరం ఒకరో ఇద్దరో నిరుద్యోగులను సృష్టించి పెడుతున్నాము. విద్యావిధానం ఎట్లా ఉండాలి? నిరుద్యోగం తొలగించాలి. వృత్తి విద్యను కులవిద్యను సాంప్రదాయసిద్ధమైన ఉద్యోగాన్ని విస్తృతం చేసి నలుగురికి పని కల్పించేట్లు ఉపయోగపడితే నిరుద్యోగం బలపడదు. నిరుద్యోగం లేని కుటుంబం ధైర్యంతో మరికొన్ని వనరులను సృష్టి చేసుకుంటుంది వ్యవసాయాన్ని కాని వృత్తి విద్యను కాని విస్తృతం చేసుకుని అందరికి కేంద్రీకరించుకుని శ్రమ శక్తిని మేళవించి పరిపక్వం చేసుకుని కుటుంబమంతా అభివృద్ధి చెందుతుంది. అటువంటి పరిస్థితులలో నిరుద్యోగం రాదు, ఉద్యోగం పెరుగుతుంది, ఉత్పత్తి పెరుగుతుంది, సుఖం వస్తుంది. దరిద్రము తగ్గుతుంది అని మరిచిపోకూడదు.

అటువంటిదానికి భిన్నంగా, తద్విరుద్ధంగా, నిరుద్యోగాన్ని మనం పెంచుతున్నాం. సృష్టిస్తున్నాము. అడుగడుగునా తయారుచేస్తున్నాము. మనమంటే వ్యక్తిగతంగా కాదు, వందల సంవత్సరాలుగా మన దేశం జ్ఞానిసత్వంలో నలిగిపోతున్న కాలంలో ఏ బూజుపట్టిన, కాలదోషం పట్టిన, పనికిమాలిన, చరిత్ర హీనమైన విద్యావిధానాన్ని అనుసరించామో దానినే కొనసాగించడంవల్ల, భార్యకతో సాహసంతో అందులో మార్పుతెచ్చే శక్తి లేకుండా సాంప్రదాయానికి జ్ఞానిసలుగా మనం పోతూండడం వల్లనే దౌర్భాగ్యమైన సామ్రాజ్యవాదానికి అనుకూలమైన దేశప్రగతికి అడ్డుగగిలే విద్యా విధానాన్ని కొనసాగించడం వల్లనే ఈ దేశం నిరుద్యోగానికి గురి కావలసి వస్తున్నది. దేశంలో ఉత్పత్తి తగ్గుతోంది. నిర్మాణం తగ్గుతోంది. ఇతర దేశాలను చూడండి. సోషలిస్టు దేశాలైనా పెట్టుబడి దేశాలైనా మనకు కనిపించేది ఏమిటి? నాకు కూడా కొంత అనుభవం వుంది. 6-18 సంవత్సరాల యువకుడు సెకండరీ స్కూలు నుంచి బైటకు రాగానే ఆ దేశంలో నెలసరి యావరేజికి ఏ మాత్రం తగ్గకుండా జీతం సంపాదించుకునే. స్థితి సంపాదించునే శక్తి కలవాడుగా వుంటాడు తల్లి దండ్రులపై ఆధారపడడు, స్వతంత్రంగా తనకు తానుగా సంపాదించుకుని కుటుంబానికి సహాయపడే పద్ధతులలో ఉంటాడు. ఏ వృత్తిలో పుట్టాడో ఆ వృత్తి నేర్చుకుంటాడు. స్వయంగా చేతులతో కష్టం చేసి బ్రతికే స్థితిలో ఉంటాడు. సెకండరీ విద్య అయిన తరువాత తన కాళ్ళపై తాను నిలబడే శక్తి కలిగి ఉంటాడు. స్వతంత్రుడుగా ఆత్మ విశ్వాసంతో ఉంటాడు. దేశాన్ని కుటుంబాన్ని బంధు మిత్రులను ప్రేమిస్తాడు. కుటుంబ సమస్యలను పరిష్కరించుకునే శక్తి కలిగి సత్తాతో ముందుకుపోయి ధైర్యములో మాట్లాడే యువకుడుగా ఉంటాడు మన మాదిరి అభాగ్యుడుగా దరిద్రుడుగా ఉద్యోగం చేయజాలని తండ్రిమాదిరి వ్యవసాయం కాని చేతివృత్తి కాని చేయజాలని స్థితిలో ఉండడు. దీనికి దౌర్భాగ్యమైన మన విద్యా విధానం కారణం. విద్యా విధానాన్ని ఆమూలాగ్రంగా సంస్కరించ రింపబడితే తప్ప ప్రయోజనంలేదు ఇటువంటి పద్ధతి ఈ ప్రభుత్వం అనుసరించడం జేదో తెలియదు. ఎన్నో కమీషన్లు వేసారు. చర్చలు జరిగాయి, శాసన సభలలోనూ బైట కూడా విద్యా విధానంలో మౌలికమైన మార్పురావడంలేదు. మనం మార్పుతెస్తే కేంద్ర అడ్డంరాదు. మనం ధైర్యంగా ముందుకుపోతే క్రొత్త పద్ధతులలో ఆలోచిస్తే తప్పకుండా కేంద్రమే కానిమిగిలిన రాష్ట్రాలుకాని ఇందులోని మంచిచూచి నేర్చుకుంటారు. మన సృజనాత్మకమైన ఆలోచనలు చూచి ఇతర రాష్ట్రాలవారు మనలను అనుసరిస్తారు. ఈ గురుతరమైన సమస్యను ఎందుకుదాటవేస్తారో అర్థంకావడం లేదు. ఈ అంకెలకు అర్థంలేదు. ప్రజలకు ప్రధానమైన పద్దు కనుక 172 కోట్లుకాదు, 200 కోట్లు ఐనా ఖర్చుచేయవలసిందే. కాని సరైన విద్యావిధానాన్ని రూపొందించకుండా, మనం ఖర్చుచేసే ప్రతి నయాపైసా దేశంలో నిరుద్యోగాన్ని దరిద్రాన్ని జ్ఞానిసత్వాన్ని పెంచడానికే ఖర్చు చేసినట్లు అవుతుంది. రాష్ట్రాన్ని సరైన అభివృద్ధి మార్గాలలో తీసుకొని

1-10 p. m.

వెళ్ళడిగా ఉపయోగపడుతుందనే విధానాన్ని నేను మౌలికంగా వ్యతిరేకిస్తూ ప్రభుత్వం ఈ విధానంలో మార్పు తెచ్చేవరకు ఈ బడ్జెట్టుద్వారా ప్రభుత్వంలో ఎంత సహకరించినప్పటికి నిష్ప్రయోజనమని మనవిచేస్తూ దీనిని వ్యతిరేకిస్తున్నాను.

(శ్రీ పి. శివరామకృష్ణగారు:— అధ్యక్షా. గౌరవనీయులైన విద్యాశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరచలేకపోతున్నాను దీనిపై ఏమి చెప్పాలో అర్థంకాకుండా ఉంది. ఇప్పుడే రాజేశ్వరరావుగారు చెప్పారు-ఇందులో ఎంత పెరిగినప్పటికీ ప్రగతిశీలమైన కొత్తదనం ఎక్కడా లేదని. పాత సారాయినే కొత్త సీసాలలో నింపి విద్యాశాఖామాత్యులు ఈ బడ్జెటును మన ముందు ఉంచారు. కొన్ని సూచనలు చేయవలసి వుంది.

(శ్రీ కె. గోవిందరావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

పాఠశాలకు వచ్చే పిల్లలకు సంబంధించిన నిష్పత్తిని ఇటీవల మార్చినారు. ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి ఇంతవరలో 1 : 20 ఉండేది 1 : 40 చేశారు. ఇది చాలా శోచనీయమైన విషయం. దీనిని తిరిగి 1 : 20 చేయాలని కోరుతున్నాను అట్లా చేస్తే కొంత నిరుద్యోగ సమస్య తగ్గుతుంది కూడా. ఉపాధ్యాయులలో ప్లాన్, నాన్ ప్లాను పోస్టులని ఉన్నాయి. ఈ తేడాలమిటో నాకు అర్థం కావడంలేదు పానుపోస్టులలో పనిచేసే వుపాధ్యాయులకు గత ఆరు నెలలనుంచి జీతాలుముట్టడంలేదు. మిగతా జిల్లాల సంగతినాకుతెలియదుకాని మా కడప జిల్లాలలో కొన్ని వందలమంది టీచర్లు ప్లాను పోస్టులలో ఉన్నవారు తమకు జీతాలు రాక భాదపడుతున్నారు. నేను మంత్రిగారికి రిప్రజెంటేషను ఇచ్చాను. షార్టునోటీసు క్వశ్చను కూడా ఇచ్చాను. ఈ బడ్జెట్టులోనైనా ఇటువంటి తారతమ్యం తీసివేయాలని కోరుతున్నాను. గ్రామాలలో పాఠశాలలకు భవనాలు లేవు. కట్టించే పరిస్థితి లేదు అలుపెంటప్పుడు ప్రాథమిక విద్యను విస్తృత పరచి నడపాలంటే ఎంతవరకు సమంజసంగా ఉంటుందో ఆలోచించాలి. టీటిడి వారి నిధులు తెస్తాం అంటున్నారు. ఎంతవరకూ చేయగలుగుతారో తెలియదు.

విద్యామంత్రిగారు, ముఖ్యమంత్రిగారు అభ్యుదయ స్కూల్స్‌ని పెడుతున్నామంటున్నారు. బాగానే వుంది. చాలా మంచి ఆలోచన. ఈ అభ్యుదయ పాఠశాలలు సమితికి ఒకటి చొప్పున యిస్తున్నామంటున్నారు. అదిచాలా విచిత్రం. సమితిలో 400 మంది ఉపాధ్యాయులుంటే ఇద్దరు ఉపాధ్యాయులను మాత్రం ట్రైనింగ్‌కి పంపించారు. వీరు ఏ స్కూలులో పని చేస్తున్నారో ఆ స్కూలును అభ్యుదయ స్కూలుగా మారుస్తారు. ఆ స్కూలులో 10 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారనుకోండి. ఆ స్కూలునుంచి వెళ్ళిన ఈ ఇద్దరు ఉపాధ్యాయులు ఏ రకమైన విద్యాబోధనచేస్తారో అర్థముకావడంలేదు. మొత్తము ఆ స్కూలులో వున్న ఉపాధ్యాయులను ట్రెయినింగ్‌కి పంపి అభ్యుదయ స్కూలుగా మారిస్తే బాగుంటుందేమో ఆలోచించాలి. పోస్టుగ్రాడ్యుయేట్ సెంటర్సు కడపలో ఒకటి, కర్నూలులో ఒకటి వున్నాయి. అనంతపురంలోవున్న సెంటర్స్ ఒకరకమైన దశలో వున్నదనుకోండి. పై రెండు సెంటర్లకు 5 లక్షల చొప్పున యిచ్చి నడుపుకోవాలని చెప్పారు. ఇటువంటి పరిస్థితి యితర ప్రాంత

ములో లేదా? అనంతపురంలో వున్న పోస్టు గ్రాడ్యుయేట్ సెంటరును కృష్ణ దేవరాయ యూనివర్శిటీగా చేశామనే ప్రకటన యివ్వడానికి మంత్రిగారు సిద్ధ ముగా లేరా? మిగతా రెండు సెంటర్స్‌కి 5 లక్షల చొప్పున యిస్తున్నారు. ఆర్ట్స్ సబ్జెక్టుస్‌కే యిచ్చారు. సైన్సెస్‌కి అర్హత గలిగిన విద్యార్థులు రాయల సీమలో లేరా? ప్రతి సెంటరుకు 10 లక్షల చొప్పున అయినా యిచ్చి అక్కడ సైన్సు సెక్షన్స్ కూడా పెట్టడానికి అవకాశము కల్పించాలి. అన్ ఎయిడెడ్ ఇన్‌స్టిట్యూషన్స్‌ని ఎయిడెడ్ సంస్థలుగా మార్చడానికి కొన్ని నారమ్స్ ఫిక్స్ చేయాలి. 5 సంవత్సరాలు పూర్తి చేయాలంటారా అట్లా పెట్టండి. 5 సంవత్సరాల తరువాత గ్రాంట్స్ ఇన్ ఎయిడ్‌లో చేర్చుకోంటే అభ్యంతరంలేదు. కాని రాజకీయ కారణాలతోనో, పెర్సనల్ ఇన్‌ఫ్లూయన్స్ వల్లనో కొన్ని కాలేజీలను ప్రభుత్వం తీసుకొనడం మిగతా కాలేజీలను విడిచిపెట్టడం సమంజసము కాదు. ఏ కాలేజీ గాని 5 సంవత్సరాలు నిండుగా నడుపుకొంటే తీసుకుంటాము అని ప్రకటన చేయవలసిన అవసరంవుంది. చదువుకొన్న విద్యార్థులు ఎంతోమంది నిరుద్యోగులుగా తయారవుతున్నారు. పోస్టు గ్రాడ్యుయేట్‌కి కాని టీచర్స్ ట్రెయినింగ్ అయిన వారికి గాని ఎప్పటికి ఎంప్లాయిమెంటు యివ్వగలుగుతారు? రాజేశ్వరరావుగారు చెప్పినట్లు ఎక్కడో ఒక లెవల్‌లో జాబ్ రిజర్వేషన్ స్కీము పెడితేతప్ప ఈ నిరుద్యోగ సమస్య తీరదు. 1974-75 లో పాస్ అయిన పోస్టు గ్రాడ్యుయేట్స్ ఉద్యోగాలు లేక రోడ్స్‌మీద తిరుగుతున్నారు. ఈ సమస్యను యిట్లా పెంచడం మంచిది కాదని హెచ్చరిస్తున్నాను. ఈ ఎలిమెంట్స్‌ని ఇట్లా రోడ్స్‌మీద తిరగనిస్తే Idle mans brain is a devil's workshop ఎప్పుడో మన మీదకు తిప్పి కొట్టకమానదు. ఉద్యోగము కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వము మీద వుంది. ఈ అంశాలన్నీ గుర్తుపెట్టుకొని బడ్జెట్‌ను రూపకల్పన చేయాలని కోరుతున్నాను.

శ్రీ సి. నారాయణరెడ్డి (మంథెని) :— అధ్యక్షా, విద్యాశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్‌ని బలపరుస్తూ, వారు చేపట్టిన అభివృద్ధిని, తలపెట్టిన కార్యాలను ప్రశంసిస్తూ మీ ద్వారా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. వెనుకపడిన ప్రాంతాల విషయమై ఎక్కడా నిధులు కేటాయించినట్లు కన్పించడం లేదు. నిజాము ప్రభుత్వానికి సంబంధించిన తెలంగాణా ప్రాంతము ఎంత వెనుకపడిన ప్రాంతము అంటే ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినప్పుడు మొత్తము తెలంగాణా జిల్లాల్లో వున్న హైస్కూల్స్ ఒక్క గుంటూరు జిల్లాలోని హైస్కూల్స్ సంఖ్యతో సమానముగా వుండేవి. వెనుకపడిన ప్రాంతము విషయంలో ఎక్కువ సౌకర్యాలు కల్పించడానికి నిధులు చూపించలేదు. మంథెని నియోజకవర్గములో 13,000 మంది గిరిజనులు వున్నారు వారి విషయంలో ఏ విధమైన సౌకర్యము కల్పించలేదు. స్కూల్ బిల్డింగ్స్ లేనే లేవు. పాత కాలములో ప్రైమరీ స్కూల్ బిల్డింగ్స్ స్కీము అని ఒక ప్రాజెక్టుమ ఏర్పాటు చేశారు. గ్రామ గ్రామానికి స్కూల్ బిల్డింగ్ కట్టే ఏర్పాటు చేసారు. కాని ఈ బడ్జెటులో స్కూల్ బిల్డింగ్స్ కట్టేదానికి ఏమీ ఏర్పాటు చేయలేదు.

స్థానికంగా ఎక్కడికక్కడే కట్టుకోవాలని ఊహించారా? అధిక సంఖ్యలో స్టూడెంట్స్ రాకపోవడానికి అధికస్థితే కారణమని మంత్రిగారే చెప్పారు. ఈ స్కూల్ బిల్డింగ్స్ ఎట్లా కట్టుకోవాలో గమనించాలి. వెనుకపడిన ప్రాంతాలలో గవర్నమెంటు స్థాయిలోనే గ్రామ గ్రామానికి స్కూల్ బిల్డింగ్స్ కట్టించాలి. ఉన్న స్కూల్ బిల్డింగ్స్ కూడ చాల పాతబడిపోయి వున్నాయి. అధిక వర్షాల వల్ల పడిపోతున్నాయి కూడ. ఏ డిపార్టుమెంటుకు పోయి చప్పినా మా పని కాదంటే మా పని కాదని అంటున్నారు. విద్యా బడ్జెటు డిమాండులో దానిని గురించి ఏమీ చూపించలేదు. వెనుకపడిన ప్రాంతాలలో ఎప్పుడో కట్టిన పాత బిల్డింగ్స్ మరమ్మత్తు కోసము నిధులు కేటాయించాలి. ఎన్నో గ్రామాలలో స్కూల్స్ పశువుల కొట్టాలలో పెడుతున్నారు. చాల హీన పరిస్థితులలో స్కూల్స్ నడపబడుతున్నాయి. వాటి వాతావరణము చూస్తూంటే విద్య విస్తరణకు కృషి చేస్తున్నామా అనే బాధ కలుగుతున్నది. ఒక్కొక్క గదిలో 80 మంది పిల్లలు వుంటారు. గోదావరి ఖనిలో వున్న స్కూల్‌లో చాపలు లేవు, పంచులు లేవు, అధిక వర్షాలవల్ల భూమి పదునుగా వుంటుంది. చిన్న పిల్లలు 80 మంది వరకు ఒక్కొక్క గదిలో కూర్చొని బాధ పడుతున్నారు. దీనిని గమనించి మంత్రిగారు తగిన ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ ఆశ్రమ స్కూల్స్. వెనుకటి రోజులలో పింటూ వుండేవారము. ఆవి సాధువులు, సన్యాసులుగా తయారు చేసేటట్లు వుంటాయి. వాటిని చూస్తూంటే బాధగా వుంటుంది. అక్కడ పిల్లలు వుండడానికి తగిన వసతులు లేవు ఇంతవరకటి నుంచి మనవి చేసినప్పటికి ఏమి చర్య తీసుకోనలేదు. ఆ ఆశ్రమ స్కూల్స్ అని పేరు పెట్టి వారిని సన్యాసులుగా పుంచుతారా అనే భయం వుంది. మన పిల్లలకు పబ్లిక్ స్కూల్స్ కావాలంటున్నాం గిరిజనులకు ఆశ్రమ స్కూల్స్ పెట్టి వారిని సన్యాసులుగా వుంచుతున్నాం. వారికి ఏమీ వసతులు లేవు. మా ప్రాంతము వెనుకపడిన ప్రాంతం. అక్కడ పోవడానికి వసతులు లేవు అని అక్కడకు ఎవ్వరూ రావడం లేదు. రాకపోకల సౌకర్యాలు లేని ఆ ప్రాంతాన్ని అట్లా వదలిపెడితే అక్కడి ప్రజలు ఏమి కావాలి? మిడ్ డే మీల్స్‌కి బదులు సాయం కాలము భోజన వసతి కలుగచేస్తే పగటి భాగము పని చేసుకుని రాత్రి పూట వచ్చి పిల్లలు చదువుకొంటారు.

1-20 p. m. హైదరాబాదులో సెంట్రల్ యూనివర్శిటీ వుంది. అది షణ్ముఖ్ర పథకము క్రింద ఏర్పడిన యూనివర్శిటీ. కేంద్ర మంత్రివర్గములో మన రాష్ట్రానికి ఎందుకు ప్రాతినిధ్యము లేదో చెప్పలేను కాని ఇక్కడ ఏర్పడిన సెంట్రల్ యూనివర్శిటీలో ఈ ప్రాంతమువారు ఉన్నత పదవులలో ఒక్కరూ లేరనేది అతిశయోక్తి కాదు.ఇక్కడ విద్యావేత్తలు లేరా? పెద్దగా చదువుకున్నవారు లేరా? ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాను పుట్టించగలిగినటువంటి ప్రాంతము. యూనివర్శిటి అడ్మినిస్ట్రేటివ్ సెటప్‌లో 8 మంది వుంటేరిమందిబయటివారే, ఈ ప్రాంతానికి సంబంధించిన వారు ఎవరులేరూ. అలాగే హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంటు ఏడుగురు వుంటే ఒకరు

తెలుగుకు తప్ప మిగతా ఎరుగురు బయటి వాళ్ళే. తెలుగు లేకపోతే వారు కూడా బయటివాళ్ళే వుండేవారు. ఇది పట్టూస్తత్వం క్రింద మొదలైంది దాని గురించి ఎక్కడ మొదలెట్టుకోవాలో తెలియడం లేదు.

శ్రీ పి. గన్నాబాబు నాయుడు:—అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు 171 కోట్ల బడ్జెటును ఆమోదించవలసిందిగా ప్రతిపాదించారు. చాలా పెద్ద మొత్తం. అయినా సామాన్య ప్రజానీకానికి దీనివల్ల ఎంతవరకు ప్రయోజనము చేకూరుతుందో సందేహంగానే వుంది. ప్రాథమిక విద్య చాలా ప్రాధాన్యమైనటువంటిది. మాస్టర్లు ఎడ్యుకేషను ధనవంతుల పిల్లలు చదువుకు టారు. ప్రాథమిక విద్య విషయములో ఈ బడ్జెటులో చాలా అన్యాయంగా వుందనేది ప్రభుత్వ దృష్టికి వచ్చి వుంటుంది. నూటికి 20 గ్రామాలలో పక్కా బిల్డింగ్స్ లేవు. స్వంత ఖర్చుతో పాఠాలు చేసుకొని వుండవలసిన అవసరమంటున్నది. రామాలయాలలో అరుగుల మీద పశువుల పాకలలో స్కూల్స్ పెట్టడం జరుగుతుంది. వర్షం వచ్చినా, గాలి వచ్చినా స్కూల్ మూయడం జరుగుతుంది. అందుకని తప్పకుండా గ్రామ గ్రామాలలో బిల్డింగ్సు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

పోతే ఎలమంచిలి పంచాయతి సమితిలో పునాదులు వేయబడిన బిల్డింగ్సు అయిదారు వున్నవి. కంటిన్ జెన్సి గ్రాంటు వుంది. దాని నుండి ఖర్చు పెట్ట వచ్చునే అంశు ప్రభుత్వం నుండి వుందని అధికారులు చెబుతున్నారు. మా ఎలమంచిలి నియోజకవర్గములో మా జిల్లా మంత్రిగారు అయిన సోషల్ వెల్ఫేరు మంత్రిగారు ఎంతో అభిమానముతో జంపపాలెం గ్రామములో పునాదులు పడిన స్కూలు భవనానికి ప్రారంభోత్సవము చేశారు రెండు నెలల కిందట. గ్రామస్తులు అలజడి పడి ప్రారంభోత్సవము చేయడముతో బిల్డింగు అగిపోతుందని అందోళన చెంది యీ బిల్డింగు ప్రారంభోత్సవము చేయకుండా చూడాలనే వుద్దేశముతో బి. డి. ఓ గారిని అనుమాయించారు బి.డి.ఓ. నాగభూషణరావు గారిని అక్కడ నుండి ట్రాన్స్‌ఫరు చేయకుండా వుండడానికి బిల్డింగును ఆ పరిస్థితులలోనే ఓపెన్ చేయడానికి మంత్రిగారు నిర్ణయం చేశారంటున్నారు. అర్ధ రాత్రి ఒంటి గంటకు ఆరుగురు పోలీసులను తీసుకొని వచ్చి ప్రజలను భయపెట్టి రంగు కాగితాలు అంటించి పునాదులకు ప్రారంభోత్సవం చేశారు ప్రభుత్వం యిదివరకు యిట్లా చేసిందా ? కొత్తగా ఆర్డర్సు యిచ్చారా ? అది మంచి పని కాదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఆ మంత్రిగారి విషయం మనవి చేస్తాను. 27వ తేదినాడు విశాఖపట్నానికి 40 మైళ్ళ దూరములో జాయింటు కలక్టరు, డి. ఆర్. ఓ. లతో ప్రోగ్రాం చేస్తుంటే విశాఖపట్నములో కాల్పులు జరిగాయని తెలిసి డి.ఆర్.ఓ. వెళ్ళినప్పటికి విశాఖపట్నమును డిగెలిచిన మంత్రిగారు అక్కడకు వెళ్ళి అధికారులతో సంప్రదింపులు ఏమైనా జరిపి చర్యతీసుకున్నారా అంటే మంత్రిగారి పేరు ఎక్కడాలేదు. లోకల్ శాసన సభ్యులపేర్లు వున్నాయి. ఎందుకు పర్యటించడానికి వెళ్ళారు ? ప్రజలంటే గౌరవము లేదా ?

పోతే వి ్యశాఖ మంత్రిగారు 832 సెకండరీ పోస్టులు సాంక్షన్ చేశా మన్నారు. గతంలో ఇంకా చాల పోస్టులు చేయ లసిన అవసరముంది. విశాఖప ్ల ్లా వ ష త్తులో యీ మధ్యన సెలక్షన్స్ జరిగినవి. ఎలాట్ మె ట చూసే ్గ పోస్టులు ఖాళీగా వున్నారు. కారణం ఏమంటే రిజర్వేషను అన్నారు. ఎ ్వ రు వు ్చతారు రిజర్వేషను కింద వున్నవారు రానప్పుడు సెలెక్ట్ అయిన క్యాండిడేట్సుకు ఎందుకు యివ్వరు అని అడుగుతున్నాను. హ ్యుర్సు ఎడ్యుకేషను గురించి చెప్పాలంటే ఎలమంచిలి తాలూకాలో జూనియరు కాలేజీ వుంది. దానిని చుట్టూ లేకుండా డిగ్రీ కాలేజిగా ఎందుకు మార్చకూడదు? ప్రతి తాలూ ్క లో డిగ్రీ కా ్లే జి ఏర్పాటు చేయకపోతే 30, 40 మైళ్లు కాలేజి ఎడ్యుకేషను కోసం విద్యార్థులు వెళ్లలసి వస్తున్నది. ఎకామొడేషను దొరకక బా ్ధపడుతున్నారు. తాలూకా స్థాయిలో డిగ్రీ కాలేజి తప్పకుండా ఏర్పాటు చేయాలి.

1-30 p. m. లైబ్రరీస్ విషయం. అయిదు వేల జనాభాకు ఒకటి చొప్పున లైబ్రరీ ఏర్పాటు చేస్తామన్నారు. ఇదివరకు ఖ్యాన్ వుండినది. దానిని రిలాక్స్ చేసి ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషం. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదములు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోతిన చిన్న (విజయవాడ–పడమర):—అధ్యక్షా, విద్యామంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. కొన్ని సూచనలు చేయలచుకున్నాను. 8,9,10 తరగతుల సైన్సు, సోషల్ లెక్కలు, యీ మూడు తరగతులలో చదవిన దానిని పదియవ తరగతిలో అడిగిన 15 ఏండ్ల వయస్సులో వుండే బాలబాలికలను చాల యిబ్బంది పెడుతున్నారు. రెండు సంచుల పుస్తకాలు మోయడం వారికి శక్తికి మించిన పని అయిపోతున్నది. ఏ సంవత్సరానిది ఆ సంవత్సరము వుండునట్లు ఎందుకు మార్పు చేయకూడదు. ఆ విధంగా చేస్తే యింత భారం వుండదు. చిన్న వయస్సులోనే యింత భారము పెట్టడంవల్ల పదియవ తరగతిలో చాల మంది పాసు గాకుండా పోతున్నారు. అసలు ఒకటవ తరగతి నుండే మంచి పునాది వేయాలి. అంతే తప్ప హాజరుపట్టిక చూచి పాసు చేయడం అనేది సరైనది కాదు. సంవత్సర పరీక్షలు పెట్టాలి. రాష్ట్రములో 1880 ఎలిమెంటరీ స్కూల్స్ ఉన్నాయి తెలంగాణాలో పంచాయతీలు ఆంధ్రలో మున్సిపాలిటిలు చూస్తున్నాయి. ఆంధ్రలో 103 హైస్కూల్సే వుంటే ఎలిమెంటరీ స్కూల్స్‌లో ఉత్తీర్ణులైనవారందరు ఎక్కడ వెళ్లాలి? ఇవి సరిపోవు. ఇంకా ఎక్కువ చేయాలి. విద్య మీద కోటానుకోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. కాని పిల్లలు చదువుకోడానికి వసతులు వుండడం లేదు. ఎలిమెంటరీ స్కూల్స్‌లో బ్లాకు బోర్డు వుండదు. ఆఖరుకు ఎలిమెంటరీ స్కూల్స్ కొరకు యిండ్లను అద్దెకు తీసుకుంటున్నాం తప్ప మనకు స్వంత బిల్డింగ్సు కట్టుకునే శక్తి లేకుండా పోతున్నది. గవర్నమెంటు స్థలాలు కాని మునిసిపాలిటీ స్థలాలు కాని–మీ స్వాధీనంలో ఉన్నటు వంటి స్థలాలకు పర్మిషన్ వ్యక్తులకు లీజుకు ఇస్తున్నారు. సంవత్సరానికి

50 రూపాయలకు లీజుకు ఇస్తున్నారు. మీ స్థలాలలో హైస్కూల్స్ పెట్టడం కాని, ఎలిమెంటరీ స్కూల్స్ కట్టడం జరగడం లేదు. ప్రభుత్వం మారగానే లిక్కర్ షాపులు పెంచుతూ చేస్తున్నారు. బాలకార్మికులు స్కూల్స్‌కు వెళ్లే పరిస్థితులు కల్పించడం లేదు. మన ఎలిమెంటరీ స్కూల్స్‌లో చదువు సరిగా లేకపోవడంతో అమెరికా నుండి వచ్చినటువంటి వారు పెట్టిన స్కూల్స్‌లో ప్రతీవారూ తమ పిల్లలను జాయిన్ చేస్తున్నారు. మన ప్రాథమిక స్కూల్స్‌ను కాకుండా ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌లో జాయిన్ చేస్తున్నారు. వాటిలో జాయిన్‌చేస్తే క్రమశిక్షణ వస్తుందని మన పిల్లలను కూడా ఇంగ్లీషు అక్షరాలు నేర్పుతూనుటు పసిపిల్లలు ప్రయత్నం చేస్తున్నాము. ప్రాథమిక స్కూల్స్‌ను పిల్లలు వెళ్లటకు ఆకర్షణీయమైన పరిస్థితులు కల్పించాలని మనని కోరుతున్నాను. ఈ బడ్జెట్‌లో ఎక్కువ డబ్బు కేటాయించి ఆవిధంగా ఆకర్షణీయంగా ఉండేట్లు చేయాలని మనవి చేస్తున్నాను.

విజయవాడలో ఎస్.ఎస్.ఆర్. అనే కాలేజీ ఉంది. 80 సంవత్సరాల క్రితం దానిని ప్రయివేటు యాజమాన్యం నుంచి తీసుకున్నాము. ఆనాటి నుంచి ఈనాటి వరకు గవర్నమెంటు దాని మీద ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. దానిని ప్రయివేటు వారి దగ్గర తీసుకున్నప్పుడు దాని పరిస్థితి ఎలాగుందో ఇప్పుడూ అలాగే ఉంది. అప్పుడున్నటువంటి తాటాకు పాకలే ఈనాడూ ఉన్నాయి. వర్షం వస్తే కాలేజీ నడపడానికి వీలులేకుండా ఉంది. అక్కడ విద్యార్థులు కూర్చొని చదవడానికి వీలులేకుండా ఉంది. దానిని బాగుచేయించాలని కోరుతున్నాను. అధ్యక్షులవారు ఇది సైము లేదని గంట కొట్టుచుండుట చేత ఈ డిమాండులను బలపరుస్తూ తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. రంగారావు :—మన దేశంయొక్క భవిష్యత్తు, దేశ ప్రజలయొక్క భవిష్యత్తు అంతా విద్యా విధానంమీద ఆధారపడి ఉంది. మాకున్నటువంటి అనుభవాల దృష్ట్యా, ప్రభుత్వం జరుగుతున్నటువంటి విషయాల దృష్ట్యా ఇందులో ఎన్నో విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావలసి ఉంది. మన విద్యాశాఖామాత్యులు ఉదార స్వభావం కలిగి ఏదో మేలు చేయాలనే కోరికలో ఉన్నారు కనుక మా అభిప్రాయాలను కూడా తీసుకోవాలని మనవి చేస్తున్నాను. విద్యకు 170, 200 కోట్ల రూపాయలు ఖర్చు పెడతున్నాము అని కాదు మనం ఖర్చు పెట్టే డబ్బు వివిధంగా ఉపయోగపడుతున్నది. శాస్త్రీయమైన మార్గంలో నడుస్తగలుగుతున్నామా అని ఆలోచించుకోవాలి. ఇప్పుడు జరుగుతున్నటువంటి విధానాన్ని ముందు చెప్పి తరువాత ఏమి చేయాలో మనవి చేస్తాను. ఇప్పుడు విద్యాలయాలు జిల్లా పరిషత్తుల క్రింద, మునిసిపాలిటీల క్రింద, ప్రయివేటు యాజమాన్యాల క్రింద ఉంటున్నాయి. ఇన్ని పాఠశాలలు దేశంలో నడిపే డప్పుడు వీటి స్థితి ఏమిటి? ఐ ఎ ఐ.ఇ.డి. పాస్ అయినవారికి ఎటువంటి సౌకర్యాలు ఉన్నాయో మంత్రిగారు చెప్పాలి. అలాగ చూసినప్పుడు ప్రయివేటు కళాశాల

లో ఉన్నవారికి సక్రమమైన వేతనం అందుతున్నదా? లేకపోతే మీరు ఏమి చేస్తున్నారు? దానికి ప్రభుత్వంవారు అజమాయిషీ చేసే బాధ్యత ఉందా లేదా? ఉదేశ్యంగా మునిసిపాలిటీ స్కూల్సుకు ఇచ్చినా జిలా పరిషత్తు స్కూల్సుకు ఇచ్చినా, గవర్నమెంటు స్కూల్సులో ఇచ్చినా గవర్నమెంటు డబ్బే కనుక ఆ మూడు ఏజన్సీ క్రింద ఉంచకుండా ఒకే ఏజన్సీలో ఉండేటట్లు చూస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మొత్తం స్కూల్సన్నీ అన్నీ జిల్లా పరిషత్తులో కాని మునిసిపాలిటీలో కాని వేరే ఏజన్సీ క్రింద కాని-ఒకే ఏజన్సీగా నడపాలని మనవి చేస్తున్నాను. నాకు ముందు మాట్లాడిన ప్రతి గౌరవసభ్యుడు ప్రాథమిక పాఠశాలల గురించి చెప్పారు. అది ప్రభుత్వానికి తెలుసు. ఇంత కటిలమైన సమస్యను ఎంతోసులభంగా చెబుతున్నా మీరు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు. మీరు కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం కొత్త మార్పు తీసుకొని వస్తున్నాము అని చెప్పడానికేనా గౌరవ సభ్యులు చెబుతున్న విషయాలను ప్రభుత్వం ఎందుకు గమనించడం లేదు, ఎందుకు ఖాతరు చేయడం లేదు? విద్యాశాఖామాత్యులు ఈ విషయాన్ని గమనిస్తారని అనుకొంటున్నాను. ఇంతమంది గౌరవసభ్యులు ప్రాథమిక విద్య గురించి చెప్పినప్పటికీ ఈ బడ్జెటులో దానికి ఏవిధమైన ఇయర్ మార్కు పెట్టలేదు. ఈ దుస్థితిని ఈ విద్యాశాఖామాత్యుల హయములో అయినా తొలగించాలి. మునిసిపాలిటీలలో అనేకరకాలైన మునిసిపాలిటీలున్నాయి. వాటికి ఆదాయం లేదు పాఠశాలలకు ఖర్చు పెట్టే శక్తిసామర్థ్యాలు వాటికి లేవు అందుచేత వారు వాటిని నడుపలేరు. కాబట్టి ఇన్ని ఏజన్సీలు అనవసరమని మనవి చేస్తున్నాను. దానికి సరైన మార్గాన్ని ఏర్పాటు చేయండి. మీరు ముందు పరుగెత్తకుండా తగాదాలకు గురికాకుండా, అసంతృప్తికి గురికాకుండా ఖచ్చితమైన నిర్ణయాలు చేయండి. ఈ రోజున విద్యాలయాలలో ఉన్నటువంటి స్థితి ఏమిటి? ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎటువంటి సామరస్యంలేదు, ఎందువల్ల లేదు? మీరు చేయదలచుకొన్నది ఖచ్చితమైన మార్గాన్ని అనుసరించండి. విద్యాలయాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు సరిగా అందడం లేదని--రెండు సంవత్సరాలైనా అందడం లేదని మనం వింటూనే ఉన్నాము. ఎందుకు అందడం లేదు. ఇది చాల అన్యాయం. మొత్తం దీనిని మేనేజిమెంటువారు తీసివేస్తున్నారు ఆవిధంగా జీతాలు ఇవ్వవప్పుడు ఆ పాఠశాలలను 24 గంటలలో మీరు స్వాధీనం చేసుకోవాలి. దానికి రూల్సు అండ్ రెగ్యులేషన్సు అడ్డం వస్తాయని చెబితే మంచిది కాదు. ఆ సంస్థలను ప్రమేటు మేనేజిమెంటువారు సక్రమంగా నడిపితే వారి దగ్గర ఉండండి. వారు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తగు ఏర్పాట్లు చేయకుండా మా దగ్గరే ఆ సంస్థలను ఉంచుకుంటాము అంటే మనం ఊరుకొనడానికి వీలులేదు ఇంతకు మందు కాలం జరిగిపోయి ఉండవచ్చు. అప్పుడు బ్రిటిష్ గవర్నమెంటులో ఏమైనా జరిగి పోయింది. ఈ వేళ మనం స్వంతంగా మన రాజ్యాన్ని మనం పరిపాలించుకునేప్పుడు ఖచ్చితమైన అభిప్రాయాలతో మనం పరిపాలన చేయక పోయి

1-40 p.m.

నట్లయితే దేశంలో అశాంతి పెరుగుతుంది. అశాంతికి తావు ముప్పు ఇచ్చిన వారము అవుతాము.

(Mr. Deputy Speaker in the Chair)

ఇప్పుడు అన్ ఎయిడెడ్ స్కూల్స్ ఉన్నాయి. బి. ఏ. బి. యిడ్. చదువు కున్నటువంటి వాళ్ళు ఎ క్కడైతే ఈ ఎయిడెడ్ పోస్టులు లేవో అక్కడ 55, 65, 70, 100 రూపాయల జీతాలకు చేయవలసిన కర్మ వాళ్ళకు ఏర్పడ్డది. దానిని తప్పకుండా మార్పించి ఒక నిర్దిష్టమైన విధానాన్ని తీసుకుంటానని అంటున్నాను. మొత్తము మన్నిటిని గవర్నమెంటులోనూ, మున్సిపాలిటీస్‌లోనూ, జిల్లా పరిషత్తులోనూ ఉన్నవాటిని అన్నిటిని ఒకే ఏజన్సీ క్రిందకు తీసుకురావాలి. రెండవది ప్రయివేటు సెక్టారులో ఉన్నటువంటి స్కూల్సు సక్రమమైన మార్గాలలో జీతాలు ఇచ్చేట్లు చేయాలని. జీతాలు ఇవ్వని వారు ఉన్నట్లయితే వాటిని వెంటనే గవర్నమెంటు స్వాధీన పరచుకోవాలని మనవి చేస్తున్నాను కాలేజీల సమస్య వచ్చినప్పుడు, ఆ సమస్య చాలా జటిలముగా ఉంది. ఒక కమిటీని వేసి దానికి సరళమైన మార్గాన్ని సూచించడానికి మీరు ఏర్పాటు చేస్తారని ఆశిస్తూ నేను శలవు తీసుకుంటున్నాను.

Announcement

re: Extension of time for withdrawal of nominations.

Mr. Deputy Speaker :—I have received representations from the Leader of the Opposition as well as from the Minister for Legislative Affairs requesting for extension of time for withdrawal of nominations upto 1-30 p. m on 1-9-1978. I hope there will be no objection for this.

Annual Financial Statement (Budget) for 1978-79

Voting of Demands for grants.

శ్రీ అంబాల రాజారామ్ (బుగ్గారం) :—అధ్యక్షా, ఈవేళ నాకు ఈ ఆఖరి సమయంలో కొంత సైము ఇస్తున్నారు, ఇప్పటికి 5 గురు శాసన సభ్యులను తయారు చేసి ఇందులోకి పంపించి 6వ సారిగా మేము ఇందులోకి వస్తే ఆరు మాసాలు అవుతుంది, 5 నిమిషాలు మాట్లాడడానికి అయినా సోచుకోలేక పోతున్నాము. బడ్జెట్ పై సాధారణ చర్చలలో పాల్గొనాలని వారము రోజులు మినిష్టరుగారితో అధ్యక్షులు గారితో పైరవీ చేసి చేసి తుదకు 24న వాకౌట్ చేసి కూడా మళ్ళీ డిమాండ్సుమీద మాట్లాడమంటే మళ్ళీ కరువుగా రెండు రోజుల నుంచి కూర్చుంటే తీరా సమయానికి ఒక 5 నిమిషాలు ఇస్తారో నిమిషంలోనే ఆపమంటారో. అయినా మాట్లాడ వలసిన విషయాలు ఉన్నవి. ముఖ్యంగా నేను ఏదో నియోజక వర్గానికి సంబంధించినట్లు కాకుండా రెండే మాటలు

స్కూల్స్ మీద మాట్లాటదలచుకున్నాను. దయచేసి రెండు నిమిషాలు ఎక్కువ అయినా మన్నించమని పార్థిస్తున్నాను.

ఈ పార్థివిక నిధ్య ఆదర్శ పాఠశాల లు మా ప్రభుత్వము చాల కృషి చేస్తున్నది అంటూ చెప్పుచున్నాము, పింటున్నాము. ఆర్థిక మంత్రిగారు ఆ పేజీనతో ప్రవేశ పెట్టిన దీనిని బలపరుస్తూ అయినా అందులో కొంచెం మార్పు చేయాలి అని , ఇది అన్ని ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన దాని కంటే భాగానే ఉంది. కాని హరిజన, గిరిజన బలహీన వర్గీయులకు అనుకూలంగా మాత్రం పూర్తిగా లేదని మనవి చేస్తున్నాను. వాళ్ళను 30 సంవత్సరాల నుంచి బాగుచేయాలని విద్యలో మార్పులు తేవాలని ఏ ప్రభుత్వమైనా అంటూ ఉందిగాని ఏ ప్రభుత్వమైనా సంపూర్ణంగా పూనుకొని మార్పు తెచ్చిందా అని అనుమానం కలుగుతూ ఉంది ఏదో కొద్దిగా ఇవ్వడం కొంతమంది చేర్చుకోవడం, కొందరికి స్కాలర్ షిప్స్ ఇవ్వడం నెలకు 20, 10 రూపాయలు ఇవ్వడం, 100 రూపాయలు ఇవ్వడం, 5 రూపాయలు ఇవ్వడం అంతెగాని హరిజనులు బాగుపడాలి, గిరిజనులు బాగుపడాలి పెనుకపడ్డ వారు బాగుపడాలి అని కాంక్రీటుగా తీసుకున్న విషయం గోచరించడం లేదు. 30 సంవత్సరాలు అయి దిగాబట్టి మరి వాళ్ళందరిని తాలుకా స్థాయిలోనో, బ్లాకు స్థాయిలోనో ఒక ఆలయం కట్టించి ఈ హరిజనులు గిరిజనులు అందరిని 6 సంవత్సరాల వయస్సు వచ్చిన వారిని తీసుకొనిపోయి అందులో ఉంచి 16 సంవత్సరాలు వచ్చే వరకు చదివించి వాళ్ళను వృత్తి విద్యతో విద్యావంతులుగా చేసే పంతులుగా తయారు చేస్తే ఇంకా ఎంతకాలం హరిజన గిరిజన సమస్య ఉంటుంది ? ఈ విధంగా 2 రూపాయలు, 5 రూపాయలు వాళ్ళకు కుక్కకు చొక్క వేసినటువంటి పరిస్థితిలో పెడుతూ ఆశలు కల్పిస్తూ ఇంక ఎంతకాలం వాళ్ళను ఆ స్థితిలో ఉంచుతాము? ఇంకా ఎంతకాలం ఈ రిజర్వుడు కాన్స్టిట్యూయన్సీలో ఉండి ఇంకా ఇతరులకు బాధ కలిగిస్తాము? వాళ్ళను బాగుచేయాలని ఎసెంబ్లి రిజర్వుడు కాన్స్టిట్యూయన్సీ చేసి అక్కడ ఇతరులు నిలవబడకుండా చేసినా వాళ్ళు బాగుపడడం లేదు. అంటే మరి ఎట్లా బాగుపడతారు ? వాళ్లని 10 ఏళ్ళు 16 ఏళ్ళ వరకు ఏమో చేస్తాము. ఈ 170 కోట్లు కాదు ఇంకో వంద పెట్టండి. ఈవేళ బ్లాకు మార్కెటులో ఉన్నటువంటి డబ్బు అప్పులు ఇస్తున్నారు. ఒక గంటలోపల మనకు నూరు కోట్లు దొరుకుతాయి. బ్రతికితే వారి అప్పు తీరుస్తాము కాని మీరు వాళ్లందరిని ఒక విద్యాలయంలో చేర్చి వాళ్ళందరికి నిజంగా 16 ఏళ్ళు వచ్చేదాకా భోజన యుక్తంగా ఒక గురుకులంలాగా ఒక ఆదర్శవిద్యాలయం అంటూ అక్కడ ఏ కులం అని పెట్టకుండ అక్కడ చేరినవారు అందరికికూడా చేయాలని ప్రభుత్వానికి విద్యాశాఖ మంత్రిగారికి సునవి చేస్తున్నాను. ఇప్పటికి ఒక్క ఊరిలో ఆదర్శ పాఠశాల పెట్టారు. కొన్ని గ్రామాలు మేము చూశాము. అక్కడ పందులు గుడిశలు ఉన్నాయి. నీళ్ళు కారతాయి. అవా ఆదర్శ పాఠశాలలు? ఎక్కడ పెడతారు ఆదర్శ పాఠశాలలు ? ఒక అడవి నరకండి. బంజరు భూములు తీసుకొండి. ఒక్క వంద ఎకరాలు తీసు

కోండి, బ్లాకు స్థాయిలోనో తాలూకా స్థాయిలోనో పెట్టి అం డ మాత్రం వారందరిని చేర్చిచేస్తే ఇంకో 10 ఏళ్ళు అయి బాగుపడాని కి అవకాశం ఉంటుంది గాని ఈ విధంగా మాత్రం అవకాశంలేదు మాననీయ సభ్యుల గురించి కూడా కొంత ఆవేదనగా మాట్లాడాలని అనుకుంటున్నాను. మా హరిజన సభ్యులు గిరిజన సభ్యులు కూడా వాళ్ళు ఎంతకాలం ఈ అస్పృశ్యత ఈ గిరిజనత్వం ఉంటుంది.ఎన్నడు పోవాలి అని అధుర్దా పడుతున్నారా లేదా లేక రిజర్వేషన్ ఉంటేనే మేము సభ్యులము అవుతాము మంత్రులము అవుతాము అనుకుంటున్నారో నాకు అర్థం కావడంలేదు. ఎంతకాలం ఈ అస్పృశ్యత ఉంటుంది ఎంతకాలం ఈ హరిజన గిరిజన సమస్య ఉంటుంది? ఎంతకాలం ఆంక్షలు పెడుతూ ఉండడం చూస్తాము. ఇంకో పది సంవత్సరాలలో పరిష్కారం చేస్తాము అనేటట్లుగా ఒక్కసారి కొన్ని వందల కోట్లు పోయినా గాని ఈ సమస్యను పరిష్కారం చేస్తాము అనే గట్టి పునాది మీద ఇంకో వందకోట్లు పోయినా సరే మనం తాలూకా స్థాయిలోనో బ్లాకు స్థాయిలోనో ఒకటో ఆలయం పెట్టి భోజనసదుపాయంతో బట్టల సదుపాయంతో ఒక గురుకులంగా వాళ్ళను అక్కడ పోషించి 10 ఏళ్ళకు 16 ఏళ్ళకు అక్కడి వాళ్ళని బాగుచేస్తామని దీక్ష వహిస్తామని చెప్పాలని ఏమించాలని పార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ. — అధ్యక్షా, ఈ పద్దు చాలా ప్రధానమైనది. చాలామంది పెద్దలు ఆ పక్షము ఈ పక్షము అనేది లేకుండా చాలా ప్రధానమైన సూచనలు చేశారు. అయితే విద్యామంత్రిగారు ఎంతో ఉత్సాహము ఉన్నప్పటికి సాంప్రదాయమైన పద్ధతిలోనే ఈ బడ్జెటులో తమ డిమాండును మనముందు ఉంచారు మన విద్యావిధానానికి ఒక దారితెన్ను లక్ష్యము లనేటువంటి రూపు రేఖలు పెర్చిదిద్దుకోలేక పోతున్నాము ఇంతకు ముందు మిత్రులు చెప్పారు. మన విద్యా వ్యవస్థ ఒకరకంగా అలజడికి అందోళనకి గురిఅవుతున్నటువంటి ఒక రకంగా మాత్రం ఈనాటికి ఉన్నది. దానికి ప్రధానమైన, మూలమైన కారణాలు ఏమిటి? ఏ ప్రాథమికమైన మార్పులను ఈ వ్యవస్థలో ప్రవేశపెట్టాలి మనం తీసుకురావాలి అనేటటువంటిది ఏమైనా తెస్తామేమో అని చెప్పి వారి ఉత్సాహాన్ని వారి యొక్క పట్టుదలని చూసి ఆశించాము. అనేక విషయాలలో రెస్పాండు అవుతున్నప్పుడు ఈ ప్రాథమికమైన విషయాలలో కూడా ఆలోచిస్తారేమో, కాని మార్పులను సూచిస్తారేమో అని చూశాము. కాని అలాంటి మార్పులు ప్రధానమైనవి ఏమీ లేవు. ఇంతకు ముందు మిత్రులు చెప్పారు ముఖ్యంగా ప్రాథమిక విద్యకు ప్రాముఖ్యం ఇవ్వాలి అని. ప్రాథమిక విద్యలో డ్రాప్ అవుట్స్ మనం చూస్తున్నాము. ఇంతకు ముందు మిత్రుడు ఆవేదనతో చెప్పాడు. తన ఆవేదనని బాధను వ్యక్తం చేశాడు. నూటికి 60 మంది 1వ తరగతిలో చేరి 5వ తరగతిలోకి వచ్చేప్పటికి డ్రాప్ అవుట్ అవుతున్నారు. ఎక్కడ? వెనుకబడిన, హరిజన గిరిజన, వేద ప్రజలు ఎవరైతే ఉన్నారో అక్కడ వారి బిడ్డలు చదువు లేక, తిండి తిప్పలు లేక అవకాశం లేక పాలేరుగవో మరొకటిగనో తన భృతి

కోసం తన బ్రతుకు కోసం 10 సంవత్సరాలు రాగానే బయలుదేరి వెళ్ళవలసి వస్తున్నది అందువల్ల ఈ ప్రాథమిక దశలోనే మన విద్యా వ్యవస్థలో మార్పుకి మొదటి మెట్టు ఇప్పుడు ప్రారంభం కావాలి. మన విద్యా రంగంలో ప్రధానమైన మెట్టాన్ని ఇక్కడ కేటాయించాలి. మనం 70 కోట్లు కేటాయించామని వారు చెప్పవచ్చు అది కాదు సమస్య ఆదర్శంగా, ధైర్యంగా రాజ్యాంగంలో ఇచ్చినదానిని కూడా మనం అమలు జరపలేకుండా ఉన్నాము. ఎన్నాళ్ళకు అమలు జరుపుతాము అని ఈనాడు నేను అడుగుతున్న ప్రశ్న ఇందుకు అవసరమైన నిధులను మనం కేటాయించాలి. ఇందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలి. వెనుకబడిన, పేదవాళ్ళకు చదువుకొనడానికి కనీసం ఈ ప్రాథమిక విద్య వరకు అయినా చదువుకోడానికి అవసరమైన నిధులను సమకూర్చి వాళ్ళను సంపూర్ణంగా చదువుకునేటట్లు చేయాలి. ప్రాథమిక విద్యాలయాలు నిజంగా పశువుల శాలల్లాగ చాల అధ్వాన్నంగా ఉన్నాయి ఈనాడు 50 మంది 60
1-50 p m- మంది విద్యార్థులకు ఒకడే పంతులు ఉంటున్నాడు. అనేక స్కూల్స్‌లో అట్లాగే ఉంది. రాష్ట్రంలోని అనేక స్కూల్సులో ఇదే పరిస్థితి ఉంది. అప్పర్ ప్రైమరీ స్కూల్సులో కూడా సబ్జక్ట్సు టీచ్ చేయడానికి ఉపాధ్యాయులు లేరు. తెలుగు బోధించడానికి, హిందీ బోధించడానికి గ్రేడు 2 పండిట్సును పెట్టాలని ఉంది. కానీ అవి వేకెంటుగానే ఉంటున్నాయి. విద్యా వ్యవస్థలో మౌలికమైన మార్పులు చేయడానికి ప్రయత్నించండి పెద్దలతో ప్రతిపక్ష నాయకులతో, విద్యావేత్తలతో ఒ సమావేశం జరిపి చర్చించండి. ఇప్పటి అటానమస్ అనే పేరుతో నిశ్వవిద్యాలయాలలో వారి ఆటలు సాగుతున్నాయి. మనం జోక్యం చేసుకోవాలని నా ఉద్దేశ్యం కాదు. అయితే అక్కడ వారి ఇష్టం వచ్చినట్లు వారి ఆటలు సాగిస్తుంటే ఎట్లా ? నాగార్జున విశ్వవిద్యాలయం ఉంది. అది ప్రాథమిక దశలో ఉంది. అది అభివృద్ధి అవ్వాలని, అది ఆ ప్రాంతాలన్నిటిని తీర్చిదిద్దాలని, కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలని ఆశించాము. అక్కడి మేనేజిమెంటు గాని, రిజిస్ట్రారు గాని, ఇంకా పెద్దలు గాని, ఎవరినో ఎట్లానో పిసుకువచ్చి, దొడ్డిదారిని ప్రవేశించి విశ్వవిద్యాలయం అధిపతిగా అక్కడ చెలామణీ అవుతున్నాడు. అక్కడ కోటి రూపాయలతో భవనాలు నిర్మించడానికి వూనకుంటే, ఇప్పటికి 22 లక్షలతో నిర్మించిన భవనాలు చూస్తే చాలా అధ్వాన్నమైన స్థితిలో ఉన్నాయి. ఒకటిన్నర అడుగుల బేస్ మెంటు కంటే తక్కువ ఉంది. ప్లాస్టరింగ్, ఫ్లోరింగ్ చూస్తే అది యూనివర్సిటీ భవనం అని చెప్పుకోడానికి కూడా సిగ్గుగా ఉంది. భవనాల నిర్మాణంలో ఎంతో దుబారా ఉంది. టెండర్లు లేవు, కాంట్రాక్ట్సు లేవు. వారి ఇష్టం వచ్చిన పద్ధతిలో వారు వ్యవహారం జరుపుతుంటే, మనం కోటి రూపాయలు 8 పాయింటు ఫార్ములా క్రింద, 80 లక్షలు మన నిధుల నుంచి ఇచ్చి, ఈ విషయంలో దుబారా జరుగుతుంటే అటానమస్ అని చెప్పి శాసన సభలో గాని, బాధ్యత గలిగిన మంత్రి గానీ ఊరుకోవడం ఎంతవరకు భావ్యం ? పరీక్షలు నిర్వహించడంలో ఎన్ని అక్రమాలు ఉన్నాయో, ఎంత అధ్వాన్న పరిస్థితి ఉందో తమకు తెలుసు. అనేక పేపర్లు

తీసుకోవటం అయ్యాయి. విద్యార్థులకు ఇచ్చిన మార్కుల కేటిలేషన్ చూస్తే వారికి ఇచ్చిన మార్కులు వేరుగా ఉన్నాయి. పరీక్షలో తప్పారు అన్నవారు పాసయి అయినటువంటి సంఘటనలు ఉన్నాయి. నియామకాలలో ఎన్నో అక్రమాలు, అన్యాయాలు జరుగుతున్నాయి. బాలపరమేశ్వరరావుగారు ఉన్నారు. ఆలాగే ఫిజిక్సులజీకి వారు ప్రకటించిన అర్హతలు లేకపోయినా ఒక వ్యక్తిని అపాయింటు చేశారు. అర్హతలు ఉన్నవారిని, ఎక్కడ స్థానికంగా ఉన్నవారిని, 18 సంవత్సరాలుగా పనిచేస్తూ పోస్టుగ్రేడ్యుయేషన్‌కు కూడా టీచ్ చేస్తున్నవారిని పదిలిపెట్టి చేసినారు. ఇర్రెగ్యులర్ అపాయింటుమెంట్సు, ఇర్రెగ్యులర్ సెలక్షన్సు. మిస్ అప్రాప్రియేషన్ ఆఫ్ బిల్డింగు ఫండ్సు, పరీక్షల నిర్వహణలో అధ్వాన్న పరిస్థితి ఉంది. ఇన్ని మేనేజిమెంట్సు ఎందుకు ఒకే ఏజన్సీ పెట్టండని చాలామంది మిత్రులు చెప్పారు. కొఠారి కమిషన్ కూడా మొత్తం ఎడ్యుకేషన్ అంతా ఒకే మేనేజిమెంటు క్రింద నిర్వహించమని చెప్పింది. అలా లేకపోవడంవల్లనే ఈ రోజు కాలేజిలలో జరుగుతున్న దురాగతాలు, దురంతాలు ఇన్నన్ని కాదు. తెల్లాకుల జూలయ్య కాలేజిలని ఒక పెద్ద కాలేజి ఉంది. పెద్ద చాతలుగా చెప్పుకుంటారు. కానీ ఈనాడు 15 లక్షల రూపాయలు ఆ ఉపాధ్యాయులకు ఇవ్వవలసింది అనేక రూపాలలో కొట్టేశారు. హరిజన విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన స్కాలర్‌షిప్పు ఒకే సంవత్సరం 90 వేల రూపాయలు ఆ విద్యార్థులకు దక్కకుండా చేశారు. వరసగా చూస్తే 80 లక్షల రూపాయలు హరిజన విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్‌షిప్పు డబ్బు వారికి దక్కకుండా మేనేజిమెంటు వ్యవహరించింది. ఇది ప్రభుత్వ స్థాయిలో ఉన్న డెప్యూటీ డైరక్టరు ఎంక్వయిరీ చేసి రిపోర్టు ఇచ్చారు. ఈ విషయాలన్నీ వాస్తవాలేనని కలెక్టరు చేసిన విచారణలోను ఇతర సందర్భాలలోను బయట పడింది. ఈనాడు ప్రభుత్వం దానిని రెక్టిఫై చేయాలని కోరుతున్నాను. తప్పు చేసిన వారిని శిక్షించవలసిన అవసరం ఉంది. మా ఈ ఆవేదనను ప్రభుత్వం గుర్తించి ఆ మేనేజిమెంటుకు గ్రాంటు ఇవ్వడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. అమ్మిరెడ్డి (అనంతపురం) :—అధ్యక్షా, విద్యామంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును ఆమోదించే సందర్భంలో మా ప్రాంతానికి సంబంధించిన కొన్ని సాధకబాధకాలు మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రస్తుతం ప్రభుత్వం నిర్బంధ విద్యావిధానమని, వయోజన విద్యావిధానమని ప్రవేశపెడుతున్నది. చదువుకునేందుకు వచ్చేవారికి ఎకామిడేషన్ ఉందా లేదా, టీచర్సు పరిపోతున్నారా లేదా అన్న విషయం ముందుగా ఆలోచించాలి. ఎందుకుంటే టీచరుకు 60 మంది విద్యార్థులు ఉండాలని పెట్టారు. వానియోజక వర్గంలో ఒక్కొక్క టీచరుకు 80 మంది విద్యార్థులు కూడా ఉన్నారు. వారందరిని ఒక టీచరు కూర్చోపెట్టడానికే సరిపోతుంది గానీ చదువు చెప్పడానికి ఏమాత్రం అవకాశం ఉండదు. చోటు లేక అరుగుల మీద చెట్ల క్రింద కూర్చుని చదువు

కోవలసి వస్తున్నది. ఎవసాలు ఉన్నా కూడా వాటిలో ఎకామిడేషన్ సరిపోవడంలేదు. ముఖ్యంగా ఎలిమెంటరీ విద్యావిధానంలో టీచర్సును పెంచడం ద్వారా ఎక్కువ స్కూల్సు ఏర్పాటుచేయడానికి ప్రయత్నించాలని మంత్రిగారిని కోరుతున్నాను. హైస్కూల్సులో ఇదివరకు 12 వ తరగతి ఉండేది. ఆ క్లాసు పూర్తి అయే ప్పటికి వారికి 16, 17 సంవత్సరాల వయస్సు వచ్చేది. దూర ప్రాంతాలకు పంపించి చదివించడానికి తల్లిదండ్రులకు ధైర్యంగా ఉండేది. కానీ ఈ 10 వ తరగతి 15 సంవత్సరాలకే రావడంతో వీరందరిని దూరం పంపించడానికి ఇష్టపడక వారి చదువులు మధ్యలోనే మానిపించెయ్యడం జరుగుతున్నది. కాబట్టి ఇంటర్ మీడియట్ కోర్సులు ప్రతి నియోజక వర్గంలో ప్రభుత్వం ఒక జూనియర్ కాలేజి పెట్టి నిర్వహించి ఎక్కువ మంది విద్యార్థులు చదువుకోడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. పాలిటెక్నిక్కులలో ఐ.టి.ఐ. లలో సీట్లకు డిమాండు చాలా ఎక్కువగా ఉంది. వాటిలో సీట్ల సంఖ్య పెంచాలని కోరుతున్నాను. వాటిలో పనిచేస్తున్న డిప్లోమాహోల్డర్సు అయిన డిమానుస్ట్రేటర్సు 10, 12 సంవత్సరాలుగా పనిచేస్తున్నా ప్రమోషన్సు ఇవ్వడంలేదు కనుక ఈ డిప్లోమా హోల్డర్సుకు కూడా ప్రమోషన్సు ఇవ్వడంభావ్యంగా ఉంటుంది. స్పోర్ట్సు విషయానికి వస్తే ఆరోగ్యమే మహాభాగ్యం అని చెబుతారు. స్పోర్ట్సుకు వెళ్లే విద్యార్థులు చాలా ఎక్కువగా ఉంటున్నారు కాబట్టి స్పోర్ట్సును కూడా విద్యా విధానములో ఒక భాగంగా చేసి ప్రతివారు విద్యతోబాటు ఆరోగ్యం కూడా కాపాడుకునేందుకు దోహదం చేయాలి. స్పోర్ట్సుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. రిజర్వేషన్సు విషయములో ఇంజనీరింగు, మెడికల్ విషయములో ఏ రకమైన రిజర్వేషన్సు లేకుండా మెరిట్ మీదనే సీట్లు ఇవ్వాలి. ఎందుకంటే కొన్ని చోట్ల 20 వేలు 25 వేలు డోనేషన్సు కట్టి మెడికల్‌లోను, ఇంజనీరింగులోను సీట్లు సంపాదిస్తున్నారు. మెరిట్ లేని వారికికూడా కొన్ని సందర్భాలలో సీట్లు ఇవ్వడం జరుగుతుంది. ఇంజనీరింగు అంటే సాంకేతిక లోపం ఉంటే అలమూరు బిల్డింగ్ 4 సంవత్సరాలకే రిపేర్సుకు వచ్చింది. కాటన్ కట్టిన బిల్డింగ్ ఇప్పటికి ఇంకా గట్టిగానే ఉంది. సాంకేతిక లోపంవల్లనే అనుకోవాలి. మెడికల్ విషయం అంటే ప్రజల ప్రాణంతో పని కాబట్టి ఈ రెండిటిలో రిజర్వేషన్సు లేకుండా మెరిట్ మీదనే సీట్లు ఇవ్వాలని కోరుతున్నాను. కావాలంటే వేద విద్యార్థులకు హాస్టల్సు సౌకర్యం కానీ, ఫ్రీ దుస్తులు గానీ, ఫ్రీగా పుస్తకాలు గానీ ఇస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

శ్రీ ఎస్ విజయరామరాజు (నాగూరు) :—అధ్యక్షా ఒక సామెత ఉంది. నోరు ఉన్నవాడిదే ఊరు అని అలాగే ఇప్పుడు సభలో హరిజనులకన్నా దుర్బలమైన వర్గానికి చెందిన గిరిజనులకు నేను ప్రాతినిధ్యం వహిస్తున్నాను. మా దురదృష్టం ఏమోగాని మొన్న బడ్జెటులో కూడా నాకు మాట్లాడటానికి అవకాశం దొరకలేదు. ఈ రోజు కూడా నాకు అవకాశం అఖరి సారిగా ఇచ్చారు. ప్రాథమిక దశలో బడిలో చేరే పిల్లల సంఖ్య హరిజనులలో గిరిజనులలో పెద్ద ప్రోత్సా

వాకరంగా లేక పోవడానికి కారణం ఎమంటే వారి తల్లి దండ్రులకు ఈ విద్య మీద ఉన్న తేలిక అభిప్రాయమే వారికి విద్య మీద సరైన అభిప్రాయం లేదు. గ్రామీణ ప్రాంతాలకు పోయి పిల్లలను బడికి ఎందుకు పంపించడం లేదు అని అడిగితే వాళ్ళ సమాధానం ఏమంటే—మేము మా పిల్లలను బడికి పంపించి వాళ్లు చదువుకొన్న తరువాత వాళ్లు ఊళ్లు ఏలాలా? రాజ్యాలు ఏలాలా అని అడుగుతున్నారు. వాళ్లకు మనం విద్య వల్ల లిగే లాభాల గురించి ఆ ప్రాంతాలలో మొబైల్ థియేటర్ల ద్వారా, ఎడ్యుకేషనల్ డాక్యుమెంటరీ ఫిల్మ్స్ ని ఏర్పాటు చేసి వాళ్ళకు చూపించి వాళ్ళకు విద్య వల్ల వచ్చే ప్రయోజనాలు వివరంగా చెప్పాలి. ఈ ప్రాథమిక విద్యా పాఠశాలలోనే విద్యార్థుల సగటు సంఖ్య పెంచాలంటే కుల మతాలతో సంబంధము లేకుండా, ఏ నీచ ప్రాథమిక వృత్తికులమైనా, ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లలకు ఉచితంగా పుస్తకాలు పలకలు, స్కాలరుషిప్స్ అందరి పిల్లలకు ఇచ్చి వారు చదువుకొనేదానికి అవకాశం కల్పించాలి. మధ్యాహ్నం భోజన కార్యక్రమం ఏ పాఠశాలలోనూ కూడా అమలు జరగడం లేదు. ఈ కార్యక్రమం ప్రతి పాఠశాలలోను అమలు జరిగేటట్లుగా చూడాలి. చాలా గ్రామాలలో పాఠశాలలకు అసలు స్వంత భవనాలు లేవు దీని వల్ల అసలు విద్య సాఫీగా సక్రమంగా సాగడం లేదు. అసలు విద్య సాఫీగా, సక్రమంగా జరగాలంటే ఖచ్చితంగా స్వంత భవనాలు పాఠశాలలకు ఉండి తీరాలి. ఒకే టీచర్ ఉన్న పాఠశాలలు బోగస్ పాఠశాలలుగామారే ప్రమాదం వుంది, అందుచేత ఈ గ్రామీణ ప్రాంతాలలో ఒకే టీచర్ పాఠశాలలను గ్యారంటీ టీచర్స్ ఉండే పాఠశాలలుగా కన్వర్టు చేయాలి ఒకే టీచర్ ఉండడం వల్ల ఆటీచర్ అయిదు క్లాసులకు పాఠాలే చెబుతాడా లేక పిల్లలకు క్రమశిక్షణలో ఉంచడానికే సతమతమవుతాడా, దీనివల్ల పాఠాలు చెప్పడంలో కాలము వృధా అవుతోంది. ఏ విధమైన ప్రయోజనం ఉండడం లేదు. అందుచేత ఒకే టీచర్ ఉన్న పాఠశాలల్లో తప్పకుండా మనము ఇద్దరు టీచర్సుని నియమించాలి. లేకపోతే టీచర్స్ తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని కోదండ గౌరవ సభ్యులు చెప్పారు. అది వాస్తవం కాదు. ఎక్కడో ఎవరో ఒక టీచర్ అలాగ తన విధులు సక్రమంగా నిర్వర్తించలేదంటే దానిని జనరలైజ్ చేసి చెప్పడం పొరపాటని నేను మనవి చేస్తున్నాను. అన్నిటికంటే ముఖ్యమైన పాయింటు చెపుతున్నాను. ఈ విద్యా శాఖను పంచాయతీ సమితుల అజమాయిషీలో పెట్టడం జరిగింది. ఆలా పెట్టడం వల్ల విద్యాశాఖలో కలుషితమైన రాజకీయాలు ప్రవేశించి ఈ పవిత్రమైన విద్యాలయాలు కలుషితమవుతున్నాయి. రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం టీచర్స్‌ను తమయొక్క సమిధులుగా వాడుకుంటున్నారు. అందుచేత ఈ విద్యా శాఖను పంచాయతీ సమితుల అజమాయిషి నుండి తప్పించి దీనికి స్వయం ప్రతిపత్తినికల్గిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను

Sri B. Venkatram Reddy :—If necessary, we can have it at 4-30 p m to-day because I am afraid at the end, I may not be given time to reply.

Sri M. Venkaiah Naidu :—Within 10 minutes, how can I wind I' is Education Demand.

డిప్యూటీ స్పీకరు :—మంత్రిగారు న్యాయము చేయాలంటే సమయము ఎక్కువ కావాలి అంటున్నారు.

2-05 p m

శ్రీ జి. సైదయ్య :—అధ్యక్షా, మేము పేదవారము. దీనిమీద చూస్తూడేందుకు మాకు కూడా అవకాశం ఇవ్వాలి.

Mr. Deputy Speaker :—The House is adjourned to meet again at 4-30 p m to day.

The House then adjourned to meet again at 4-30 p m on 29—8—1978)

(The House reassembled at 4-30 p.m.)

(Mr. Deputy Speaker in the Chair)

ANNOUNCEMENT :

re : Extension of time for withdrawal of nomination to the Financial Committee.

Mr. Deputy Speaker :—There is an aunouncement. I have said in the morning that the time for the withdrawal of nomination for the three Financial Committees is up to 1.30 p.m. on 1st September.

In that connection, I add; if necessary the Poll for the three Financial Committees will be conducted between 10 a.m. and 1-30 p.m. on Monday the 11th September 1978 in the Committee Room of the Assembly Buildings.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1978–79 VOTING OF DEMAND FOR GRANTS

శ్రీ ఎమ్. వంకయ్యనాయుడు:—అధ్యక్షా, ఈనాడు మన విద్యాశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండ్స్ మీద మాట్లాడే సందర్భంలో నేను ఒక విషయం ముఖ్యంగా విద్యామంత్రిగారి దృష్టికి తీసుకురావలిచాను. స్వతంత్ర్యం వచ్చి 30 సంవత్సరాలు దాటిపోయిన తరువాత మన విద్యావిధానానికి ఒక మార్గదర్శకత్వం, ఒక విజన్, ఒక ప్రాపర్ థింకింగ్ ఉండి రాష్ట్రాన్ని, దేశాన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెడుతున్నాము? ఏ విధంగా మన భవిష్యత్ పౌరులను తయారు చేసుకుంటున్నాము అనే విజన్ మాత్రం—It is lacking in the budget proposals on education. ఎడ్యుకేషన్ పాలసీ కూడా క్లియర్ కట్ గా అర్థం కావడం లేదు విద్యామంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండ్స్ డిటేయిల్డ్ గా చూసినప్పుడు ప్రాపర్ డైరెక్షన్ ఉన్నదా? యింకా ఒక విజన్‌తో చేశారా

లేదా అని అనిపిస్తుంది. స్వాతంత్రం వచ్చిన తరువాత ప్రైమరీ ఎడ్యుకేషన్ వరకు ప్రీ అండ్ కంపల్సరీ ఎడ్యుకేషన్ అందరికీ ఉండాలని రాజ్యాంగం ఉద్దేశించిన కాని 30 సంవత్సరాలు గడిచినప్పటికి ఈనాటి వరకు కూడా మొదటి స్థానంలో చదువుకోవలసిన విద్యార్థులు ఎవరైతే ఉన్నారో వారి సంఖ్య చెప్పుకోదగినంతగా పెరగలేదు మనం ఆశించిన ఫలితాలు రాలేదు. ఆర్థిక శాఖామంత్రి గారు తమ ·We have invested large sums of money for creating facilities for education as a result of which there has been phenomenal growth of primary and secondary schools అని చెప్పారు వారి యొక్క ఎకనామిక్ ఉపన్యాసానికి, స్కూల్స్, పిల్లలు పెరిగిన లెక్కలు చూస్తే రెండింటికి పొంతన వ్యత్యాసం వున్నది. There is only a marginal growth. మార్జినల్ అంటే చెప్పారు గాని ఆర్థికశాఖామాత్యులు ఆచరణలో అది సాధ్యం కాలేదని చెప్తున్నాను 1972-73 సంవత్సరంలో ప్రైమరీ స్కూల్స్ సంఖ్య 37,729 టీచర్స్ సంఖ్య 79 067. 1972-73లో నంబర్ ఆఫ్ చిల్డ్రన్ ఎన్రోల్డ్ 31,22,000. 1976-77లో ప్రైమరీ స్కూల్స్ సంఖ్య 37,729 72-73లో 32,772 అయితే 76 77లో 37,729. ఎన్ని పెరిగినాయి? 1000 స్కూల్స్ పెరిగినాయి. 1000 స్కూల్స్ పెరిగితే ఫినామినల్ గ్రోత్ ఉన్నదని చెపుతున్నారు అలాగే విద్యార్థుల సంఖ్య కూడ 31,22,000 నుంచి 38,50,822 మాత్రమే పెరిగింది. It is an increase at all? అసలు మనం శ్రద్ధ చూపిస్తున్నామా ప్రైమరీ ఎడ్యుకేషన్ మీద? మనం తగినటువంటి శ్రద్ధ తీసుకుంటున్నామా? ఈ దేశం నుంచి నిరక్షరాస్యత ను తీసి దిద్దటానికి నిరక్షరాస్యత పోరులమ సక్రమమైన మార్గంలో పెట్టి వారి ప్రగతిని గమనించడం కోసం సరైన చర్యలు తీసుకుంటున్నామా? నిర్లక్ష్యం చేయడం లేదా? ఈ విషయం స్పష్టంగా ఈ అంకెలు చూస్తేనే అర్థమవుతుంది. 6-11 సంవత్సరాల మధ్య వయస్సులో స్కూళ్ళకు పోయే వారి యొక్క పర్సెంటేజ్ చూస్తే 84 9 పర్సంట్ వున్నది. మన టార్గెట్ 100 పర్సంట్. 100 పర్సెంట్ టార్గెట్ పెట్టుకుంటే 84.9 పర్సంట్ వరకు పోగలిగాము. ఇంకా మనం సాధించవలసినది, చేయవలసినది ఎంతో వున్నది. అటువంటప్పుడు ఈ బడ్జెట్‌లో యిచ్చిన యాలోకేషన్సు చూస్తే ప్రైమరీ ఎడ్యుకేషన్ పూర్తిగా నెగ్లెక్ట్ చేయబడింది. మన రాష్ట్రాన్ని మన భవిష్యత్తును ముందుకు తీసుకుపోయే ప్రథమ సోపానం ఈ ప్రైమరీ ఎడ్యుకేషన్. మిగతా సాంఘికమైన వైపరీత్యాలు, అసమానత్వం, దారిద్ర్యం, వీటన్నిటికి మూలకారణం కొంతమంది వ్యక్తులు ప్రైస్థాయిలో ఉండడం, కొంతమంది వ్యక్తులు తక్కువ స్థాయిలో ఉండడం. ఈ ఆర్థికమైన ఆర్థిక అసమానతలు అన్నిటికి ముఖ్యమైన కారణం ఈ దేశంలో ఉన్న జనానికి సరైన విద్య లేకపోవడం. దానికి ప్రభుత్వం సరిగా చర్య తీసుకోకపోవడం. 30 సంవత్సరాల తరువాత ఈనాటికైనా వార్ ఫుటింగ్ మీద ప్రైమరీ ఎడ్యుకేషన్ కేకవ్ చేసి గ్రామాలకు వెళ్ళి వర్ స్యూయేట్ చేసి, పేరెంట్స్‌ను కన్విన్స్ చేసి పిల్లలకు యిన్ సెంటివ్స్ యిచ్చి వారందరిని స్కూల్స్‌కు పంపించాల్సింది. ఎమర్జెన్సి వచ్చినది.

ఎమర్జెన్సీలో చాల చేయకూడని పనులు చేశారు. బలవంతంగా కనబడినంతవరకు కోసి పారేశారు. ఆపరేషన్స్ చేశారు. ఎమర్జన్సీలో గ్రామాలకు వెళ్ళి విద్యార్థులను నిర్బంధంగా స్కూల్స్‌కు పంపించే కార్యక్రమం చేసినప్పటికీ, దౌర్జన్యం జరగకుండా, సంతోషించే వాళ్లం. ఈ బడ్జెట్‌లో యిన్‌సెంటివ్స్ అన్నీ పోగొట్టివేశామని ప్రభుత్వం చెపుతున్నది. ఏమి యిన్‌సెంటివ్స్ ప్రొవైడ్ చేశారు? బుక్ గ్రాంట్, ఎలౌండెన్స్ స్కాలర్‌షిప్స్, సప్లయి ఆఫ్ యూనిఫారమ్స్, మిడ్ డే మీల్, పొగొట్టివేశామని అంటున్నారు. దీనికి బడ్జెట్‌లో యిచ్చిన ఎలాట్‌మెంట్ ఎంత? చాల మీగర్. ఎన్ని లక్షల మంది స్కూల్ గోయింగ్ చిల్డ్రన్ వున్నారు? వారందరికి యూనిఫారమ్, మిడ్ డే మీల్స్, ఎలౌండెన్స్ స్కాలర్‌షిప్స్ యివ్వాలంటే ఎంత ఖర్చు అవుతుంది? ఈ బడ్జెట్ ఎలాట్‌మెంట్ వీరు అనుకొన్నటువంటి లక్ష్యానికి, ఏ మాత్రం చేరువ లేదని మనవి చేస్తున్నాను. మన ప్రభుత్వమే కాకుండా కేర్ సంస్థ, మిగతా సంస్థలవారు ముందుకు వచ్చి ఆహారం యిచ్చే పథకాన్ని చేపడుతున్నారు. ఇవన్నీ ఉన్నప్పటికీ డ్రాప్ అవుట్స్ యొక్క సంఖ్య చాల ఎక్కువగా వున్నదనే విషయం మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. మన సర్వేంటేజ్ లెక్కలు చూస్తే స్పష్టంగా కనబడుతున్నది.

తెలంగాణ ప్రాంతంలో స్కూల్స్ యొక్క పరిస్థితి సర్వే చేసినప్పుడు వచ్చిన రిజల్ట్స్ చూస్తే చాల అన్యాయంగా ఉన్నదని చెప్పక తప్పదు. ఈనాడు మారుమూల గ్రామాలలో, ప్రాంతాలలో ఉండే ఎలిమెంటరీ స్కూల్స్—అవి నివాస యోగ్యంగా పాఠాలు చెప్పుకొనేదానికి అనుగుణంగా ఉన్నాయో, ప్రైమరీ స్టేజ్‌లో పిల్లలు వెళ్ళి వర్షం పడకుండా, ఎండ తగలకుండా చదువుకోడానికి కనీసమైన అవకాశాలు కల్పించకుండా నిర్బంధ విద్యావిధానాన్ని ప్రవేశపెడతామనడం, ఆదర్శ పాఠశాలలు పెడతామనిప్రభుత్వం ముందుకు పోవడం—మొదలులేదు రాయిస్వామి అంటే ముగ్గురికి భోజనం పెట్టమన్నట్లు వున్నది. సుధ్యాహ్నం మొగుడితోపాటు అన్నం పెట్టి అవకాయ వేసి ముగ్గురికి భోజనం పెట్టమన్నదిట ఒక ఆవిడ అసలు తిండి లేక జనం చస్తువుంటే.

మన రాష్ట్రంలోని తాలూకాలలో, గ్రామాలలో, మారుమూల ప్రాంతాలలో ప్రయిమరీ స్కూల్సుకు కనీసం స్కూలు బిల్డింగ్సు లేవు. నా నియోజకవర్గంలో, ఉదయగిరి తాలూకాలో-నేను మొన్న కూడా మనవిజేశాను-92 ఎలిమెంటరీ స్కూల్సుకు బిల్డింగ్సు లేవు. కనీసం పూరిపాకలు కూడుగకు తీసుకుని—అనువైన పూరిపాకలు కూడా పొగొట్టివేసే పరిస్థితిలో వారు లేరు. నేను యీ విధంగా మనవిజేస్తే-మొన్న పంచాయతీరాజ్ సెక్రెటరీ గారు ఒక సర్కులర్ పంపించారు; అదేమిటంటే—యీ విధంగా ఎం.ఎల్.ఎ. చెప్పాడు; అక్కడ పబ్లిక్ నుంచి కంట్రిబ్యూషన్స్ రెయిజ్ చేసి, స్కూలు బిల్డింగ్సు కట్టించమని. ఎంత గొప్ప సొల్యూషనో చూడండి. పబ్లిక్ దగ్గర డబ్బు వుంటే స్కూలు బిల్డింగుకు కంట్రిబ్యూషన్స్ యిచ్చే పరిస్థితే వుంటే అసలు యీ స్థితి వచ్చివుండేది కాదు. వెనుకబడిన తాలూకాల గురించి, వెనుకబడిన గ్రామాల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. దురదృష్టవశాత్తు మన ప్రభుత్వం యొక్క

మెంటాలిటీ, పూర్తిగా అర్బన్-ఓరియెంటెడ్ మెంటాలిటీ. నగరాలలో, ఎక్కడయితే ఎక్కువ మంది జనం వుంటారో, ఎక్కడయితే ఎక్కువ మంది అధికారులుంటారో, ఎక్కడయితే ఎక్కువ మంది వైట్ కాలర్డ్ పీపుల్ వుంటారో, ఎక్కడయితే ఎక్కువ ఇన్‌ఫ్లుయెన్స్ గలిగిన పొటెన్షల్ పీపుల్ కాన్‌సెన్‌ట్రేట్ అయివున్నారో అక్కడ మన డబ్బు అంతా ఖర్చు అవుతున్నది. అది హాస్పిటల్ విషయం కానివ్వండి, కళాశాల విషయం కానివ్వండి, స్కూలు విషయం కానివ్వండి జరుగుతున్నది మాత్రం యిదే. తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో వున్న జూనియర్ కళాశాలకు భవన సౌకర్యం వుండదు ఉపయగిరి తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో జూనియర్ కాలేజి వున్నది. కాలేజి పిల్లలకు పాఠాలు చెప్పుకోడానికి కావలసిన ఎకామడేషన్ కూడా అక్కడ లేదు అదేమంటే, గ్రాంటు లేదు. అక్కడ పలుకుబడిగలిగిన రాజకీయ వత్తిడి తెగలిగిన వారికి ప్రభుత్వమే గ్రాంటు యిచ్చి భవనం నిర్మిస్తుంది. ఈ పరిస్థితి మారాలి. ఈ దృక్పథం మారాలి. గ్రామప్రాంతాలలోని పేదప్రజలకు సంబంధించిన స్కూల్సును బాగుచేసి, బిల్డింగ్సు పునరుద్ధరించి. రాబోయే రోజులలోనయినా దీనికి బడ్జెట్ ఎలాట్‌మెంట్ ఎక్కువచేసి, ప్రయిమరీ స్కూల్సుపై ఎక్కువ ఇంటరెస్టుతీసుకుని, స్కూలుబిల్డింగ్సు అయినా ఏర్పాటు చేసినప్పుడు మాత్రమే యీ ప్రభుత్వానికి విద్య విషయంలో నిజంగా చిత్తశుద్ధి వుందీ, యీ ప్రభుత్వం నిజంగా విద్యారంగంలో అభివృద్ధిని తీసుకురాబోతున్నది. యీ ప్రభుత్వం నిజంగా చిన్న పిల్లలను బడికి తీసుకెళ్ళడానికి తీవ్రంగా ఆలోచిస్తున్నది అని నమ్మొచ్చాము తప్ప లేకపోతే అప్పటివరకు యిది బోగస్‌గానే నిలిచిపోతుందని నేను మనవిచేస్తున్నాను. మేము యిన్ని పి. జి. సెంటర్సు పెట్టాము, యిన్ని కళాశాలలు పెట్టాము, యిన్ని యూనివర్సిటీస్ పెట్టాము అని చెప్పుకోవడంవలన ప్రయోజనంలేదు. యివన్నీ నిరక్షరాస్యత తొలగించడానికి వుపయోగపడతాయని నేననుకోవడం లేదు. కొంతకాలం, అవసరమైతే వీటిపై కొంత హోల్డ్ పెట్టి, వీటిపై ఖర్చు కొంత తగ్గించి, ప్రయిమరీ ఎడ్యుకేషన్ ఎలాట్‌మెంట్‌ను డబుల్ చేసి, ఆ విధంగా ప్రయిమరీ ఎడ్యుకేషన్‌ను ఇంప్రూవ్ చేయడానికి వూనుకోవాలి. కాని, యిప్పుడేదోవిధంగా నామినల్‌గా యిచ్చాము, సమితి గ్రాంటుకావాలి, యీ గ్రాంటుకావాలి, ఆ గ్రాంటు కావాలి, అని కుంటిసాకులు చెప్పడంవలన అది విద్యాభివృద్ధికి వుపయోగపడుతుందని నేననుకోవడంలేదు.

పోతే, యితర సభ్యులు కూడా చెప్పారు. ఈనాడు విద్యావ్యవస్థ, దీని మేనేజిమెంటు ఏవిధంగావుంది? సమితి మేనేజిమెంటు కొంత, మునిసిపాలిటీ కొంత మేనేజిమెంటు, జిల్లాపరిషత్తు కొంత మేనేజిమెంటు, విద్యాశాఖ మేనేజిమెంటు, హయ్యర్ ఎడ్యుకేషన్ కొంత, యీవిధంగా రకరకాలు డైరెక్టరేట్స్ వున్నాయి; వాటి మేనేజిమెంటు కొంత. మంచిదే, పరిపాలనా సౌకర్యం కొరకు, అయితే, వీరందరి మధ్యపడి, వీరి వత్తిళ్ళమధ్యపడి సరస్వతీదేవి నలిగిపోతున్నదని మనవిచేస్తున్నాను. అనేక రకాలైన వత్తిళ్లు. ఒక్కప్రక్కన పంచాయతీ సమితి, లోకల్‌గా వుండేవాళ్లు, అలాగే జిల్లాపరిషత్తు, మునిసిపాలిటీ—వీరికి ఒక్కొక్కరికి ఒక్కొక్క

రకమైన రూల్సు ఎందుకిదంతా? అసలు యీ సిస్టమ్ అంతా ఎబాలిష్ చేసి మొత్తమంతా ఒక క్రాంటిమీదకి, విద్యాశాఖక్రిందకే మొత్తం స్కూల్సును ప్రిపిమరీ స్కూలు స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకూ ఇవన్నీ కూడా మొత్తం ఒక డిపార్టుమెంటు క్రిందకు తీసుకురావలసివుంది, అదే ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు. ఈ సోకల్ బాడీస్ క్రింద వున్న విద్యాసంస్థలనన్నింటినీ ప్రభుత్వమే తీసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. అదేవిధంగా, ప్రయివేట్ మేనేజిమెంట్స్ క్రింద నడవ్తున్నస్కూల్సు, కళాశాలలు ఎక్కడయితే లోటుపాట్లు వున్నాయో వాటిని కూడా ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని, సక్రమంగా నడవకపోతే, ఇవన్నీ ఒక మేనేజిమెంటు క్రింద వుండకపోతే చాలా కన్ఫ్యూజన్ వస్తుంది నా నియోజకవర్గంలో – ఉదయగిరిలోని విషయమే ఉదాహరణగా చెప్పాలంటే – 18 సింగిల్ టీచర్ స్కూల్సు 8 నెలలుగా టీచర్సు లేకుండా నడుస్తున్నవి. విద్యామంత్రిగారిని అడిగితే యిది పంచాయతీరాజ్ది అంటారు; పంచాయతీరాజ్ మినిస్టర్ గారిని అడిగితే ఆయన యింకేదో సమాధానం చెబుతారు మీ సమితి వారు ప్రపోజల్ పంపించలేదు అంటారు. సమితి వారిని అడిగితే మేము జిల్లాపరిషత్తుకు క్రాశాము అంటారు. జిల్లాపరిషత్తు వారిని అడిగితే–మాకు యస్.సి;యస్.టి. — రిజర్వేషన్ రూల్సు అడ్డంవచ్చాయి, గవర్నమెంటుకు క్లారిఫికేషన్ కొరకు క్రాశాము అంటాడు. ఇదంతా తిరిగి వచ్చేలోపల 8 నెలలు టీచర్సు లేకుండా స్కూల్సు జరిగిపోతున్నవి. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటైన విషయం కాదా? ఇది ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించవలసిన విషయం కాదా? దీనిని సీరియస్‌గా ఆలోచించవలసిందిగా నేను విద్యామంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఇప్పటికయినా మించిపోయింది లేదు. అందుచేత, యీ మొత్తం సిస్టమ్‌ను ఓవర్ హాల్ చేసి, యిన్స్పెక్టరేట్సు మేనేజిమెంట్సు గాకుండా, ఒకే మేనేజిమెంటు క్రిందకి, ఒకే డిపార్టుమెంటు క్రిందకు విద్యావిధానాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేయవలసిందిగా నేను విద్యాశాఖమంత్రిగారికి మనవిచేస్తున్నాను.

ఇకపోతే, యీ జూనియర్ కాలేజెస్, యీ కళాశాలలు స్థాపించే విషయంలో కూడా చాలా రాజకీయ ప్రమేయం వున్నదని నేను మనవిచేస్తున్నాను. కాలేజెస్ పెట్టాలన్నా, జూనియర్ కాలేజెస్ పెట్టాలన్నా ఒక కండిషన్ వుండాలి ఆ కండిషన్‌కు ఎగ్జంప్షన్ ఎక్కడ వుండాలంటే–బాక్‌వర్డ్ ఏరియా ఆయితే, అక్కడ వుండే ప్రజలుగాని ముందుకువచ్చి స్వంత డబ్బుతో కళాశాలలు పెట్టుకోలేకపోతే అక్కడ మాత్రం గవర్నమెంటు ఎగ్జంప్షన్ యివ్వాలి తప్పితే, ఒక ఎం.ఎల్.ఎనో, మంత్రో, లేక ఆయన పెనకవుండే పదిమంది వెళ్ళి వత్తిడి చేస్తే అక్కడ గ్రాంటు తగ్గించడం మంచిది కాదు. బాక్‌వర్డ్ ఏరియాలోని వాడు, ఇన్‌ఫ్లుయెన్స్ లేని వాడు, రాజకీయంగా బలం లేనివాడు, వాడిని నువ్వు డబ్బు కట్టలేదు కాబట్టి, నువ్వు డొనేషన్ కట్టి కళాశాల పెట్టుకోడానికి ముందుకు రాలేదు కాబట్టి, నీకు కళాశాల లేదు అంటున్నారు, అంటే, గవర్నమెంటు ఏ ఉద్దేశంతోనయితే, మహాత్మాగాంధీగారి పేరుతో, సోషలిజమని, పెక్యులరిజమని, ఆదర్శపూర్వకంగా,

ఎటువంటి అసమానతలు లేకుండా చేస్తున్నామని చెబుతున్నారో ఆ వుద్దేశాన్ని యీ కార్యక్రమం నష్టపరుస్తున్నదని, దెబ్బతీస్తున్నదని నేను మనవిజేస్తున్నాను

ఇంకొక విపరీతమైన విషయం–జూనియర్. నేను వెంకట్రామరెడ్డిగారికి మనవి జేస్తున్నాను. ఈ డిపార్టుమెంటులో రెడ్ టేపిజం విపరీతంగా నాడుకొని వుంది. దీనిని మొత్తం స్ట్రీమ్‌లైన్ చేసి, ఓవర్‌హాల్ చేసి సక్రమంగా నడపడానికి చర్యలు తీసుకుంటేతప్ప మోడం లేదు. సంవత్సరాల తరబడి టీచర్సుకు జీతాలు రాని పరిస్థితి వుంది. సంవత్సరాల తరబడి స్కూల్సును మూసివేసిన సన్నివేశాలున్నాయి. సంవత్సరాల తరబడి అసలు టీచర్ స్కూలుకు వెళ్లడు. మొన్న వెళ్లి నేను మీటింగు పెట్టి సమితిలో చెబితే ఆయన అన్నాడు–ఇంతకుముందువున్న ఎం.ఎల్.ఎ. బాగున్నాడు. యీ యన ఏమిటీ స్కూలుకు రాకపోతే సస్పెండ్ చేయమంటున్నాడు అని. ముగ్గురిని సస్పెండ్ చేశారు, వారక్కడ పవర్‌ఫుల్, వారికి స్కూలుకు వెళ్ళే అలవాటులేదు మొదటినుండి వారికి స్కూలుకు వెళ్ళకపోతే సస్పెండ్ చేస్తామని చెప్పివుంటే, బహుశా వాగు భయపడి ఉండేవారు. నేను కరపత్రంవేసి గ్రామానికి పోయినప్పుడు, ఆక్కడ టీచర్సు లేకపోతే నేను వెంటనే రిపోర్టు చేశాను ఇనస్పెక్టర్, వెళ్ళి చూశాడు టీచర్ లేడు, అంటనే సస్పెన్షన్ ఆర్డర్సు ఇస్యూచేస్తే, ఆయన బస్సులో నిలబడి అందరి ముందు చెప్పాడట. యీ యం.యల్.ఎ. కంటె ఆ యం.యల్.ఏ. మెరుగండి, యీయన చేసేది ఏమి లేకపోయినా ఉన్నవాళ్ళందరినీ పూడగొడుతున్నాడు అని, ఈ విధంగా ఉంది పరిస్థితి. అసలు ఇనస్పెక్షన్‌కు ఉన్న స్టాఫ్ ఎంత? వారేమి చేస్తున్నారు? వారు ఇనస్పెక్ట్ చేస్తున్నారా, లేదా? చేస్తున్నారు ఎక్కడ? హైదరాబాదులోనో వి యవాడలోనో, నెల్లూరులోనో, యిటువంటి నగరాలలో, రవాణాదారి సౌకర్యంలేని మారుమూల ప్రాంతాలకు మాత్రం వీరు వెళ్ళరు. కారణం, మూడు తికి జీపులేదండి అంటారు జీపులేదు మేము ఎట్లా యినస్పెక్షన్ చేయాలి అంటారు జీపు లేకపోయినా, ఏమీ లేకపోయినా, అన్నింటికి సిద్ధమై మనంఉద్యోగాలలోకి వచ్చాం అనే భావం వారిలో కలిగించాలి ఆ విధంగా వారందరిలో మందకొడి తనాన్ని పోగొట్టి మొత్తం డిపార్టుమెంటును రివైటలైజ్ చేయవలసిందిగా నేను విద్యాశాఖమంత్రిగారిని కోరుతున్నాను.

ఇంతకుముందు నేను యీ జూనియర్ కాలేజెస్, డిగ్రీ కాలేజెస్ విషయం చెప్పాను గ్రాంట్సు యిచ్చే వానిలో చాలా గోల్‌మాల్ జరుగుతున్నది. దీనికొక పద్ధతి పెట్టి కనీసం యీ విద్యా మంత్రిగారైనా యిక్కడ లాజికీయ పక్షపాతానికి తావులేదు అని భావాన్ని అందరిలో కల్పించాలి. ఒక కళాశాలకు పెట్టిన సంవత్సరానికి గ్రాంట్సు యిస్తారు; ఇంకో కళాశాలకు ఆరు సంవత్సరాలదాక గ్రాంట్సు యివ్వరు. మరో కళాశాలకు, మూడు సంవత్సరాల తరువాత ఆయన పార్టి మారి, ఆయన వత్తిడి తెస్తే ఆయినకు గ్రాంట్సు యిస్తారు.

ఏమిటి ఇదంతా ? ఎందుకిదంతా ? ఎవరి మెర్సీ కింద నిలబడి యీ కళాశాలలు పనిచెయ్యాలి ? అందువలన మంత్రిగారికి నేను మనవిచేస్తున్నాను-కొన్ని నార్మ్స్ ఫిక్స్ చేయండి. అవి అవసరం కాబట్టి, ఆ విధంగా స్ట్రిక్టుగా కొన్ని నార్మ్స్ పెట్టి పాలో కాకపోతే, రాజకీయ వత్తిళ్ళకు లొంగిన తక్కాలం విద్యారంగంలో మనం చేసే మార్పులు ఎప్పటికీ రావని మనవిచేస్తున్నాను.

ఇకపోతే, యీ విద్యావిధానంలో అవతవకలు వున్నందువల్ల, సరియైన డైరెక్షన్ లేనందువల్ల, సక్రమమైన సాంఘిక, నైతిక విలువలను బోధించేపరిస్థితులు ఉపాధ్యాయులకు లేకపోవడంవల్ల కూడా మన విద్యా విధానం దెబ్బతింటున్నది. వారికి జీతాలు లేదు వారు సెక్రటేరియట్ ముందుకు వచ్చి నిరాహారదీక్షనే చేయాలా, అక్కడకు పోయి పిల్లలకు పాఠాలు చెప్పాలా రెండు మూడు నెలలు జీతాలు వుండవు. అసెంబ్లీ మీటింగ్ జరగాలి, ఇక్కడ మనం కాలెటన్షన్ మోషన్స్, ఎడ్జర్న్మెంట్ మోషన్స్ యివ్వాలి, తరువాత ప్రభుత్వం కదలాలి, అప్పుడుగాని వారికి జీతాలు రావు. ఇక వారెట్లా అక్కడ చదువుచెబుతారు. అందుకని నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను — మీ డిపార్టుమెంటులో, మీ డైరెక్టరేట్‌లో ఎన్ని కళాశాలలలో జీతాలు చెల్లించడం లేదు ? ఏ తేదినుంచి ఏ తేదివరకు జీతాలు చెల్లించలేదు ? వారు అడగవలసిన పరిస్థితి రాకూడదు, వారు స్ట్రయిక్ చేయవలసిన పరిస్థితి రాకూడదు. వారు కళాశాలలను బాయ్‌కాట్ చేయవలసిన పరిస్థితి రాకూడదు. మీరు సర్వే కండక్ట్ చేయండి యీ జీతాల విషయంలో. అలాగే డైరెక్టేటు మేనేజిమెంట్సు క్రింద ఉన్న వారికి ఎంత కాలంగా జీతాలు చెల్లించడం లేదు ? ఒక నెల జీతం చెల్లించక పోయినా అది క్రైసిస్ క్రిందకు వస్తుంది. గవర్నమెంటు గాని, మేనేజిమెంటు గాని ఒక్క నెల జీతం చెల్లించకపోయినా, వారు క్రైసిస్ కమిట్ చేసినట్లుగానే భావించవలసి వుంటుంది. వారిని సర్వీసులోకి తీసుకొని, వారిచేత పాఠాలు చెప్పించుకుంటూ వారికి జీతాలు యివ్వకపోవడం తుమించరాని విషయం ఉదయమే మనం చూశాము - 24 నెలలుగా జీతాలు చెల్లించలేదని. 24 నెలలుగా జీతాలు చెల్లించకుండా నైతిక విలువలు బోధించమని, విద్యాప్రమాణాలు పెంచమని మనం ఉపన్యాసాలు యిస్తే ఎవరు వింటారు ? అందువలన, యిప్పటికయినా యీ డైరెక్టరేట్‌లో, యీ శాఖలో రెడ్‌టేపిజాన్నిపోగొట్టి ఎక్కడెక్కడయితే ఏ కళాశాలలో జీతాలు చెల్లించలేదో అ మొత్తం వివరాలు బయటకుతీసి, వారికి వెంటనే జీతాలు చెల్లించి పరిస్థితిని చక్కదిద్దవలసిన అవసరం వుంది. జీతాలు యిస్తున్నప్పుడు, వారు సక్రమంగా పనిచేయకపోతే వారిపై క్రమశిక్షణ చర్య తీసుకోవచ్చు.

ఇకపోతే, ఎక్కడ చూసినా అశాంతి వుంది. దీనికి కారణమేమిటో అర్థం కావటం లేదు. ఒక ప్రక్కన అసమర్థత, మరొకప్రక్కన సమస్యను సరిగా హాండిల్ చేయకపోవడం కలబడుతున్నవి. ఈ రోజున తిరుపతి ఇంజినీరింగు కాలేజ్ క్లోజ్డ్, నెల్లూరు వి. ఆర్. కాలేజ్ క్లోజ్డ్, సర్వోదయా కళాశాల క్లోజ్డ్

కావలి జవహర్ భారతి కళాశాల క్లోజ్, ఒంగోలులోని యస్. ఆర్. శర్మ కళాశాల క్లోజ్, విజయవాడ లయోలా కాలేజ్ క్లోజ్, ఎక్కడ చూసినా కళాశాలలు క్లోజ్ చేశారనో, ట్రబుల్ చేస్తున్నారనో, స్ట్రైక్ చేస్తున్నారనో వార్తలు వస్తున్నవి సర్వోదయ కళాశాల ఎందుకు క్లోజ్ చేశారు, అని అడిగే, ఫీజు మూడు నెలలబట్టి కట్టలేదు అన్నారు. ఎందుకు యివ్వలేదని మేము మేనేజిమెంటును అడిగితే—వారేమో చెప్పారంటే, ఏ సంవత్సరాల క్రితం మేము కళాశాల పెట్టి మెయిన్‌టెయిన్ చేస్తుంటే ప్రభుత్వం గ్రాంట్ ఇవ్వలేదు, అయిదు సంవత్సరాలు చూశాము. మేము యివ్వలేమో పోయి అందుచేత కాలేజి మూసివేశాం అని మేనేజ్‌మెంటు చెప్పింది. మేనేజిమెంటు కళాశాల మూసివేస్తే స్టాఫ్ బయటకు వచ్చారు. స్టాఫ్ నోటీసు ఇచ్చారు మాకు ఫీజులు యివ్వమని మేనేజిమెంటు మేము కళాశాల మూసివేశామని పొమ్మన్నారు స్టాఫ్, స్టూడెంట్సు రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి ఏర్పడింది. అసలు ఎందుకు యిటువంటి పరిస్థితి ఏర్పడుతున్నది? మంత్రిగారు అధికారంలోకి వచ్చిన వెంటనే, ఆ కళాశాలను చేపట్టిన వెంటనే యిలాంటి వివరాలకోసం కాల్‌ఫర్ చేయవలసిన అవసరమున్నది. డిపార్టుమెంటు వారు ఎందుకు యీ వివరాలన్నీ వెంటనే ప్లగ్ చేయవలసిన అవసరం ఎంతయినా వున్నది ఈ అశాంతికి ఫలానా కారణమని చెప్పలేము. అయితే స్థానిక అధికారులు క్రమశిక్షణతో వ్యవహరించి, రెమ్‌లీ యాక్షన్ తీసుకోకపోవడం వలన సిట్యుయేషన్ యింత ఎక్స్‌పోజివ్‌గా మారుతున్నది. ఇది దేశానికి, రాష్ట్రానికి విద్యార్థుల సంక్షేమానికి మంచిది కాదనే విషయం గుర్తించవలసిందిగా నేను మనవి చేస్తున్నాను. 4-50 p. m.
అందరికి ఎడ్యుకేషన్ ఇస్తున్నాం. ఇది వేల ప్రభుత్వం, వేదల సహకారంతో అధికారంలోకి వచ్చానని చెబుతూంటారు. నేను ఒకటి అంటాను. మంత్రిగారు సానుభూతితో పరిశీలించాలి. అసలు ఈ రాష్ట్రంలో ఈనాడున్న ప్రభుత్వంలో మెరిట్ అనే దానికి గౌరవం ఉందా అని అడుగుతున్నాను. మెరిట్ ప్రకారం స్టూడెంట్సును ఎడ్మిట్ చేసుకుంటున్నాం అంటారు. ఎక్కడైనా జరుగుతున్నదా అని అడుగుతున్నాను. ఎక్కడైనా నెల్లూరు బి. ఎడ్. కళాశాల వంటి చోట మెరిట్ ప్రకారం సీట్లు ఇస్తుంటే, వారు ఈ పాపం చేస్తున్నారు కనుక అక్కడ ఉన్న రెండు వందల సీట్లలో 100 తగ్గించి మరొక ప్రైవేటు మేనేజిమెంటుకు ఇచ్చారు రాజకీయమైన వత్తిడులవల్ల. వారు సీటుకు రు. 2500లు వసూలు చేస్తున్నారు డొనేషను పేరుతో. ఈ ప్రభుత్వ ఆధ్వర్యంలో వాకాడు బి.ఎడ్. కళాశాలలో సీటుకు రు. 25౦౦లు తీసుకుని అమ్ముతున్నారు. నేను బాధ్యతతో ఈ ఆరోపణ చేస్తున్నాను కావాలంటే విచారించమనండి. మంత్రిగారితో ఈ విషయం చెబితే మీరందరూ ఫైటు చేయాలి అన్నారు. How do you expect the poor students to fight against the management which is wielding political power and political influence· వాకాడు కళాశాల మాత్రమే కాదు. విజయవాడలో సిద్ధార్థ కళాశాల, హైదరాబాదులో లిటిల్ ఫ్లవర్ స్కూలు ఇదే విధంగా ఉన్నాయి. డొనేషన్లు కలెక్టు చేస్తున్నారు. ఎడ్మిషన్‌కు సంబంధించి స్ట్రిక్టు రూల్సు పెట్టండి. ఎంతమంది

అప్లికేషను పెట్టారు, సీట్లు వచ్చిన వారి పేర్లు మార్కులతో సహా పెడితే తెలుస్తుంది 60 శాతం వరకు వచ్చింది, అంతవరకు సెలక్షన్ ఆచ్చారని ఒకరకు తక్కువ వచ్చిన వాడు బాధ పడడు తనకు సీటు రాలేదని, ఏ శాసన సభ్యుడు వచ్చి వత్తిడి చేయడం కూడా ఉండదు. ఎక్కడైనా వచ్చి అడిగినా చెప్పేస్తాం వెంకట్రామిరెడ్డి గారు వచ్చిన తరువాత సైట్ చేసారు, ఇంకలో ఏమైనా అన్యాయం జరిగితే చెప్పండి, నేను మాట్లాడతాను అని. విద్యార్థిసంఘాలు ఇటువంటి విషయాలలో ఫైట్ చేయాలంటే వారు విద్య నేర్చుకోవాలా, ఇటువంటి విషయాలు ఎప్పుడూ ఫైట్ చేస్తూనే ఉండాలా అని నేను అడుగుతున్నాను. ఈ విషయం మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు తీవ్రంగా ఆలోచించవలసి ఉంటుంది డొనేషన్లు కలెక్ట్ చేయడం ఎంతవరకు వచ్చిందంటే—50 శాతం పెట్టిన వారికి మెడికల్ కాలేజీలో సీటు రావడం లేదు. మినిస్టర్ రికమెండేషను ఉన్నా కొన్ని స్కూల్సులో సీటు రావడం లేదు. ఇంకా పైరికమెండేషను కావాలేమో. పైరవీలు మేనేజిమెంటు అన్నప్పుడు ప్రభుత్వం కోఆపరేషనులేకుండా, ప్రభుత్వం చేసిన రూల్సు, రిగ్యులేషన్సు పాటించకుండా ఎట్లా పనిచేయగలుగుతారని అడుగుతున్నాను. రాబోయే విద్యా సంవత్సరం నుంచి ఐనా డొనేషన్లు అనే పిశాచి, ఈ భూతం లేకుండా పోదు తెచ్చుకోవాలని విద్యామంత్రి గారిని కోరుతున్నాను. ఇంకా డొనేషన్లు కలెక్ట్ చేస్తూనే ఉంటే, ప్రభుత్వాలు మారినప్పటికి విద్యామంత్రులు మారినప్పటికి విద్యా శాఖలో మార్పు రాదని అనుకోవలసి ఉంటుంది. విద్యా మంత్రి గారిని కోరుతున్నాను— You take stern steps, we are behind you. ఇందులో మీతో పూర్తిగా సహకరిస్తాం. డొనేషన్లు ఏ విధంగా వసూలు చేస్తున్నారో మీ డిపార్టుమెంటు వారికితెలియదా? ఎట్లా ఆపు చేయాలో వారికి తెలియదా? తీసుకునే వారు వారి పేరుతోనే చేస్తారా? మరొక పేరుతో చేస్తారు. దీనిపై నిఘా వేయవలసి ఉంటుంది. ఈ క్రొత్త ప్రభుత్వాన్ని పెట్టిన తరువాత చాలా మార్పులు వస్తాయని ఆశించాను. కాని నాకిప్పుడేమి అనిపిస్తుందంటే మంత్రిగారికి ఇంకా డిపార్టుమెంటుపై పూర్తిగా గ్రిప్ పెట్టినట్లు లేదు.

It is my honest opinion. In the beginning we have seen how the case of text books has become a bungle.

టెక్స్ట్ బుక్స్ విషయంలో ఎంత గడబిడ జరిగింది? వాటికంటే ముందుగా గైడ్స్ మార్కెట్టులోనికి వచ్చాయి. దీనిపై కమిటీ వేశారు. వారు స్పష్టంగా చెప్పారు—గైడ్స్ బాన్ చేయాలని రికమెండ్ చేశారు. దానిని వెంటనే ఆమోదించాలని కోరుతున్నాను. ప్రింటింగ్ ప్రెస్ సామర్థ్యం చాలడం లేదని మంత్రి గారు చెప్పారు.

You set up another Printing Press at Vijayawada and take up the work simultaneously.

స్కూల్సు, కళాశాలలు తెరుస్తున్నారంటే ఎంతమంది పాసైనారో, ఎంతమందికి పుస్తకాలు అవసరం కాగలవో ప్రభుత్వం ముందే లెక్క వేసుకుని తయారు

తావాడి గ్రామం ని రైతు పన్ను అ[illegible]గా కడతే [illegible]టున్నారా? విద్యార్థి ఫీజు ఒక్క రోజు లేటుగా కడితే వెనా[illegible] [illegible]న్నారా [illegible]రాన్ చేస్తున్నారా [illegible]రు తనివేస్తున్నారా? ప్రభుత్వమే [illegible]గా [illegible]స్తికాలు పింట్ చేయిస్తే, పొవాటు చేస్తే, ఫ్రీ చేయాలి ఎక మీదపైనా [illegible]ట్స్ సరైన సమయంలో విద్యార్థులకు అందేట్లు చేయాలని [illegible]ట్స్‌ను బాన్ చేయాలని కోరుతున్నాను. గ్రేడ్ బజారులో ఉన్నంత [illegible]లం మన విద్యా ప్రమాణాలు పెరిగాయి 10వ క్లాసు ఫలితాలకు మోడరేషన్ ఎగ్ చేయమని అన్నారు మంత్రి గారు మంచిదే. [illegible]క్ట్స్ బుక్స్ సమయానికి ఇస్తున్నారా, ఉపాధ్యాయులు మొత్తం సంవత్సరం పాఠాలు చెప్పారా, సిలబసు పూర్తి అవదా—ఇటువంటివి అన్నీ ఉన్నందువల్ల మోడరేషనుకు పోవడం ఎదురుచూస్తోంది. మరల మోడరేషను కావాలని కోరే పరిస్థితి రాకుండా చేయాలని మంత్రి గారినిహోరుతున్నాను మిగతా శాఖలన్నీ ఒక విధమైతే విద్యాశాఖ మరొక విధం మనకు రెండు స్లోగన్స్ ఉన్నాయి ఒకటి నో[illegible]లిజం ఎవరు ఎచ్చినా సో[illegible]లిజం, సో[illegible]లిజం అంటూ కంఠశోష వచ్చేవరకు ఒకే స్లోగను. రెండవది-విద్యా విధానం ప్రతి ప్రభుత్వం వచ్చినా, క్రొత్త విద్యామంత్రి వచ్చినా, విధానసభలో తీవ్రమైన మాట్లు తెస్తామంటారు. ఒక్కొక్కరు మంత్రిగారు రాగానే ఒక్కొక్కరు మారిస్తే వారి వారి [illegible]మ్స్‌బట్టి ఉంటూంటుంది. భూమిని ఆకాశాన్ని చేర్చి ఎదో మార్పు తెస్తామని పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తూంటారు. పోయిన విద్యాశాఖామంత్రిగారు కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు తెస్తాం అన్నారు. దానిపై మావేశాలు జరిగాయి సినిమా కూడా తీసారు. డెలిబరేషన్స్ జరిగాయి. ఇవన్నిచూసారు, ముఖ్యమంత్రిగారు వచ్చారు ఒక్క మేళా క్రింద జరిగింది చివరకు కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషను బిల్లు డ్రాపు కమి అన్నారు దానికి సంబంధించి కమిటీలో నేనూ ఒక సభ్యుడిగా ఉన్నాను విద్యార్థి [illegible]ధూల తనిఖీ మిగతా పనులు మానుకొని వెళ్ళలు సత్యనారాయణగారు, రాజగోపాలుగారు అందులో ఉన్నారు. తర్జనభర్జనలు జరిగిన తరువాత కొన్ని సిఫార్సులు చేసాము. ఆ బిల్లును చట్టంగా చేస్తే ఈ రాష్ట్రంలో ప్రవేటు మేనేజిమెంట్సు డొనేషన్లు కలెక్టుచేసే వారి ఆట కట్టించే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఎందుకు డ్రాప్ ఆన్ చేస్తున్నదో తెలియదు. అరలు కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషను బిల్లుకు తిలోదకాలు ఇచ్చారేమో కూడా మాకు తెలియదు. తెస్తాం అని మంత్రిగారు అన్నారు దానిని అమలుచేస్తే ఎంత ఖర్చు అవుతుందో మంత్రిగారికి తెలుసు. బడ్జెటు ఎలాట్‌మెంట్స్ చూస్తే ఆటు వంటిదేమీ కనపడడం లేదు. ఈ బిల్లును తెస్తున్నామని స్పష్టమైన హామినిమంత్రిగారు ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రభుత్వములు మారుతుంటాయి. విద్యా మంత్రులు మారుతూంటారు. ఆర్థికమంత్రి మారలేదు కాని విద్యామంత్రి మారిపోయాడు. క్రొత్తగా వచ్చిన వారికి క్రొత్త ఐడియాలు వస్తూంటాయి. క్రొత్త విద్యా మంత్రిగారి ఐడియాయో ముఖ్యమంత్రిగారి ఐడియాయో నాకు తెలియదు కాని ఇప్పుడు ఆభ్యుదయ పాఠశాలలు అనేమాట వి[illegible]టున్నాం. ఇదివరకు మంత్రిగారు

పబ్లిక్ పాఠశాలలు లన్నారు అభ్యుదయ పాఠశాలలు నా నియోజకవర్గంలో కూడా పెడుతున్నారు అన్నారు దేనికి ఈ అభ్యుదయ పాఠశాలు ? గ్రామాలలో ఉండే ప్రాథమిక పాఠశాలలో సూర్యచంద్రులు కాపురం చేస్తున్నారు. నేను మూడుచోట్ల సిఫారసు చేసాను. కారణం ఏమిటంటే అభ్యుదయ పాఠశాలంటే మోజుతో మాత్రం కాదు. ఆ మూడుచోట్ల స్కూలు బిల్డింగ్ లేదు, ప్లేగ్రౌండు లేదు. స్టాఫ్ లేదు. ఒక్కడ అభ్యుదయ పాఠశాలఅంటూ పెడితే కనీసం ఈ సాకచ్చాలైనా వస్తాయనే భావంతో మూడుచోట్లు సిఫారసు చేసాను. ఉపాధ్యాయులకు వైట్ ఫీల్డు పంది ట్రైనింగ్ ఇప్పిస్తాం అన్నారు. పుట్టపర్తి సాయిబాబా కళాశాలలో ట్రైనింగ్ ఇప్పించి పెస్తారట, వారిపై గౌరవం ఉండవచ్చు. పూజ్యభావం ఉండవచ్చు. మోరల్ స్టాండర్డ్సు, కల్చర్ విషయమై ఒకరకమైన భావం ప్రచారం చేస్తుండే వారినుంచి శిక్షణ పొందిన టీచర్లను వేయడం మనం అనుకుంటున్న సోషలిస్టు, సెక్యులర్, డెమోక్రెటిక్ వ్యవస్థకు విఘాతం కాదా అని అడుగుతున్నాను. ఆ విధమైన సెక్రెడ్, స్పిరిట్యుయల్ హెరిటేజని నేను కూడా ప్రేమిస్తున్నాను. దానికి చెందిన వాణ్ణి ఐనందుకు నేను గర్వపడుతున్నాను. కానీ టీచింగ్ స్టాఫ్ ఆర్ మైన ఆలోచనగలవారిని పంపడంలో ఔచిత్యం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. మాది ఒక లాంగ్ పెరిమ్డ్ డిమాండ్ ఉంది. దానిని విద్యామంత్రిగారు ఏమలుపేస్తారని అనుకుంటాను అదే యూనివర్సిటీ వ్యవహారాలలో విద్యార్థుల పార్టిసిపేషన్. విశ్వ విద్యాలయాల పరిపాలనా నిర్వహణలో విద్యార్థులకుభాగస్వామ్యం కల్పించాలని కొఠారి కమిషనువారు, గజేంద్రగడ్కర్ కమిషనువారు చెప్పారు.

5-00 p. m. కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు డ్రాఫ్ట్ కమిటీ కూడా దాన్ని సిఫారసు చేసి పంపించింది. వెంగళరావుగారు అనేక సార్లు హామీ యిచ్చారు. కాని కార్యరూపము దాల్చ లేదు. యూనివర్సిటీలలో తగువులు లేకుండా వుండడానికి అన్ని స్టేజెస్‌లోను స్టూడెంట్స్‌ని కన్సల్ట్ చేయాలి. అప్పుడే తగవులు లేకుండా చేయడం సాధ్యమవుతుంది అందువల్ల స్టూడెంట్స్‌కి విశ్వ విద్యాలయ బాడీస్‌లో భాగస్వామ్యాన్ని కలుగ చేయాలి. సిండికేట్‌లోను, సెనేట్‌లోను, అకడెమిక్ కౌన్సిల్‌లోను, బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లోను వారి ప్రతిభను బట్టి అవకాశం కల్పించినపుడే ఒక విధమైన ప్రజాస్వామ్యము నెలకొంటుంది. డెసెషన్ మేకింగ్ బాడీస్‌లో స్టూడెంట్స్‌కి భాగస్వామ్యము కలుగచేసి వారి యొక్క ఒపీనియన్ తీసుకొన్నప్పుడు కొంత వరకు ఆందోళనలు లేకుండా పోయే అవకాశం వుంటుంది. దీనికి సంబంధించి మంత్రిగారు స్పష్టమైన ప్రకటన చేయాలి. దానికి తగిన చర్యలు తీసుకోవాలి. ఒక బ్లాక్ ఆక్టును వెంగళరావుగారి హయాములో చేశారు. ఈ రాష్ట్రములో యూనివర్సిటీలకు ఎన్నికయిన బాడీస్ అన్నింటినీ ఒక్క కలము పోటుతో రద్దు చేశారు. ఎమర్జెన్సీ ఒక సాకుగా తీసుకుని ఒక్క కలము పోటుతో ఆర్డినెన్సు ద్వారా ఎలక్టెడ్ బాడీస్ అన్నింటినీ రద్దు చేసి వారి ఏప్‌మెంట్‌ని నియమించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, కళాశాలల్లో పని చేసే వ్యక్తులు వారి భావాలకు ఈ బాడీస్ దర్పణాలు. వాటిని ఎంత తొందరగా పిలైతే అంత

తొందరగా విశ్వ విద్యాలయ పాలనా వ్యవస్థ మామూలు కక్ష్యలో ఫంక్షన్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఈ పద్ధతిలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ చేశామనే భ్యాతిని ఈ ప్రభుత్వం తెచ్చుకోవాలని మనవి చేస్తున్నాను. అనేక రకాలైన రెగ్యులేషన్స్‌ని ఇంప్లిమ్యాస్ చేస్తున్నారు. మోడిఫైడ్ రెగ్యులేషన్ యన్.యమ్.ఆర్.డి.ఆర్. రెగ్యులేషన్ అని అనేక రకాల రెగ్యులేషన్స్. నేను మోడిఫైడ్ రెగ్యులేషన్స్‌లో చదువుకొన్నాను. ఇప్పుడు ఈ రెగ్యులేషన్ వచ్చి, నీ రెగ్యులేషన్ ఏమిటి అంటారు. ఒక్కొక్క మంత్రి మారితే రెగ్యులేషన్ మారుతుంది. అసలు దేశములోనే మార్పు వచ్చే పద్ధతి కన్పించడం లేదు. ఆ రకమైన డైరక్షన్ కన్పించడం లేదు. జాతిని ముందుకు తీసుకు వెళ్లే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వమే ముందుకు రావాలి. పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్స్‌ని పెంచుకుంటున్నాము అంటే ఎడ్యుకేటెడ్ క్లాస్‌లో అశాంతి పెరిగే ప్రమాదం వుంటోంది. ఏదో చదువుకొంటే ఉద్యోగము వస్తుందని ఏదో అప్పులు చేసుకుని చదువుకుంటారు. 1972లో ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజీలో రిజిష్టరు చేసుకున్న వారికి ఇంతవరకు ఉద్యోగాలు లేవు. పల్లెలకు పోయి వ్యవసాయం చేయాలంటే అది మరచి పోయారు. బస్ స్టాండ్స్ చుట్టూ తిరుగుతారు. జూలు పెంచుకున్నారు. ఏదైనా స్లోగన్స్ ఇస్తే దానికి ఎట్రాక్ట్ అయ్యే పరిస్థితికి దిగజారుతున్నారు. వానికి ఒక కొత్త డైరెక్షను యివ్వాలి. జాబ్ ఓరియెంటెడ్ ఎడ్యుకేషన్ వైపు డైవర్ట్ చేయకుండా పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కోర్సులను ప్రోత్సహిస్తే ఏ ప్రభుత్వము వచ్చినప్పటికి ఈ ఇస్యూని అంత సులభంగా పరిష్కరించలేరు ఇంటర్ మీడియట్ స్థాయికి రాగానే సాంకేతిక రంగంలో అభివృద్ధి పొందడానికి కావలసిన చర్యలు తీసుకొని ప్రవేశ పెట్టాలి. జపాన్ చూడండి. చైనాలో Close the Universities and go to the villages. I am accepting Mao-Tse-Tung on that particular point. మావ్‌సే టుంగ్‌తో మాకు తీవ్రమైన రాజకీయ అభిప్రాయ భేదాలు వున్నప్పటికి I am accepting Mao-Tse-Tung on that point అట్లా రూరల్ ఓరియంటేషన్ వచ్చేవరకు ఈ దేశానికి మోక్షము లేదు. జాబ్ ఓరియెంటెడ్ ఎడ్యుకేషన్ యిచ్చి జాబ్ ఫెసిలిటీస్ కల్పించే ఏర్పాటు చేయాలి. నాకు జీవనభృతి దొరుకుతుందనే నమ్మకం కల్పించాలి. స్వాతంత్ర్యము వచ్చినతరువాత మన ప్రభుత్వాలు ఆరకమైన డైరెక్షనులో పోలేదు. గాంధీజీ అన్నారు. They have shown their. back to the villages and gone to the towns. కానిమనము గ్రామం వేరు చెబుతూ గ్రామాలకు వీపు చూపిస్తున్నాం. కనీసం రాష్ట్రస్థాయిలో అయినాసరే బిగినింగ్ చేయాలి ఆ విధంగా డైవర్టు చేయాలి, ఐ.టి.ఐ.లు, పాలిటెక్నిక్స్ ఆపేరుతో కాకపోయినా ఏ విధంగా వీలైతే ఆ విధంగా పరిశ్రమలకు కావలసిన టాలెంట్ డైవర్టు అయ్యేటానికి బ్రేయినింగ్ యిస్తే విద్యా విధానము బాగు పడుతుంది. కేవలము మాటలలో ఆదర్శ పాఠశాలలు పెట్టాము, అభ్యుదయపాఠశాలలు పెట్టాము, పబ్లిక్ స్కూల్స్ పెడుతున్నాము అంటే విద్యావిధానంలో మార్పురాదు. పబ్లిక్ స్కూల్స్‌వున్నాయి. అవి పెద్ద, చిన్న తారతమ్యానికి ప్రతీకలు. మనపిల్లలు ఈ పబ్లిక్ స్కూల్స్‌లో

చదువుకుంటారు. బాగా చదువుకొన్న వారి పిల్లలకు, మంత్రుల పిల్లలకు, పెద్ద ఉద్యోగాలు చేస్తున్నవారికి ఒక స్టాండర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్. గ్రామాలలో రెడక్కూడదే గాని డొక్క ఆడని గ్రామీణ ప్రజల పిల్లలకు ఒక స్టాండర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్. ఈ పరిస్థితి రాకూడదు. గ్రామీణప్రాంతాలలోని విద్యావిధానములో ఏమీ మార్పు రావడంలేదు. టౌన్స్‌లో వున్న స్టాండర్స్ వీటి విషయమును చూపించము. తాడికొండ రెసిడెన్షియల్ స్కూలులో ఇంతమంది పాస్ అయినారు, 99.9 శాతము వచ్చింది అంటారు. అంత శాతం రాక పోయినా నేను బాధ పడను. దేశములోవున్న గ్రామాలలోని ల్ల ఫలితాలు కు శాతానికి తీసుకురండి.

You close down all these Adarsha Patasalas, all these Abhyudaya Pathasalas, you close down all the public schools. Don't encourage them. They are going to bring the wedge between the rich and the poor. ఈ డైరెక్షనులో పోతున్నాము. ఒక మార్పు తీసుకువస్తున్నామని చెబుతున్నాం. You do away with all these things. అట్లా చేసినపుడే అసమానతలు తొలగించడానికి అందరికి ఒకే రకమైన విద్యావిధానాన్ని అందించగలుగుతోందనే నమ్మకము కలుగుతుంది. అది చేస్తున్నాము. ఇది చేస్తున్నామని మాటలు చెప్పినంతమాత్రాన ఏ మాత్రము న్యాయము కలుగదు.

కళాశాలల విషయములో ఒక అభ్యర్థన వుంది. ఏ ప్రభుత్వమైనా గ్రామాలకు నిర్లక్ష్యము చేస్తూ టౌన్స్‌లోనే కళాశాలలు పెట్టడాన్ని ప్రోత్సహిస్తున్నారు. మా నెల్లూరు టౌన్‌లో దొడ్ల కాశల్యమ్మ కాలేజీ అని పెట్టారు. వారు 3 లక్షలు డొనేషన్ యిచ్చారు. ప్రభుత్వం ఎంత యిచ్చింది? 10 లక్షల పైన యిచ్చినది. ఇంద్రభవనములాంటి బిల్డింగ్‌ని కట్టించారు. కాని మా ఉదయగిరి జూనియర్ కాలేజీకి లెక్చరులు వేసుకొనడానికి కూడ ఫండ్స్ లేవు అని అంటారు. All the staff in the Udayagiri College (six lecturers, Typists) have applied for transfer and the Collector wants to change the Principal. నెల్లూరు టౌన్ ఉదయగిరికి 60 మైళ్ళు. అక్కడకు పోయి చదువుకోవాలంటే ఎకనమికల్లీ బేక్‌వర్డ్ క్లాసెస్ వారి పిల్లలకు హాస్టల్స్‌లో సీట్స్ దొరకవు. షెడ్యూల్డ్ కాస్ట్స్ వారికే ఈ ప్రభుత్వ హయాములో గతి లేదు. మిగతావారి మాట ఏమి చెప్పాలి? టౌన్‌లోకి వచ్చి చదువుకొనలేరు. గ్రామ ప్రాంతాలలో ప్రభుత్వం సౌకర్యాలను కల్పించడం లేదు, కళాశాలలు వున్న చోట అదనంగా కళాశాలలు శాంక్షన్ చేయవద్దు. రూరల్ ఇంపాక్ట్‌తో గ్రామ ప్రాంతాలలో కళాశాలలు పెట్టండి, హైస్కూల్స్ పెట్టండి. అవసరమైతే రూల్స్‌ని రిలాక్స్ చేయండి. ఎకనమికల్లీ బేక్‌వర్డ్‌నెస్‌ని ఆధారం చేసుకుని చేయకపోతే టౌన్‌లో వున్నవారికే అనుకూలంగా వుండే విధానము అవుతుంది తప్ప గ్రామాలలో వున్న వారికి అవకాశం వుండదు. పంచాయతీ రాజ్ క్రింద వున్నవిగాని, మునిసిపాలిటీల క్రింద వున్నవిగాని ప్రభుత్వము క్రింద వున్న సంస్థలు గాని ఒకే చోటకు తీసుకు రావాలి. అప్పర్ ప్రైమరీ స్కూలును హైస్కూల్ చేయాలంటే డబ్బు కట్టాలని

బలపంతం చేయకూడదు గ్రైడ్‌ని బ్యాన్ చేయాలి. డొనేషన్ సిస్టమ్ బ్యాన్ చేయాలి. ప్రాకారు ఇన్‌స్టిట్యూషన్స్ వారు వి.ఇడి. సీటుకు రూ. 2500లు తీసుకునే విషయం పరిశీలన చేయించాలి. కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లును తెస్తున్నట్లు ఇప్పుడే అనౌన్స్ చేయాలని, యూనివర్సిటీ ఎఫైర్స్‌లో స్టూడెంట్స్ పార్టిసిపేషన్ వుండాలని మనవిచేస్తున్నాను. ఇప్పుడు కేటాయించిన డబ్బులో నూం ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్‌కే సరిపోతుంది ఈ బడ్జెటు యీ డిమాండు యిదే విధంగా కొనసాగితే వచ్చే మార్పు సున్న. 5-10 p. m.
న్యూడైరెక్షన్ యివ్వవలసిన అవసరముందని విద్యా మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండు మాకు సమ్మతంగా లేదని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సైదయ్య (గజ్వేల్):— అధ్యక్షా, విద్యా శాఖ మంత్రిగారు తెచ్చిన డిమాండును నేను పూర్తిగా బలపరుస్తున్నాను. నా గజ్వేల్ చాలా వెనుకబడిన తాలూకా. హరిజనులకు గిరిజనులకు చదువులు చెప్పిస్తామంటున్నారు. మా గ్రామాలలో సరైన స్కూల్స్ లేవు. కూలిపోయిన యిండ్లలో స్కూల్స్ నడుపుతున్నారు. వర్షా కాలములో ఎండాకాలములో స్కూల్స్ వుండవు. గ్రామాలో వుండే పిల్లలను ఉపారు చేయడానికి మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలి. వంతుకు చొప్పరి కాళ్లు ఆడించే అన్న లెక్కలో స్కూళ్లు వుండ వద్దు. గ్రామ గ్రామాలో స్కూళ్లు ఏర్పాటు చేయాలి. మా ఏరియాలో ఎక్కువ స్కూళ్లు ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను ఇక్కడనే టెక్నికల్ మంత్రి హయగ్రీవాచారి గారు వున్నారు. మా గజ్వేల్ తాలుకాలో టెక్నికల్ ఎడ్యుకేషన్ కొరకు వసతి ఏర్పాటు చేయాలి లేకపోతే మా పిల్లలకు కష్టం పట్టణాలలోనే పెడతామంటే కష్టం మా గజ్వేల్ తాలూకాలో తప్పకుండా జూనియరు కాలేజిని పెట్టాలి. పోయినసంవత్సరము ముఖ్యమంత్రి వెంగళరావు గారు వాగ్దానం చేశారు, కాని యింతవరకు లేదు. మాది వెనుకబడిన తాలూకా కాబట్టి తప్పకుండా కాలేజీయివ్వాలి. మా తాలూకాను అభివృద్ధి చేసి మా పిల్లలను చదివించే ఉపాయం చేయాలి. డి.ఇ.ఓ. వుంటాడు, నాజర్ వుంటాడు, ప్రతి వారము వచ్చి చెక్ చేయమనండి, జీతాలు ఎందుకు యిస్తున్నట్లు, పని చేయమని చెప్పండి. మొన్న వర్షాల వల్ల 400 యిండ్లు కూలిపోయినవి స్కూల్స్ కొరకు తీసుకున్నవి కూడ కూలిపోయినవి ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు అందరు దయచేసి స్కూల్స్ పెట్టించాలని కోరుతున్నాను. ఈ అవకాశము ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక నమస్కారములు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ. బి. వెంకటాస్వామి రెడ్డి :—అధ్యక్షా, మా సైదయ్యగారు యింత దీర్ఘమైన ఉపన్యాసం విద్యపైన యిచ్చారు, నన్ను ఎప్పుడు కలిసినా టాస్క్ ఫర్సు సంగతి అడుగుతారు. ఈ సంగతి చెప్పలేదు. ఇప్పుడు చెప్పినందుకు ధన్యవాదాలు

పోయే నిన్న ఉదయము నుండి యిప్పటివరకు ఎడ్యుకేషను డిమాండు మీద చాలా పు 18 మంది చాలా విలువైన సలహాలను యిచ్చి తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎన్నో నూతనమైనటువంటి సూచనలు చేశారు. వారందరికి ప్రభుత్వ తరపున ధన్యవాదాలు చెబుతున్నాను. సుందరయ్యగారు మాట్లాడుతూ తరువాత వెంకయ్యనాయుడు గారు వైండప్ చేస్తూ ప్రాథమిక విద్య విషయము లో అధిక ప్రాధాన్యం యివ్వవలసిన అవసరం ఉందని చెప్పారు. ఈ విషయము లో వారి అభిప్రాయాలతో మిగతా గౌరవ సభ్యులు చేసిన సూచనలతో ప్రభుత్వము తరపున నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ప్రభుత్వము యీ విషయములో అధికమైనటువంటి ప్రాధాన్యత యిచ్చి ఆరవపంచవర్షప్రణాళికలో యూనివర్సలైజేషను ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషనుకు సంబంధించినంతవరకు రాజ్యాంగములో యిచ్చినటువంటి ఆదేశానుసారం మాస్టరు ప్లాను తయారు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వముతో సంప్రదించి యునివర్సలైజేషను ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషను కోసం మంచి పోగ్రాం తీసుకుని ముందుకుపోవాలనే దృఢ నిశ్చయముతో ప్రభుత్వం వుంది. అయితే సుందరయ్యగారు చెప్పినట్లు లోపాలు లేకపోలేదు అమలు పరచడములో లోపాలు లేకపోలేదు. ఒనరుల లోపం దృష్ట్యా కొన్ని లోపాలు లేకపోలేదు అయితే కార్యాచరణలో వచ్చే యీ లోపాలన్నింటినిఅధిగమించి సరైన మధ్యస్థానాన్ని చేరుకోవాలనే వుద్దేశ్యము ప్రభుత్వానికి వుందని మనవి చేస్తున్నాను. ఈ విషయములో ఏ రకమైనటువంటి అభ్యర్థన ప్రభుత్వం చేయమని వారికి హామీ యిస్తున్నాను. ప్రాథమిక విద్యవిషయంలో అత్యధిక ప్రాధాన్యతయిచ్చినా స్కూల్ బిల్డింగ్సు లేవని చాలామంది చెప్పారు. అది వాస్తవం గుంటూరులాంటి పట్టణములో పూరి పాకలలో, రాటాకుపాకలలో చదువు పరిస్థితుల మధ్యన చాలాహీనమైనటువంటి పరిస్థితులలో ప్రాథమిక విద్యాలయాలు నడుపుతున్నారని ఒప్పుకోక తప్పదు. అయితే యిది వేలం ప్రభుత్వం యొక్క వైఫల్యత అనడానికి లేదు కొంత ఒప్పుకోవాలి. కొంత ఒనరుల లోపం అని ఒప్పుకోవాలి. ఉద్దేశములో వుండే లోపం కాదు. ఆచరణలో వుండే లోపం కాదు. మ్యాగ్నిట్యూడ్ ఆఫ్ ది ప్రాబ్లం దృష్ట్యా చూచినప్పుడు యీ పరిస్థితికి ప్రభుత్వానిదే బాధ్యత కాదు. అందరి బాధ్యత on war footing as suggested by Mr. Venkaiah Naidu తప్పకుండా ఫైట్ అవుట్ చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

Sri C. Janga Reddy:—How much money are you going to allot for this purpose.

Sri B. Venkatram Reddy :—Please bear with me to hear completely and if you are not able to get full information, you can then fight out...

Sri S. Jaipal Redd :—He is not fighting, He is asking how much amount you have allotted.

Sri B Venkatram Reddi:—I know Mr Jaipal you are adept in English and I too know some English.

(శ్రీ కె. జంగారెడ్డి :—మీ యిద్దరి ఇంగ్లీషు ఎటూ వచ్చు మాకు అక్కరలేదు.

(శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి :—ఆయనకు ఇంగ్లీషులో ఇవ్వండి. సంక్షేపంగా వుండేటట్లు అడగండి చెబుతాను. ప్రాథమిక విద్యాలయాల బిల్డింగ్స్ గురించి ఎంతవరకు నా డిమాండులో ఎలాట్ చేసినటువంటి ఎలాట్‌మెంట్ ఖర్చు చేస్తారో అని ఒప్పుకుంటాను. దానికి అంతర్గతంగా వుద్దేశాలు వున్నాయి. ఇటీవల ఏప్రిల్ 24 నాడు న్యూఢిల్లీకి వెళ్ళినప్పుడు కేంద్రమంత్రితో చర్చలు జరిపిన సందర్భములో ప్రాథమిక విద్యాలయాలకు బిల్డింగులు లేవని చెబితే, వారు వెంటనే ప్లానింగ్ కమీషన్ ప్రభుత్వంనుండి కొంత సహాయం రాబోతుంది. మీ రాష్ట్రానికి కోటి రూపాయలు బిల్డింగ్స్ కొరకు యివ్వడానికి అవకాశముంటుందని చెప్పారు. అందు కోటి రూపాయలు ఒక సంవత్సరములో వ్యయం చేస్తే మరల కొంత ఇవ్వగలుగుతాము. అనే మాట చెప్పారు. మే ఒకటవ తేదీలోగా స్టేట్ సర్వే ఆఫీసరును వేసి ఎక్కడెక్కడ బిల్డింగ్స్ కావాలో సర్వే చేయించండి అన్నారు. ప్రీ ఆఫ్ కాస్ట్‌మీ నైటు ఇస్తే మేము బిల్డింగ్స్‌కు గ్రాంటు ఇస్తాము. యు కెన్ గో హెడ్ విత్ ప్రోగ్రాం అని చెబితే నేను చాలా ఆనందంతో స్టేట్ సర్వే ఆఫీసరును అప్పాయింటుచేసి ఎక్కడైతే బిల్డింగ్స్ లోపం ఉందో అక్కడి సర్వే చేయించి ఈ కోటి రూపాయలు ఖర్చు చేయడానికి తగినటువంటి పద్ధతి ఆలోచిస్తే, ఇంకా ప్రభుత్వంనుంచి కొంత వ్యయం చేయవచ్చు అనే ఉద్దేశంలో ఆలోచిస్తే ఇది ఇంకా ఎకనమిక్ ఎఫెక్టివ్‌నెస్ 5-20 p. m.
మినిస్ట్రీలో క్లియరెన్స్ కావాలి. ఈ సంవత్సరం 50 లక్షలు ఇస్తామన్నారు. ఆ 50 లక్షలు వస్తాయనే ఆశతో వున్నాను. ఆ 50 లక్షలు రావచ్చు. ఆ 50 లక్షలు ప్రాథమిక విద్య పద్దు క్రింద, బిల్డింగులక్రింద కేటాయించిన మొత్తం, అభ్యుదయ ప్రాథమిక విద్యాసంస్థల కోసం కేటాయించిన మొత్తం, ఇతర వనరులను క్రోడీకరించుకొని, వాటిని సమన్వయం చేసుకొని సత్వరంగా ఈ బిల్డింగులకు ప్రోగ్రాం పెట్టుకోవాలనే ఉద్దేశం ఉంది. ఈ సంవత్సరం తప్పకుండా ప్రాథమిక విద్యాలయాలకు తగినంత బిల్డింగు గ్రాంట్సు ఏర్పాటు అవుతుందని, స్కూలు బిల్డింగు ప్రోగ్రాం విషయంలో గతంలో కన్నా ముందుకు సాగిపోగలమనే మాట మనవి చేస్తున్నాను. మనకు ఉన్న వనరులు అయితేనేమి కేంద్రప్రభుత్వంనుంచి తెచ్చుకోగల వివరాలు అయితేనేమి, ప్రాథమిక విద్యార్థుల ద్వారా వాలంటరీ ఏజన్సీల నుంచి పూల్ చేసేటటువంటివి అయితేనేమి ప్రాథమిక విద్యాలయాల బిల్డింగు ప్రోగ్రాంకు ఒక మంచి డిజైను ఇచ్చి ఏర్పాటు చేయాలనే ఉద్దేశం ఉందని మనవి చేస్తున్నాను. ఇది తప్పకుండా కార్యాచరణలో పెట్టి చూపించగలనని కూడా హామీ ఇస్తున్నాను. (శ్రీ రాజేశ్వరరావుగారు పాలసీకి సంబంధించినంతవరకు కొన్ని అభిప్రాయాలు వెలిబుచ్చారు. నేను వాటిలోని చాలా విషయాలతో ఏకీభవిస్తున్నాను. విద్యావిధానంలో ఈనాడు ఉన్న లోపభూయిష్టమైన పాలసీని ప్రభుత్వం ఏరకంగా మారుస్తుందనే ప్రశ్న వేసారు. మార్పు అనేటటువంటిదానిని

మౌలికంగా సూచన చేసే పద్ధతిలో పర్సింగం ముద్రించబడలేదనే విషయంలో నేను ఒప్పుకుంటాను. ఇందులో ఉన్న ప్రాక్టికల్ డిఫికల్టీస్ కూడా తమకు తెలుసు 24వ తేదీ మధ్యాహ్నానికల్లా మా ప్రసంగం కావాలని చెప్పి అన్నారు. అది మూడు భాషలలోకి ట్రాన్స్‌లేటు అయి ప్రింటు కావాలని మాకు ఆదేశం వచ్చింది మామూలు ఒరవడిన గడ్డస్తున్న ఆలోచన, ఆచారం ఉంది. దానివల్లనే ఇవన్నీ తయారుచేయవలసిన పరిస్థితి వచ్చింది. ఆ ప్రసంగములో మీరు నాకు ఇచ్చే అవకాశంలో కొంత సప్లిమెంటు చేసే అవకాశం ఉంటుందనే ఉద్దేశముతో ఆ విధంగా చేసాము. ప్రింటు చేసినటువంటి ఉపన్యాసానికి తోడు నేను తమ ద్వారా ఈ సభవారికి కొంత పాలసీకి సంబంధించిన విషయాన్ని విన్నవించుకొంటున్నాను. లోపం ఏదైనా ఉంటే క్షమించమని కోరుతున్నాను.

చాలామంది గౌరవసభ్యులు ఒకేషనలైజేషన్ 2 లెవెల్స్‌లో కావాలని చెప్పారు. శ్రీ వెంకయ్యనాయుడ గారు, సుందరయ్యగారు, రాజేశ్వరరావుగారు, శ్యామల రావుగారు—అంతా కోరారు. వృత్తి విద్యాపరమైన విద్య లేకపోతే ఈ కాలేజీలన్నీ పారంభించి ప్రయోజనం ఏమిటి ? మనం నిరుద్యోగ కర్మాగారాలను. తయారు చేయడం జరుగుతున్నదని అన్నారు. వారితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. వృత్తి విద్య అనేది హైస్కూలు లెవెల్‌లో అయితే నేమి, ఇంటర్‌మీడియట్ లెవెల్‌లో అయితేనేమి, కాలేజీ లెవెల్‌లో అయితేనేమి జోడించి నడపవలసిన అగత్యం ఎంతైనా ఉంది. లేకపోతే శ్రీ రాజేశ్వరరావుగారు అన్నట్లు మెకాలే ఇచ్చినటువంటి కాపిటలిస్టు సాంప్రదాయాలను పరిపాటించే విద్యా విధానమే అవుతుందనే మాట వాస్తవం, అయితే ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో ఖచ్చితమైన నిర్ణయంతో సాగిపోతున్నదని మనవిచేస్తున్నాను. ఏడవ తరగతి చదివే కుర్రవాడికి అప్పుడప్పుడే మెంటల్ యాటిట్యూడ్ బ్లోజం అవుతూ ఉంటుంది. మనం వడ్డన్నా ఒక సైకిలును పాడుచేయాలని చూస్తాడు. అంటే ఆ వస్తువుపైన అతనికి యాటిట్యూడ్ ఏర్పడుతున్నదన్న మాట. ఆవస్తువులు మంచివి కాని, చెడిపోయినవి కాని టాకిల్ చేసే అవకాశం, అతనికి ఉన్నటువంటి యాడిమెంట్స్‌ను తెలుసుకునే అవకాశం 7వ తరగతి నుంచి 10వ తరగతివరకు దొరికితే అతనికి ఉన్నటువంటి మెటల్ యాటిట్యూడ్ పోజిటివ్‌గా బ్లోజం అయి అతను ఒక టెక్నోక్రాట్ కావటానికి, అతని లోపల ఉన్న ఇన్నేట్ యాప్టిట్యూడ్‌కు మనం అవకాశం ఇచ్చినవాళ్లం అవుతాము. అందుకని ప్రతి స్కూలులో వీలైనంతవరకు వర్కుషాప్ పెట్టాలని లేకపోతే వర్కుషాపు దగ్గర ఉంటే అక్కడివారికి ఏదైనా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఉంది. ఇది వెంటనే ఈ సంవత్సరం నుంచే చేయడం అనేది వనరుల లోపం దృష్ట్యా వీలుకాదనే భయంతో ప్లస్ 2 స్టేజిలో అయినా ఒకేషనలైజ్డ్ ఎడ్యుకేషన్ ఇంట్రడ్యూస్ చేద్దామని ఉంది. వాచ్ రిపేరింగు, రేడియో రిపేరింగు ఎక్స్‌రే ప్లాంటు అపరేషను, లేబొరేటరీ టెక్నిషియన్ కోర్సు, అగ్రికల్చర్‌లో సెరి కల్చర్, ఆర్టికల్చర్, క్యాటరింగు

డొమిస్టిక్ సైన్సుకు సంబధించినవి, ఫోటోగ్రఫి, ఆటోమోబైల్ ఇంజనీరింగు-ఇటువంటివన్ని ఇంటర్మీడియట్‌లో పార్టు 3 క్రింద డైవర్సిఫైడ్ కోర్సులు ఏర్పాటు చెయ్యాలనే నిశ్చయం ప్రభుత్వం తీసుకున్నది.

ఆయితే నూతన ప్రభుత్వం వచ్చిన తరువాత మౌలికంగా తీసుకొని రావాలనుకున్న మార్పులకు ఒక స్వరూపం ఇచ్చేదానిలో ఉన్న ప్రపోసెల్‌లో ఉన్న జాప్యంవల్ల ఇంతవరకు అది ఎనౌన్సు చేయలేకపోయాము. 11.20 రోజులలో సిలబస్ వర్కవుట్ చేసి దీనికి సంబంధించినటువంటి ఎనౌన్సుమెంటు చేయబోతున్నాము. ఆగ్రికల్చర్ సైడు అయితేనేమి, మెడికల్ సైడు అయితేనేమి, ఇంజనీరింగు సైడు అయితేనేమి, ఒక్కొక్కదానికి ఒక్కొక్క అధికారి సిలబస్ వర్కు అవుట్ చేయడానికి వేసి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి ఒకేషనలైజేషన్ ఎట్ ప్లస్ 2 లెవెల్‌లో అంటే పోస్టు మెట్రిక్ లెవెల్‌లో ఇంట్రడ్యూస్ చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ సుందరయ్యగారు ఒక విషయం మనవిచేసారు. 10+5+3 అన్నారు 11+4 నుంచి 10+2+3 కి పోయింది, మళ్లీ 8+4+3 అంటున్నారు, ఈ అంకెల గారడీ ఏమి అయిందని అన్నారు. అదృష్టవశాత్తు ఈ దేశంలోకల్లా మన రాష్ట్రమే 10+2+3 అనేటటువంటిది ఇంట్రడ్యూస్ చేసినది మొట్టమొదటి. 10+2+3 నుంచి డైవర్టు అయి 8+4+3 కి కాని మరొక అంకెకు కాని పోయేటటువంటి ఉద్దేశం ప్రస్తుత ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను. 6 వ 5-30 p. m.
తరగతి వరకు వచ్చి ఆ తరువాత 3 ఇయర్సు సెకండరీ ఎడ్యుకేషను పెట్టి తరువాత ప్లస్ 2 స్టేజి, ఆ తరువాత యూనివర్సిటీ స్టేజి ఉంటే బాగుంటుందని శ్రీ సుందరయ్యగారు అన్నారు, శ్రీ రాజేశ్వరరావుగారు కూడా ఒక మాట అన్నారు. ఈ రాష్ట్రంలో ఒకేషనలైజేషను పెట్టి యావద్భారత దేశానికి ఒక దారి చూపించే పద్ధతి ఎందుకు ఆలోచించకూడదని అన్నారు. అవి కూడా ఆలోచిస్తున్నాము. ప్లస్ 2 స్టేజిలో ఒకేషనలైజేషను పెట్టి-పీలైతే ఇది 3 ఇయర్సు చేసి-ఒక ఎసోసియేటెడ్ డిగ్రీ పెట్టి వెర్టికల్ మొబిలిటికి ఏర్పాటు చేయాలనే ఉద్దేశం కూడా ఉంది. అయితే దీనిలో కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. దీనిని యూనివర్సిటీలు రికగ్నయిజు చేయాలి. ఇది ఆల్ ఇండియా పాటరన్‌తో సమానంగా పోవాలి. ఈ రాష్ట్రం నుంచి విద్యార్థి మరొక రాష్ట్రానికి పోతే ఆ విద్యార్థి రికగ్నయిజు కాబడాలి. దీనికి కొంత సైము తీసుకొంటుంది. కనుక ఈ సంవత్సరం మౌలికంగా ప్లస్ 2 లోనే ఒకేషనలైజేషను ఏర్పాటు చేస్తాము. 10+2+3 నుంచి ఈ రాష్ట్రంలో విద్యా విధానం డైవర్టు అయ్యే అవసరం లేదని మనవి చేస్తున్నాను.

కొంతమంది గౌరవ సభ్యులు కరిక్యులం విషయంలో చెప్పారు. మా పోతుల చిన్న చెప్పాడు. పిల్లలు మోయలేనంత బరువుతో పుస్తకాలు మోసుకు పోతున్నారు. అని. అది వాస్తవం. సిలబస్‌లో మార్పు రావలసిన అవ

సుం ఎత్తైనా ఉన్నది. కిలోలు రిపైజు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది ఈ సెక్ట్స్ బుక్ లోడ్ విద్యార్థులకు తగ్గించాలనే ఉద్దేశం కూడా ఉన్నది నికి ఉన్నదని మనవి చేస్తున్నాను. ఒక విద్యార్థి మనస్సు ఒక గంట పెట్టడానికి, తర చేశాలలో, మిస్టర్ రాజేశ్వరరావు అన్నట్లుగా 3 గంటలు శ్రమతో పనిచేసే అవకాశం కలగాలి ఉదయం బయటకి పోయిన తరువాత ఉదయం 9 ను పర్యవేక్షణ చేయడానికి ఉండాలి ఈ నాడు ఎస్ ఎస్. ఎల్ సర్టిఫికేటు తీసుకొని, ఇంటర్ మీడియట్ సర్టిఫికేటు తీసుకొని, బి ఏ సర్టిఫికేటు తీసుకొని పోయినా ఎటువంటి ట్రైనింగ్ లో ఏదైనా మేనేజరు ఉద్యోగమో, లేకపోతే సూపర్వైజర్ ఉద్యోగమో దొరుకుతుందో అని ఎదురుచూస్తూ ఉన్నారు. లేకపోతే వాళ్ళకాళ్ళ మీద వాళ్లు బతకలేకపోతూవున్నారు. అందువల్ల ఈ పరిస్థితి ఉండకూడదు అనే ఉద్దేశ్యంతో వీలైనంతవరకు సెక్ట్స్ బుక్ లోడ్ తగ్గించి ఇతర ఎక్స్ పనరైజేషన్ కు రిపోర్ట్ ఇవ్వాలని చెప్పి విద్యార్థులకుమనస్సు పైన ఉండే బరువు తగ్గించాలి అనే ఉద్దేశము కూడా ప్రభుత్వానికి వున్నదని అందులో కూడా మంచివైన మార్పులు తీసుకు రావాలి అనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను ఐతే ఎగ్జామినేషన్స్ గురించి కొంతమంది చెప్పారు ఇంతకుముందు కొన్ని ప్రశ్నలు వచ్చినప్పుడు కొన్ని కాల్ ఎటెన్షన్ మోషన్స్ వచ్చినప్పుడు మరి మిన్నీడు వెంకయ్య నాయుడుగారు ఒక ప్రశ్నపత్రానుమీద చర్చ జరిపి నప్పుడు గాని చాలా సార్లు వచ్చాయి. ఒక్కమార్కు తక్కువ అయితేనే మరి ఆ విద్యార్థి పనికి రాకుండా పోతాడా అని ఈ పరిజ్ఞాన విధానం మనకు తెలిసి సిటువంటి విషయమే తరతరాలనుంచి ఒక లెగసీ లాగ వచ్చినటువంటి ఒక దురదృష్టకరమైనటువంటి విధానం ఈ విధానంలో మళ్లీ ఈ మధ్య గతములో ఉన్నటువంటి ప్రభుత్వం ఎగ్జామినేషన్స్ సిస్టమ్ మార్చి నాన్ డిటెన్షన్ స్కీమ్ పెట్టాలి అని చెప్పి ఎక్కడికి పోయినా ఉపాధ్యాయులు అంతా కూడుతున్నారు. ఈ మధ్య విద్యార్థి సంఘాల వారు కూడా చిత్రంగా ఉంది నాన్ డిటెన్షన్ సిస్టమ్ పోయి డిటెన్షన్ సిస్టమ్ పెట్టాలి అని అడుగుతున్నారు ఇది కొంత వరకు సబబేమో ఒక వేళ విద్యార్థి సంఘాలు అన్ని కూడా లేదా తలిదండ్రుల సంఘాలు అన్నీ కూడా అట్లా వచ్చినట్లయితే వెంకయ్యనాయుడుగారు అన్నారు ఏమని అంటే ఏ మార్పులు చేసినా విద్యార్థులను ఇన్వాల్వ్ అయ్యేవారిని అందరిని సంప్రదించి లేక వారి అభిప్రాయాలు తీసుకొని చేస్తే బాగుంటుందని వారి అభిప్రాయాలు తీసుకొని చేసుకునే ఉద్దేశంతో ఇంకా ఫైనల్ గా ఒక డెసిషన్ తీసుకోలేదు గాని తిరిగి డిటెన్షన్ స్కీము పెట్టడం గాని లేదా 7 వ తరగతి నుంచి ఆ కుర్రవాడు 10 వ తరగతి లోకి పోయే లోపుగా స్కూల్ ఫైనల్ గా ఉండి స్టూడెంటు అన్ రెస్టుకి హెల్ప్ చేసే పరిస్థితి లేకుండా ఎప్పటికప్పుడు ఎన్యువల్ ఎగ్జామినేషన్స్ లోపుగా మంచి క్వొశ్చన్ పెట్టి ఎస్. ఎస్. ఎల్. సి రిజల్టు మనమందరము చదువుకున్నప్పుడు ఏ రకంగా ఉన్నదో ఆ రకంగా 7 వక్లాసు నుంచి 10 వక్లాసు వరకు కూడా ఫెయిల్ ఫార్మేషన్స్ రిజిల్టు ఒకటి ఏర్పాటుచేసి అతనికి 8 నుంచి 9 నుంచి వచ్చిన మార్కులు వెయిటేజి ఎస్. ఎస్. ఎల్. సి. కి వచ్చేటట్లుగా ఒక 25 పర్సంటు అయినా చేయాలి

అని చెప్పి ఉద్దేశము ఉన్నది. అయితే ఈ ఏసిరాయి అన్నీ డా ందులో ప్రాదవరచక పోవడానికి కారణం ఏమిటి అంటే గౌరవ శ్రీ్యలు ఒక్కొక్కరు ఒక్కొక్క అభిప్రాయాలు కూడా కొంత తెలుసుకోవాలి అని ఎక్స్యూజ్ మీ అంటూ ఉండటంవల్ల కన్సెల్ చేటివ్ కమిటీ ఏర్పాటు అయినా తరువాత ఇ పబ్లిక్ అభిప్రాయాలు అన్నీ కూడా పెట్టి అందరి ఉద్దేశానికి సరిపోయిన పద్ధతిలో ఎగ్జామినేషన్ సిస్టమ్ రిఫారమ్ చేస్తే బాగుంటుందనే ఉద్దేశముతో ఈ ప్రసంగంలో ఈ విషయం జోడించడం లేదుగాని ఆధ్యక్షా, నేను ఈ సభాముఖంగా తమ ద్వారా ఈ పాలసీకి సంబంధించిన విషయంలో మనవి చేస్తున్నాను, ప్రతిపక్ష ప్రాథమిక విద్యలో అభ్యుదయ ప్రాథమిక విద్యాసంస్థలకు చెందిన గౌరవ సభ్యులు కొంతమంది అభ్యంతరాలు వెలిబుచ్చినారు, కొంత మంది ఎద్దేవాలు వెలిబుచ్చినారు, అభ్యంతరాలు వెలిబుచ్చినవారికి నేను ఒక విషయం మనవి చేస్తున్నాను, ఈ 670 మంది ఉపాధ్యాయులకు ఏ సత్యసాయిబాబా పుస్తకాలుగా తర్ఫీదు చేయాలి. అని లేదు కదా తమ్మారా ఈ పాఠశాల ద్వారా సత్యసాయిమత ప్రచారాన్ని ఈ పాఠశాల ఉపయోగించుకోవాలి అనేదురుద్దేశం మాత్రం సభ్యులకు ఎన్నడూ లేదని మనవి చేస్తున్నాను, కాని ఈ నాడు మన స్కూల్స్ని కొంత చూసినట్లయితే కాన్వెంటు ఎడ్యుకేషన్ కోసము ఎంత మంది పరుగులెత్తి పోతూ ఉన్నారో మీరు చూస్తూనే ఉన్నారు, పబ్లిక్ స్కూల్స్లో చేర్చాలి అనే ఉద్దేశంతో ఎంత మంది పరుగు లెత్తి పోతూ ఉన్నారో మీరు చూస్తు ఉన్నారు. ఒక రిక్షాకార్మికుడు ఒక కల ఇంటి బిడ్డను రిక్షాలో ఎక్కించుకొని ఒక కాన్వెంటు స్కూలుకి తీసుకు పోయి అక్కడ దిగబెట్టినట్లయితే అక్కడ ఉండేటటువంటి యూనిఫారమ్ అక్కడ ఉండేటటువంటి పద్ధతి అక్కడ ఉండేటటువంటి క్రమశిక్షణ చూసి నా బిడ్డకి కూడా ఇలాంటి చదువు ఎందుకు రాకూడదు అని చెప్పి అన్నటువంటి ఆవేదన, ఆకాంక్ష మరి ఆలోచన అతనికి స్ఫూర్తిస్తూ ఉంటాయి, అదే ఒక పబ్లిక్ స్కూలుకి డ్రైవ్ చేసుకొని పోయే కారు డ్రైవరు తన బిడ్డకికూడా ఇలాంటి స్కూలింగుకి ఎందుకు అవకాశం మార్గం ఉండకూడదు అని ఆవేదన పడుతున్న సందర్భాలు లేకపోలేదు. కాబట్టి ఈ దేశంలో ఉండే టటువంటి పేద ప్రజానీకానికి అంతటికీ కూడా సరిఅయిన ఎడ్యుకేషన్ కావాలి. అక్కడ ఆ ఎడ్యుకేషన్ ఎందుకు పోతున్నారంటే అక్కడ ఆ స్కూల్స్లో క్రమశిక్షణ కనబడుతూ ఉంది. అక్కడ ఒక రకమైన ఆకర్షణ కనబడుతూ ఉంది. ఒక రకమైన యూనిఫారమ్ కనబడుతూ ఉంది. అక్కడ యూనిఫార్మిటీలో ఉన్న ఆదర్శం ఆకర్షణ ఆ డిసిప్లిన్లో ఉండే ఆకర్షణ కూడా వాళ్లకు కనబడుతూ ఉంది. అలాంటి విద్య కేవలం పేదవారు కాబట్టి వారికిడినై అవుతున్నది కాబట్టి అట్లాంటి ఆదర్శమైన పద్ధతినే గ్రామాలలో ఉండే విద్యాలయాలు కూడా నడపాలి అనేటటువంటి సదుద్దేశంతో—రెండవది, గ్రామంలో తమకు తెలుసు ఎంత మనం కాదన్నా అక్కడ ఈ కుల వ్యవస్థ అనే మహమ్మారి ఈ కులవ్యవస్థ అనేటటువంటి పిశాచి సమాజాన్ని ముక్కలుగా కోసి భాగ్యవంతులు పేదలు అనేటటువంటి భేదాలు కాదన్నా కూడా ప్రతిబింబించే పద్ధతిలో ఈ సమాజం నడుస్తూ ఉన్న పరిస్థితులలో

ఒక కల ఇంటి బిడ్డ గట్టిగా మెరుగుగా తళతళలాడేటటువంటి డ్రెస్ వేసుకొని అక్కడికి మరి హరిజన బాలుడు లేదా పేద విద్యార్థి చిరిగిపోయిన గుడ్డలతోపోతే అతనిని చిన్ననాటినుంచే చిన్నచూపు చూసేటటువంటి ఒక మనస్తత్వం రాకూడదు అని చెప్పి అట్లాంటి పరిస్థితిలో ఈ దేశంలో ఉండేటటువంటి బిడ్డలు అంతా కూడా ఒకటై ఇది సర్వమానవ సౌభ్రాతృత్వంకోసం మనం అందరము కూడా పాటు పడాలి అనేటువంటిమాట చిన్ననాటినుండి వారికి వచ్చేటట్లుగా చేయాలని చెప్పి ఉద్దేశంతో ఈ ఆదర్శ పాఠశాలలో యూనిఫారమ్ కావాలని చెప్పి అనుకుంటున్నాము.

శ్రీ పూల సుబ్బయ్య :—కల ఇంటి బాలుడు పేద బాలుడు వారు ఇద్దరు కూడా సమానంగా ఉండాలి అనే విషయం పాఠశాల ద్వారానే వస్తుందా ? అసలు అటువంటి దానికి అవకాశాలు ఇక వేరే ఏమీ లేవంటారా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—అధ్యక్షా, సుబ్బయ్యగారు చెప్పినటువంటి మాట కూడా కరక్టే, ఎట్లా అంటే కేవలం చిన్నప్పటినుంచీ ఆ స్కూలులో ఉంటే మారుతుందా అంటే మారదు, పరిస్థితులు మారాలి. వారియొక్క స్థితిగతులు మారాలి. స్థితిగతులుమారిననాడు గాని ఆ తారతమ్య భేధాలు పోవు. కాదని నేను అనడం లేదు. వారి పాయింటు కరెక్టు. అయితే మానసికంగా ఒక రకమైనప్రవృత్తి రాకూడదు అనే యూనిఫారమ్.It is small instrument in that. I do not say that we are gaining everything within it or we are achieving complete socialism out of it, I mean to say, that there should not be a difference between one student and the other student and that psychology should not develop from the boyhoed, that is all. అందుకని దీనివల్లనే దరిద్రమంతా పోతుందని లేకపోతే భాగ్యవంతులు పెద్దవాళ్ళు అవుతారని, పేదవాళ్ళు భాగ్యవంతులు అవుతారని సమానత్వం వస్తుందని అంటే అదిమాత్రం కరెక్టుకాదు. నేనుఒప్పుకుంటాను. కాకపోతేవాళ్లమానసిక ప్రవృత్తిలో అందరూ సమానంగా ఉండేందుకు మనం ప్రయత్నం చేయాలి, అది దోహదం అవుతుందని, జస్టుస్మాల్ ఇన్స్ట్రుమెంట్, అదిచేయడం తప్పులేదనుకుంటాను, అందువల్ల వాళ్లందరకు యూనిఫారం ఇవ్వాలని అనుకుంటున్నాము.మన విద్యార్థులలో ఫిజికల్ ఎక్సర్సైజెస్ లేకపోవడంవల్ల ఆరోగ్యానికి ప్రాధాన్యత లేకపోతున్నది వాళ్లకు ఎక్సర్సైజెస్ చేయించాలి, యోగ ఎక్సర్సైజెస్ గానీ, ఇతర డ్రిల్ గానీ చేయించాలి, ఏడున్నరకు వాళ్లకుమిల్కు ఇచ్చి పంపించి 9.00 గంటలకు వాళ్లు తిరిగివచ్చాక మామూలు పాఠ్యప్రణాళికతో పాటు మోరల్ ఇంస్ట్రక్షను చేయాలని గానీ మత బోధన చేయాలని కాదు, బైబిల్ నుండి గానీ కోరాన్ నుండిగానీ గీత నుండిగానీఎందులో మంచి ఐనా సరే మంచి నీతికథలు రూపంలో మోరల్ ఇన్స్ట్రక్షను చేయాలనిగానీ మత ప్రచారం చేయాలని ఉద్దేశ్యం కాదు. అట్లాంటి ఉద్దేశ్యం ఉంటే ఆ ఆదర్శ పాఠశాలలకు నేను వప్పుకోవడం జరగదు.

Sri S. Jaipal Reddy:—Sir, the Government have been sending the Teachers.....

Sri B. Venkataramma Reddy:— Sir, in the end if you are not getting the proper answer, you can question me. I understand your point నేను దానికి జవాబు చెబుతున్నాను, అయితే గౌరవసభ్యులు అందరికీ ఒక విషయం మాత్రం దయచేసి గమనించాలి. ఈ ప్రైవేట్ ఫీల్డుకు ఎందుకు ఇస్తున్నారు అని, ఆయన గురించి చాలా మంది చాలా రకాలుగా వీటూ వింటూ ఉంటారు, నేను కూడా వింటున్నాను. అక్కడికి పోవడానికి కారణం ఏమిటంటే ఆయనతో పాఠాలు చెప్పించాలని ఉద్దేశం కాదు, ఆయనతో పాఠాలు చెప్పించడం కూడా ఒప్పుకోలేదు. అయితే ఆయన వాళ్లకు ఎడిక్షన్ వచ్చాడు, ఏమిటో వాటితోఆయనకు సంబంధంలేదు. మేము టీచర్సుతో పాఠాలు చెప్పించాము గౌరవసభ్యులు కూడా ఒకసారి వెళ్లి చూసివచ్చినట్లయితే సంతోషిస్తాను. వాళ్లి చూడాలని అనను, వారు వ్యతిరేకిస్తే కూడా సంతోషిస్తాను, అక్కడ ఒక విద్యాలయం నడుపబడుతున్నది. ఆ కాలేజీలో హింసామత బోధన ఏమీలేదు అన్ని మతాలతు సంబంధించిన గుర్తులు ఆ కాలేజి ఎంబ్లెమ్‌లో ఉన్నాయి. ఆ కాలేజీలో విద్యార్థులందరూ చాలా ఆదర్శంగా చదువుకోడం, చాలా డిసిప్లిన్‌గా ఉండడం జరుగుతున్నది. ఒక హాస్టలు వాళ్ళకయి వాళ్ళు నడుపుకుంటున్నారు. హాస్టలులో 125 రూపాయలకన్నా ఎక్కువ అవడం లేదు, అక్కడ చాలా ఆదర్శప్రాయమైన పద్ధతులలో కాలేజి నడుస్తున్నది. అక్కడ ఆ కాంపస్ వాతావరణం, ఆ హాస్టలులో ఉండే అవకాశాలు ఇక్కడి టీచర్సుపోయి ఆ విద్యార్థులను వారు చేస్తున్న సోషల్ సర్వీసును చూస్తే ఒక చిన్న ఇమ్‌పేక్టు మెంటల్‌గా పడుతుందేమో అని గాని ఈ 10 రోజులలో ఉపాధ్యాయులు పోయి ట్రాన్స్‌ఫారం అయిపోతారని గానీ బాబాలు అవుతారని గానీ ఉద్దేశ్యంకాదు. ఒకవేళ ఉపాధ్యాయులు మారాలంటే 10 రోజులలోనే మారే అవకాశం ఉంది గాని That will be just for a change and impact. That is all. అంతేగాని ఇక్కడ మన ట్రాయినింగ్‌లో మోరల్ ఇన్‌స్ట్రక్షన్ లేక కాదు. వాళ్ళకు సామర్థ్యం లేదనే ఉద్దేశ్యంకాదు. అది ట్రాయినింగ్ ప్రోగ్రామ్ గురించి కేవలం Just for a change to see the atmosphere, to see how the College is being run there and to see how the serene atmosphere exists there. అది ఇక్కడ కూడ మన స్కూల్సులో ఉంటే బాగుటుందనే ఉద్దేశ్యంతో చూపించడమే. గౌరవసభ్యులు ఎవరయినా చూడ దలచుకుంటే, లేదా ఈసారి ఎదన్నా ట్రాయినింగ్ జరుగుతుంటే ఆ ట్రాయినింగ్ క్యాంపుకు సభ్యులు ఎవరయినా వెళ్ళి అందులో పొరపాటు ఉందంటే తప్ప కూండా మానివేద్దాము. అక్కడేకాదు ఎక్కడయినా ఏదన్నా మంచి పర్యాటు ఉందంటే కూడా అక్కడికి తీసుకువెళ్లి ఈ ట్రాయినింగ్ ఇప్పించడానికి నిర్ణంగా

ఉన్నాము. కాకతాళీయంగా అక్కడ ఈ ఏర్పాటు జరిగింది. అక్కడ కొన్ని వసతులు చేయడంవల్ల అక్కడికి తీసుకువెళ్ళడం జరిగింది గానీ వైట్‌ఫీల్డుకు తీసుకు వెళ్ళి బాబా [illegible] పర్మిత్యేకంగా ట్రీమతో చేయించడం మాత్రం కాదని మనవి చేస్తున్నా . ఊటీ టోయిన్‌బీ కాన్వెంపుకు వెళ్లినప్పుడు స్మృతిపథ సభ్యులు [illegible] సభ్యులు గానీ ఎవరూ చూడదలచుకుంటే తప్పకుండా ఏర్పాటు చేస్తా . మీరు చూడాలి అభ్యంతరకరం అంటే తప్పకుండా మానిపేద్దాము మీరు ఎక్కడడిగినా అలాంటి సెక్రటరీ ఎట్సెట్రా సెట్రా ఉన్నచోటు ఆదర్శమైన చోటు ఉన్నదంటే అక్కడికి పంపించడానికి కూడా సిద్ధం. దీనిలో హార్డు అండ్ ఫాస్టు రూల్ ఏమీలేదు నిర్దిష్టమైనటువంటి ఒక అభిప్రాయం లేక ఒక ఆబ్జెక్టివ్ ఒపీనియన్ ఉండడానికి అవకాశం లేదు.

(శ్రీ పి. సుందరయ్య:— నా ఉద్దేశ్యం అక్కడికి పంపిస్తే మన ఉపాధ్యాయులు అంతా చెడిపోతారని కాదు. అనవసరంగా సాయిబాబా ఒక దేవుడని ప్రచారం జరుగుతున్నది. అ ప్రచారానికి మీరు తోడ్పడవద్దని మా కోరిక. మీ ప్రభుత్వం తరపున ఎప్పుడయితే దర్శనం అని పంపిస్తున్నారో ఈ సాయిబాబా దేవుడు చాలా ఆదర్శప్రాయంగా నడుపుతున్నాడని మీరు పరోక్షంగా ప్రచారం చేస్తున్నారు. దానికి అవకాశం లేకుండా పంపవద్దని మా కోరిక.

Sri S. Jaipal Reddy:—Sir, a statment has been made that the model schools in Anantapur district will be run under the direct supervision of Sri Satya Sai Baba. How does the Government explain this?

(శ్రీ ఖి. వెంకటరామారెడ్డి: అయన నేరుగా అవి నడపడంలేదు. వారు కొన్ని సేవా సమితులు పెట్టారు, ఆర్. ఎస్. ఎస్.వారు పెట్టారు. మిషనరీ వాళ్లు పెడుతున్నారు ఎవరు పెట్టినా కూడా మనం ఇస్తున్నాము. దాంట్లో ప్రశ్న లేదు. ఒక ఆదర్శమైన పద్ధతిలో సేవా సంస్థలు ఎవరయినా ఆఫరు చేస్తున్నారు. బాలవికాస్ అని వేరు పెట్టి వాళ్లు కొన్ని సంస్థలు నడుపుతున్నారు. ఇప్పుడు హైదరాబాదులో కూడా కొన్ని సంస్థలు నడుపుతున్నారని విన్నాను. అవి గౌరవ సభ్యులు వెళ్ళి చూడాలి అభ్యంతరకరంగా ఉందని చెబితే మనం మానుకుందాము. కానీ ఆ సమితులు ఎంతో నడుపుతున్నవి కావు ఆయన తరపున కొంతమంది వాలంటీర్సు వచ్చి ఆ సేవా సమితులు నడుపుతామని అన్నారు ట్రయిన్డ్ టీచర్స్ ఉన్నారు కాబట్టి అభ్యంతరకరంగా ఉండని సభ్యులు చెబితే నేను దానికి ఒప్పుకుంటారో ఉంటారు వాళ్లు ఒక్కళ్ళే కాదు, క్రిష్టియన్ మిషనరీస్‌కు ఇస్తున్నాము, ముస్లిం ఆర్గనైజేషన్సుకు ఇస్తున్నాము. రామకృష్ణ మిషన్‌కు ఇస్తున్నాము. దాంట్లో హార్డ్ ఆండ్ ఫాస్టు రూల్ ఏమీలేదు. స్పిరిట్యువల్ ఎడ్యుకేషన్ అవసరం అనేటువంటి మాట మాత్రం మీరు నాతో ఏకీభవిస్తారని అనుకుంటున్నాను. ఎట్లాగంటే మతంతో ప్రమేయం లేకుండా మోరల్ ఇన్‌స్ట్రక్షన్ అనేది చిన్ననాటి నుంచి ఉండడం మంచిదనే ఉద్దేశ్యంతో తప్ప వేరే ఉద్దేశ్యం మాత్రం ఏమీలేదు. మధ్యాహ్నం భోజనములకు సంబంధించి

ఇంతకుముందుకు ఇప్పటికి 11 లక్షల రూపాయలు ఆవనంగా ఖర్చుపెడుతున్నాము. అయితే అది చాలదు. ఇప్పుడు ప్రాథమిక విద్యాలయాలన్నిటిలో ప్రోగ్రెసివ్ గాను, ఆదర్శపాఠశాలలో కంపల్సరీగాను మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నాము. ఇతర సంస్థలతో కాంటాక్టు చేయడం జరుగుతున్నది. దీనిని ఇంకా విస్తృతం చేయాలనే ఉద్దేశ్యం ఉన్నది. ఈ మధ్యాహ్నం భోజన ఏర్పాటు ప్రయోజనకరంగా ఉండేట్లు ఇంప్రూవ్ చేస్తున్నాము. బడి లేనటువంటి కేంద్రాలకు సంబంధించి 1976-77లో 982 కేంద్రాలు ఏర్పాటుచేసాము. 1977-78 లో 1024 ఏర్పాటు చేశాము. మిగతా కేంద్రాలలో ఈ సంవత్సరం ఏర్పాటుచేయాలనే ఉద్దేశ్యం మాత్రం ఉన్నది. ఎక్కడయినా బడిలేని కేంద్రాలలో గరయిన బడి లేదని గౌరవ సభ్యులు చెప్పినట్లయితే అవి కూడా వెంటనే తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆశ్రమ పాఠశాల విషయంలో గౌరవసభ్యులు సి. ఎన్. రెడ్డిగారు చెప్పారు, ఆశ్రమ పాఠశాలలు చాలా బాగా నడుస్తున్నాయని నిన్న గౌరవసభ్యులు చెప్పారు. సి, ఎన్. రెడ్డిగారు చూసిన పాఠశాల బాగా నడవక పోతూండవచ్చు. దూర ప్రాంతాలలో, రవాణా లేనటువంటి ప్రాంతాలకు ఎక్కువ మంది పోయి ఇన్స్పెక్టు చేసే అవకాశం కనపడకపోయి ఉండవచ్చు. తప్పకుండా ఆ లోపాలు సరిదిద్దుతామని మనవి చేస్తున్నాను. ఆశ్రమ పాఠశాలలు ముఖ్యంగా ఏజన్సీ ఏరియాలో యింకా బాగా నడపవలసిన అవసరం ఉంది. తప్పకుండా ఈ ఆశ్రమ పాఠశాలలు సరైన పద్ధతిలో నడిచేట్లు చూస్తామని మనవిచేస్తున్నాను. వయోజన విద్యకు సంబంధించి శ్రీ పాత్ రెడ్డిగారు ఇంకా కొంతమంది కట్ మోషన్ ఇచ్చారు వయోజన విద్య విషయంలో ఈ ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడం లేదని. వయోజన విద్య విషయంలో ఇంతకుముందు కొంతమట్టుకు శ్రద్ధ తీసుకోని మాట వాస్తవమే. కాని ఏప్రిల్ నెల నుండి వయోజన విద్య విషయంలో ప్రభుత్వం చాల శ్రద్ధతో ముందుకు సాగిపోతున్నది. ఢిల్లీ ఏప్రిల్ ఆఖరి వారంలో వెళ్లినప్పుడు ఆంధ్రప్రదేశ్ వయోజన విద్యాకేంద్రాల విషయంలో వెనుకబడిపోతున్నది. 5 సంవత్సరాలకు సరిపడేనంత డబ్బు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము, మీరు ఒక డైరక్టరేటుని పెట్టండి, ప్రాజక్టు ఆఫీసర్లను పెట్టండి, జిల్లాకు కనీసం 300 కేంద్రాలు పెట్టండి, అని కేంద్రంవారు చెబితే ఇక్కడ ఉన్న జిల్లా విద్యాశాఖాధికారులందరిని పిలిచి సమావేశం ఏర్పాటు చేసి ప్రతిజిల్లాలో ఈరకంగా ఈ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఏర్పాటు చేయని వారిపై చర్యను తీసుకుంటామని చెప్పి, ఈరకంగా కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తే పోయిన నెలలో కేంద్రవిద్యామంత్రి సుందర్ గారు ఏమన్నారంటే 2 సంవత్సరాలకు మాత్రమే నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము అన్నారు. ఇదేమిటి స్వామీ మీ మాట నమ్మి మేము 6,000 కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నాము. ఇది చాలా చారుణంగా ఉంది. ఈవేళ మీరు రెండు సంవత్సరాలకు మాత్రమే ఏర్పాటు చేస్తాము అంటున్నారు, పరే పోనీ అంతవరకైనా వా 5-30 p. m.

ఫరవాలేదు ముందుకు సాగిపోతాము –we can gear up further-అనే ఉద్దేశముతో ఒంగీకరించి ఆ రకంగా ప్లాన్ తయారు చేసి, వారు మేము స్టేట్ ఎడ్యుకేజరీ బోర్డు ఫర్ ఎడల్ట్ ఎడ్యుకేషను ఏర్పాటు చేయడంలో జాప్యము చేస్తున్నాము అంటే ఆ బోర్డును ఏర్పాటు చేశాము. పది రోజులనాడు బోర్డు మీటింగు ఏర్పాటు చేస్తే అక్కడ నుండి డైరక్టరుగారు వచ్చి ఈ సంవత్సరం వరకే మేము ఇస్తాము, అది కూడా 50 శాతం ఇచ్చే పరిస్థితి ఉంటని చెప్పి అన్నారు. మేము జిల్లా మొత్తముగా స్టేటిక్‌గా, స్పారాడిక్‌గా ఎక్కడ వీలైతే అక్కడ, ఎవరు ముందుకు సాగి వస్తే వారికి అవకాశం కల్పినచోటల్లా వయోజన విద్యా కేంద్రాలను ఏర్పాటు చేస్తే, జిల్లాలో ఉండేటటువంటి సమితులలో ఒక సమితిని మాత్రమే ఏర్పాటు చేసుకొని సమితిలోని కేంద్రములో పెట్టాలి, అది కూడా 11 జిల్లాలకు మాత్రమే మేము ఇస్తామని చెప్పి వారు అన్నారు. దీనికి మేము అభ్యంతరము చెప్పాము. ఇది చాలా అన్యాయం. జిల్లాలో ఎక్కడయినా సరే వయోజన విద్యా కేంద్రములు పెట్టేటటువంటి అవకాశం కలగాలి. ఒక గ్రామములో వయోజన విద్యా కేంద్రము ఉంటే దానిని చూసి ప్రక్క గ్రామాలలో ఉండేవారు ఉత్సాహముతో ముందుకు వచ్చే అవకాశాలు ఉంటాయి కాబట్టి డిస్ట్రిక్టు–వైడ్‌గా మేము పెడతామని ప్రపోజల్సు తెలియజేస్తూ, మీరు అయిదు సంవత్సరాలకు ఇస్తామని అని చెప్పి కనీసం రెండు సంవత్సరాల కయినా ఇవ్వకుండా వెనక్కుపోవడం అన్యాయమని చెపుతూ కేంద్రానికి ఒక లేఖ వ్రాశాము. అందుకని ఈ వయోజన విద్య విషయంలో మేము అనుకున్న రకంగా ఈ బడ్జెటుకు సంబంధించినంతవరకు, కేంద్రము నుండి డబ్బు వస్తుంది అనే ఆశతో, డబ్బు కేటాయించామని కోరలేదు. ఏది ఏమైనా అనుకున్న కార్యక్రమం ప్రకారం ముందుకు సాగదలచుకున్నాము. ఈ 11 జిల్లాలలో అనుకున్న టార్గెట్స్ ప్రకారం వయోజన విద్య విషయంలో ముందుకు సాగదలచుకున్నాము. వాన్–పార్మల్ ఎడ్యుకేషన్ సెంటర్లు అదే రకంగా ఏర్పాటు చేసుకొన్నాము. ఈ విషయంలో వెనక్కుపోయే ప్రశ్నే లేదు. గౌరవ సభ్యులు ఈ విషయంలో మాకు అవసరమైనప్పుడు సహకరిస్తారని నాకు పూర్తిగా విశ్వాసం ఉంది. రాష్ట్ర వయోజన విద్యాశాఖ డైరెక్టరును కూడా ఏర్పాటు చేశాము. జిల్లాలో ఎడల్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్‌ను ఏర్పాటు చేసి ఈ కేంద్రాలను నడపడం జరుగుతుంది. ఎక్కడయినా వాలంటరీ ఆర్గనైజేషన్సు ముందుకు వస్తాయని గౌరవ సభ్యులు గాని సూచన చేసినట్లయితే ఆ ఆర్గనైజేషన్సు వారికి తప్పకుండా అవకాశం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను.

ఇక సెకండరివిద్య. అప్పుడు మిత్రులు శ్యామలరావుగారు చెప్పారు. వారు చెప్పింది కొంతవరకు వాస్తవమే. డి. ఇ. ఒ. కంకరన్స్ లేకుండ సమితులలో ఒకచోటినుండి ఇంకొచోటికి ట్రాన్స్‌ఫర్స్ ఎక్కువగా చేస్తున్నారని అది భావ్యము కాదని ఇటు శ్యామలరావుగారు అటు రాజుగారు చెప్పారు. బహుశా వారు శ్రీకాకుళం అనుభవం దృష్టిలో పెట్టుకొని చెప్పి ఉంటారు. అది చాలా

సబబైన సూచన అని మనవిచేస్తున్నాను. ఈ ట్రాన్స్‌ఫర్స్ విషయంలో తప్పకుండా డి. ఇ. ఓ. కాంకరెన్స్ ఉండాలని, కాంకరెన్స్‌తోటే పంచాయతీసమితులు ట్రాన్స్‌ఫర్స్‌చేయాలని పంచాయతీ రాజ్ శాఖ వారికి తెలియజేసి అది ఏర్పాటు అయ్యే దానికి పూర్తిగా ప్రయత్నం చేస్తానని మనవిచేస్తున్నాను. అయితే వెంకయ్యనాయుడుగారు ఒక సూచన చేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థ, మునిసిపల్ వ్యవస్థ, గవర్నమెంటు—ఈ మూడు రకాలుగా స్కూల్స్ లేకుండా అన్నీ ఒక ప్రాంతాని క్రిందకే రావాలనే మాట వారు అన్నారు. అది పరిపాలనా సౌలభ్యాలకి తప్పకుండా దారి తీస్తుందని నేను ఒప్పుకుంటాను. ఎడ్మినిస్ట్రేషన్ కంట్రోలుకు అవకాశం ఉంటుందని చెప్పి నేను ఒప్పుకుంటాను. కేవలం ఉదయగిరి సమితి స్కూళ్ళలో టీచర్స్ లేరు కాబట్టి అక్కడ ఉండేటటువంటి ఇబ్బంది ఏమిటో అటు పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకి, ఇటు ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటుకి సమన్వయం కుదరక వచ్చినటువంటి ఇబ్బంది వల్ల ఆయనకు ఈ ఆలోచన వచ్చిందని మాత్రం మనవి చేస్తున్నాను. మనము ఈనాడు అధికార వికేంద్రీకరణ చేయాలని అనుకుంటున్నాము. పంచాయతీరాజ్ స్థాపనకు మనము చాలా ప్రాముఖ్యత ఇస్తున్నాము. గ్రామాలకు స్వరాజ్యము ఇచ్చే పరిస్థితితో మరి పంచాయతీరాజ్ స్థాపన సక్రమంగా తోడ్పడగలదని అనుకుంటూ విద్యాలయాలను పంచాయతీసమితులు నడపకపోతే అది సబబేనా—ఒకసారి ఆలోచించవలసినదిగా గౌరవసభ్యులను కోరుతున్నాను. అది సబబు అని అందరికి తోచివట్టియితే మనము ఆలోచించుకోవచ్చు. కాని పంచాయతీరాజ్ వ్యవస్థ నుండి ఎడ్యుకేషన్‌ను తీసివేయడం అది సబబైనటువంటి ఆలోచన కాదేమో? ఎందుకంటే డి సెంట్రలైజేషన్ అనేటటువంటి పరిస్థితి వచ్చినప్పుడు దానికి మనము ఉండేటటువంటి ఒక మౌలికమైన సిద్ధాంతానికి విరుద్ధం కాతుందేమోనన్న భయం నాకు ఉంది. వారిని ఈ విషయం ఆలోచించమని కోరుతున్నాను. అయితే ఉపాధ్యాయులు ఈ పంచాయతీరాజ్ వ్యవస్థలో పడుతున్నటువంటి అవస్థలు మాత్రం ప్రభుత్వం గుర్తించింది. వాటిని పోగొట్టడం కోసం పంచాయతీ ఎడ్మినిస్ట్రేషన్‌తో ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు టీచర్స్‌కి వీళ్ళ కంట్రోలుకి వీళ్ళ మానిటోరింగ్‌కి, వీళ్ళ ట్రాన్స్‌ఫర్స్‌కి ఎట్లా సమన్వయము కుదరడంలో ఎట్లా వారి ఆక్టోపస్ నుండి వీరిని రక్షించాలని గౌరవసభ్యులు ఏదయినా సూచన చేసినట్లయితే దానిని పరిశీలనలోకి తీసుకోవచ్చు. శ్యామలరావుగారు చెప్పినటువంటి సూచన మాత్రము మౌళికంగా ఔతుంటుంది ఏమో, దానిని తప్పకుండా పరిశీలన చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. జంగారెడ్డి:—ఇప్పుడు ఎయిడ్ మీరు ఇస్తున్నారు. డబ్బులు మీరు ఇస్తున్నారు. అన్నీ మీరు ఇచ్చేటప్పుడు మీ ద్వారానే అయిపోయే దానికి ఈ పంచాయతీ రాజ్, మున్సిపాలిటీ ఇవి అన్నీ ఎందుకండి? వికేంద్రీకరణ ఎడ్యుకేషన్ విషయంలో అక్కరలేదు. ఎడ్యుకేషన్ అనేది సెంట్రల్ గవర్నమెంటు లేకవ్ చేయాలని అంటున్నాము.

శ్రీ బి. వెంకట్రాంరెడ్డి :—ఇది కేవలం సిద్ధాంతానికి సంబంధించిన విషయమే కాదు. Other democratic normsకి సంబంధించిన విషయమని కూడా మనవి చేస్తున్నాను. ఇది నేను ఒకడినే చెప్పగలిగేది కాదు. ఈ విషయంలో మనమందరం కూర్చొని ఆలోచిద్దాము. అధికార వికేంద్రీకరణ కావాలని అన్ని పార్టీలు ఒప్పుకున్నటువంటి విషయమే. కాబట్టి దీనికి further probe, further thinking కావాలని మాత్రమే చెపుతున్నాను. For or against what they have suggested చెప్పడం కష్టం. ఇకపోతే హిందీ పండిట్స్ గ్రేడ్-1, గ్రేడ్-2 విషయంలో ఒక సూచన చేశారు. ఆ సూచనను తప్పకుండా మనస్సులో పెట్టుకొని ప్రభుత్వం పరిశీలన చేస్తుందని మనవి చేస్తున్నాను. ఒక హిందీ పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ ఇక్కడ ఏర్పాటు చేయాలన్నది ఉరుగు ంది. దాని వలన విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుంది.

సుందరయ్యగారు వారి పార్టీ తరపున సింగిల్ లాంగ్వేజి పోలసీ ఉండాలి, త్రీ లాంగ్వేజి పోలసీ ఉండకూడదు అన్నారు. ఈ విషయంలో గౌరవసభ్యులతో ప్రభుత్వం ఏకీభవించలేదు. ఎందుకంటే త్రీ లాంగ్వేజి ఫార్ములా అనేటటువంటిది సకారిమమైనదని చెప్పే ఉద్దేశము ప్రభుత్వానికి ఉంది. ఎట్లా అంటే ఈనాడు ఒక రాష్ట్రం నుండి ఇంకొక రాష్ట్రానికి విద్యార్థుల మొబిలిటీ మనము ఆపుచేయడం న్యాయము కాదు. ఈనాడు భారత దేశములో మరి ఏదో ఒక జాతీయ భాష ఉండాలి. అన్ని రాష్ట్రాలకు సమన్వయం కోసం హిందీ నేర్చుకొనడం మంచి ఉద్దేశం. అయితే ఇది అధికార భాషగా ఇంపోజ్ చేయడానికి ఈ ప్రభుత్వం ఒప్పుకోదని ఇంతకుముందే ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది అని ఈ సభ ద్వారా నేను కూడా తమకు తెలియచేసుకుంటున్నాను. అయితే ఇంట్రడక్షన్ ఆఫ్ హిందీ లాంగ్వేజికి అపోజిషన్ ఎవరూ ఉండరు. ఇంపోజిషన్ ఆఫ్ హిందీ లాంగ్వేజికి మనము తప్పకుండా వ్యతిరేకమే. కాబట్టి త్రీ లాంగ్వేజి ఫార్ములా వల్ల వచ్చినటువంటి నష్టం ఏమీ లేదని ప్రభుత్వంయొక్క అభిప్రాయం. సింగిల్ లాంగ్వేజి ఫార్ములా మాత్రము ఏ రకంగాను కూడా ఉపయోగపడదని నేను అభిప్రాయపడుతున్నాను.

ఎయిడెడ్, అన్ఎయిడెడ్ సంస్థలగురించి గౌరవసభ్యులు సుందరయ్యగారు, వెంకయ్యనాయుడుగారు తదితరసభ్యులుకూడా చెప్పారు. ఈ ఎయిడెడ్, అన్ఎయిడెడ్ థీరీ ఎప్పుడువచ్చిందో నాకు తెలియదు కాని దీనివల్ల నేనుకూడా ఇబ్బందిలో పడుతున్నాను. ఏమంటే మా సంస్థకికావాలి, మా సంస్థకికావాలి అంటున్నారు, రాజకీయాలను మనస్సులో పెట్టుకొని కొన్ని సంస్థలకు రెండు సంవత్సరములకు ఇచ్చారు, కొన్నిటికి మూడు సంవత్సరములు ఇచ్చారు, కొన్నిటికి ఏడు సంవత్సరములకు ఇవ్వలేదు అని వారు అంటున్నారు. కాని ఒక మాట మాత్రం నేను మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం మాత్రం మగపిల్లల సంస్థలకు అయిదు

6-00 p.m. సంవత్సరాలు, ఆడపిల్లల సంస్థలకు మూడు సంవత్సరాలు పూర్తి అయ్యేంతవరకు ఎవరికి ఇవ్వడం మాత్రం జరగబోదని మనవిచేస్తున్నాను. అయితే 5 సంవత్సరాలు

చాటిన తరువాత నీడి యిన్‌స్టిట్యూషన్స్ అన్నిటికి కూడ యివ్వాలనే ఉద్దేశం మాత్రం ప్రభుత్వానికి వున్నది. వనరులను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం చేసుకోవడం జరుగుతుంది. దానిలో ప్రయారిటీస్, నారమ్స్ ఏర్పాటు చేసి ఆ నారమ్స్‌ను ఎడాప్టు చేయడం జరుగుతుంది. అందులో పక్షపాత వైఖరి అవలంభించడం జరగదని మనవిచేస్తున్నాను. పక్షపాతం అంటూ ఉంటే ఎకనామికల్లీ బాక్‌వర్డు ఏరియాస్‌కు మాత్రమే ఉంచుతాము. అక్కడ ఉన్నటు వంటి నీడ్స్ బేస్‌గా తీసుకుంటాము గాని ఏ యిన్‌స్టిట్యూషన్సుకు కూడ పక్షపాత వైఖరి గాని, పార్టీ అని గాని మరొక వ్యక్తిగత కారణాలవల్ల గాని తీసుకోము అని మనవిచేస్తున్నాను

విశ్వవిద్యాలయాల గురించి గౌరవ సభ్యులు సజెస్టు చేశారు. వెంకట రావుగారు అనుకుంటాను. పి. జి. కోర్సెస్ శ్రీకాకుళం, కాకినాడ, నూజివీడు కలిపి 5 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించారు. మూడింటికి కలిపి చేశారా ? లేక ఒక్కొక్కదానికి చేశారా అని అన్నారు. అవి పి. జి. సెంటర్స్ కావు అని మనవిచేస్తున్నాను. అవి పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సెస్ ఆర్గనైజ్‌డ్ బై రెస్పెక్టివ్ యూనివర్సిటీస్. ఆ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సెస్‌కు అక్కడ ఉండే సబ్జక్టును మనస్సులో పెట్టుకొని, అక్కడ ఉండే అవసరాలను మనస్సులో పెట్టుకొని 6 పాయింటు ఫార్ములా క్రింద మూడు పి. జి. కోర్స్ సెంటర్స్‌కు ఏర్పాటు చేయడం జరిగింది. ఒకవేళ తక్కువ అనేటట్లయితే తిరిగి 6 పాయింటు ఫార్ములా క్రింద యిచ్చే ఫండ్స్‌లో వాటి అవసరాలను బట్టి రెవ్యూ చేయడం జరుగుతుంది. వారికి అటు యూనివర్సిటి వైపు నుంచి కూడ గ్రాంట్సు దొరికే అవకాశం వున్నదని మనవిచేస్తున్నాను. అనంతపూర్ మాత్రం పి. జి. సెంటర్. అనంతపూర్ పి. జి. సెంటర్‌కు 25 లక్షల రూపాయలు రాయలసీమ డెవలప్ మెంటు బోర్డు ద్వారా 6 పాయింటు ఫార్ములా ఫండ్స్ క్రింద యివ్వడం జరిగింది. కడప కర్నూలు పి. జి. కోర్సెస్‌కు చాల తక్కువ యిస్తున్నారని శివరామకృష్ణయ్యగారు అన్నారు. రాయలసీమకు అన్యాయం చేస్తున్నారన్నారు. రాయలసీమకు అన్యాయం చేసే ఉద్దేశ్యం ఎప్పుడూ లేదు. ప్రభుత్వం వైపు నుంచి స్టేటుమెంటు యిచ్చాము. రాయలసీమలో విద్యాలయాలకు సంబంధించి నంతవరకు అక్కడ ఉండే అవసరాలను దృష్టిలో పెట్టుకొని తగిన విధంగా సహాయ సహకారం చేయడం జరుగుతుంది. కడప కర్నూలు పి. జి. సెంటర్స్ కావు. పి. జి. కోర్సెస్ కాబట్టి అక్కడ వుండే అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆ కేటాయింపులు యివ్వడం జరిగింది. తరువాత వుండే అవసరాలను బట్టి రెవ్యూ చేయడం కూడ జరుగుతుంది.

సెంట్రల్ యూనివర్సిటీ గురించి గౌరవ సభ్యుడు సి. ఎమ్. రెడ్డిగారు మరి కొంతమంది సభ్యులుకూడ చెప్పారు. వారు చెప్పిన మాట వాస్తవం, సెంట్రల్ యూనివర్సిటీలో నాకు తెలిసినంతవరకు తెలుగు చెప్పే వీరభద్రరావుగారు తప్ప ఆంధ్రుడు ఏ ఒక్కడుకూడ టీచింగ్ సైడ్‌గాని, అడ్మినిస్ట్రేటివ్ సైడ్‌గాని ఉన్నట్లుగా సమాచారం లేదు. ఇదిమాత్రం చాల దారుణమైన విషయం. అడ్మిని

స్పెసిఫిక్ సైడ్ ఆ విధంగా ఎవరూ లేకుండా ఉండటం మంచికాదనే అభిప్రాయం-యిటు ప్రభుత్వ అభిప్రాయంగా అటు గౌరవ సభ్యుల అభిప్రాయంగా కేంద్రానికి మనవిచేసి ఆ విషయంలో తప్పకుండా మార్పు తీసుకురావాలని తప్పకుండా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను.

కళాశాలల విషయంలో నాగార్జున యూనివర్సిటీ విషయం, కాకతీయ యూనివర్సిటీ విషయం కూడ గౌరవసభ్యులు ప్రస్తావించారు. నాగార్జున యూనివర్సిటీ విషయంలో రెండు కోట్ల రూపాయలు కావాలి. ఆ రెండు కోట్ల రూపాయలు యిచ్చినట్లయితే 12 (ఇ) క్రింద గ్రాంట్ యిన్ ఎయిడ్‌కు అప్గ్రేట్ చేస్తామని అన్నారు. అయితే 80 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. మరల 15 లక్షల రూపాయలు ఈ సంవత్సరం కేటాయింపు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు కొరటాల సత్యనారాయణగారు అన్నారు. నాగార్జున యూనివర్సిటీ నిర్వహణ విషయంలో, బిల్డింగ్స్ విషయంలో కొన్ని లోపాలు ఉన్నాయని, అక్కడ సక్రమంగా జరగడంలేదనే విషయం నా దృష్టికి వచ్చినది. నేను వారితో పాటీకంగా ఏకీభవిస్తున్నాను. గాని ఈ విషయంలో సరైన నిర్ణయము తీసుకోవడానికిగాని, చర్య తీసుకోవడానికిగాని స్పెసిఫిక్ ఎలిగేషన్స్‌తో వారు ముందుకు వచ్చినట్లయితే దానికి సంబధించిన దర్యాప్తు చేయడంగాని, తగిన చర్య తీసుకోవడంగాని జరుగుతుందని మనవి చేస్తున్నాను. నాగార్జున యూనివర్సిటీకి కావలసిన మిగతా నిధులను ఎంత త్వరగా వీలు అయితే అంత త్వరగా కేటాయింపుచేసి 12 (ఇ) క్రింద నాగార్జున కాకతీయ యూనివర్సిటీకూడ రికగ్నైజ్ అయ్యేపరిస్థితి ఏర్పాటుచేస్తామని మనవిచేస్తున్నాను. శివరామకృష్ణయ్య గారు కృష్ణదేవరాయ యూనివర్సిటీ కావాలని రాష్ట్రప్రభుత్వం తరపున కేంద్ర విద్యామంత్రిని కోరడం జరిగింది. యు.జి.సి. వారిని రిప్రజంట్ చేయడం జరిగింది. కృష్ణదేవరాయ యూనివర్సిటీ రావడం మనకు ఎంతయినా అవసరం అని ఈ ప్రభుత్వం ఎంతో ఒత్తిడి చేసి చెబుతున్నది. ఇటీవల లోక్‌సభతో ఇచ్చిన సమాధానంలో గౌరవనీయులయిన కేంద్ర విద్యామంత్రి అక్కడకు ఒక టీమ్‌ను పంపించి ఎగ్జామిన్ చేస్తున్నామని చెప్పారు కాబట్టి త్వరలోనే కేంద్రం ఈ విషయంపైన ఒక నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నాను. మన ప్రభుత్వం వైపునుంచి కృష్ణదేవరాయ యూనివర్సిటీ కోసం గట్టి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

పాఠ్య పుస్తకాల గురించి గౌరవ సభ్యులు కొన్ని సూచనలు చేసారు. టెక్స్ట్ బుక్స్ యిచ్చే విషయంలో టెక్స్ట్ బుక్స్‌కన్న గైడ్స్ ముందువచ్చాయని టెక్స్ట్ బుక్స్ సక్రమంగా అందలేదని వెంకయ్య నాయుడుగారు అన్నారు. అదంతా కొంతవరకు వాస్తవమే. ఈ సంవత్సరం ప్రాపర్‌గా ప్లాన్ చేయడానికి అవకాశం లేకపోయింది. కాని వచ్చే ఎకడమిక్ యియర్‌కు టెక్స్ట్ బుక్స్

అన్ని కూడ కాలేజెస్ రిఓపెన్ చేసేటప్పటికి, స్కూల్స్ రిఓపెన్ చేసేటప్పటికి తప్పకుండా కాలేజెస్‌కు, స్కూల్స్‌కు టెక్స్ట్ బుక్స్ అందేటట్లు చేస్తామని ప్రాపర్‌గా ప్లాన్ చేసి చేస్తామని చెపుతున్నాను. టెక్స్ట్ బుక్స్ ప్రెస్‌కు లిమిటెడ్ కెపాసిటీ ఉన్నప్పటికీ, ముందునుంచీ ప్రాపర్‌గా యాక్ట్ చేసినటయితే అవసరాలకు తగినట్లుగా టెక్స్ట్ బుక్స్ ప్రాపర్‌గా టైమ్‌కు వచ్చే అవకాశం కలుగుతుంది. దానికి తప్పకుండా కృషి చేస్తామని మనవి చేస్తున్నాను. గతంలో జరిగినటువంటి జాప్యం కొంత పాక్షికంగా తయారుచేసేదానిలోనూ, కొంత డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లోను లోపం వున్నది. కాబట్టి డైరెక్టరేట్ ద్వారా మానిటర్ చేయాలని, దానిని సరిదిద్దుకోవడం జరిగింది. కొంతవరకు కాకపోయినా కొంతవరకు యింప్రూవ్‌మెంట్ జరిగింది. ఫర్‌ఫర్‌గా ప్లానింగ్ విషయంలో లోపం వుండదు అని మనవి చేస్తున్నాను,

స్టూడెంట్స్ పార్టిసిపేషన్ యిన్ ది యూనివర్శిటీస్ అని వెంకయ్య నాయుడుగారు అన్నారు. ఆ విషయంలో వారితో ఏకీభవిస్తున్నాను. స్టూడెంట్స్ పార్టిసిపేషన్ ఏ లెవెల్‌లో ఎంతవరకు వుండాలో తప్పకుండా ప్రయత్నం చేస్తాము. స్టూడెంట్స్ పార్టిసిపేషన్ విషయంలో నాకు నమ్మకం వున్నదని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో తగిన నిర్ణయం తీసుకోడానికి కొంత టైము పడుతుంది. యూనివర్శిటీ అభిప్రాయం అడుగుతున్నాము. లెక్చరర్స్ సెమినార్స్ జరిపాము. ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ సెమినార్ జరిపాము. ఆంధ్ర యూనివర్సిటీ టీచర్స్ ఎసోసియేషన్ సెమినార్ జరిపాము. స్టూడెంట్స్ అభిప్రాయాలు తీసుకుంటున్నాము. వారి అభిప్రాయాలు, పీరి అభిప్రాయాలు తెలుసుకొన్నతరువాత, యిలాంటి విషయాలలో యింటరెస్టు వుండే గౌరవ సభ్యుల అభిప్రాయాలు తీసుకొన్నతరువాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది యూనివర్సిటీస్ డెమోక్రటైజ్ చేయాలనే విషయంలో ప్రభుత్వం ఇంతకుముందే కమిట్ అయి వున్నదని మనవి చేస్తున్నాను. Norms of democracy will be restored in the Universities అనే విషయం గౌరవనీయులయిన గవర్నరుగారి ప్రసంగంలోకూడా ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెప్పడం జరిగింది. ఆ డైరెక్షన్‌లో మేము ప్రొసీడ్ అవుతున్నామని మనవిచేస్తున్నాను. వీలైనంత త్వరలో ఆ యూనివర్సిటీస్‌కు సంబంధించిన ఎమెండుమెంటు యాక్టు ప్రవేశపెడతామని, డెమొక్రటైజేషను టెనిలిటేట్ చేస్తామని, సెనేట్‌కు, సిండికేట్‌కు ఎలక్షన్స్ వచ్చేటట్లుగా ఏర్పాటు చేస్తామని. మేము ఎలక్షన్స్ సందర్భంలో పెట్టిన మేనిఫెస్టోలో యిచ్చినటువంటిది నిలబెట్టుకుంటామని మనవి చేస్తున్నాను.

కాంప్రిహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు గురించి చెప్పారు. నిరంజనరావు గారు మాట్లాడుతూ రిసీవింగ్ ఎకౌంటెంట్ అంటే అర్థం ఏమిటి అన్నారు. రిసీవింగ్ ఎకౌంటెంట్ అంటే కాంప్రహెన్సివ్ ఎడ్యుకేషను బిల్లును ప్రవేశపెట్టే దానికి చేసే ప్రయత్నం అంతా చేస్తున్నామని, కాంప్రిహెన్సివ్ ఎడ్యుకేషన్

బిల్లులో ఒక్కొక్క చాప్టర్ ఒక్కొక్క ఆఫీసరుకు యిచ్చి ఒక్కొక్క యాస్పెక్టు స్టడీ చేసి నోట్సు తయారు చేయమని, వారు తయారుచేసినతరువాత వారి అభి
6-10 p.m. ప్రాయాలు యిప్పమని ఎన్. ఇ.ఆర్.టి కి రిక్వెస్టు చేశాము. ఆతరువాత నేను దీనిని స్టడీ చేసి, చీఫ్ మినిస్టరుగారికి, చూపించి, కాబినెట్‌లో తీసుకొని వీలయినంత వరకు యీ సెషన్‌లో పూర్తి పెట్టే పరిస్థితి రావాలని, ప్రవేశపెట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికి వున్నదని మనవి చేస్తున్నాను.

(శ్రీ పూల సుబ్బయ్య:—కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు అన్నారు. బిల్లు తయారయిందని, సెలక్ట్ కమిటీకి పోయి ది, అంతా సిద్ధమైపోయింది, తిరిగి యిప్పుడు షెడ్యూల్ ఏమిటి? ఇది వాయిదా వేసే ప్రయత్నమా?

(శ్రీ బి. వెంకటరామిరెడ్డి:— అధ్యక్షా, నేను చెబుతాను, గతంలో కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు తయారయింది. ఈ శాసనసభ సెలక్టుకమిటీ గాక, గతంలో వుండిన సెలక్టుకమిటీ దానిని చూసింది. చూసిన తరువాత, యీ ప్రభుత్వం కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు ప్రవేశపెట్టాలనుకున్నప్పుడు, ఒక సారి యీనాటి అవసరాలకు యిది ఎంతవరకు సరిపోతుంది, లేదు యింకా ఏవైనా మార్పులు చేర్పులు చేయవలసిన అవసరం వుంచా అని మాసుకోవడంలో తప్పు లేదనుకుంటాను. అది దాచిపెట్టే డాక్యుమెంటు ఏమి కాదు, మీ వద్దకు వస్తుంది, మీరంతా చర్చించే అవకాశం కలుగుతుంది. మేమొకసారి రివైజ్ చేసుకుంటే మంచిదని చూస్తున్నాం. అంతేగాని దాని స్పిరిట్ మూట్రలైజ్ చేయమని మనవిచేస్తున్నాను. ప్రైవేట్ మేనేజిమెంట్సు విషయంలో ఏదయినా పొరపాటున మూట్రలైజ్ అయితే మీరు అభ్యంతర పెట్టవచ్చు గాని, మీకు అదే అనుమానం వుంది. ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్ వాటి మేనేజిమెంట్స్ చేసే అవకతవకలను సరిదిద్దడానికి ఎక్కువ అవకాశాలు తెచ్చుకోవాలని యింకొంచెం ప్రోవ్ చేస్తున్నాం తప్ప దీనిని మూట్రలైజ్ చేయడా కి మాత్రం కాదని మనవి చేస్తున్నాను.

(శ్రీ పూలసుబ్బయ్య:—దానికొక డెడ్‌లైన్ చెబుతారా?

(శ్రీ బి. వెంకటరామిరెడ్డి:— డెడ్‌లైన్, డెడ్‌లైనా, ఏదికావాలన్నా చెడతాం. ఇందులో మీకు ఎంత ఆదుర్దా ఉన్నదో నాకు కూడా అంతే వున్నదని యీ బిల్లు తీసుకురావాలని, యీ విద్యా సంస్థలను సమర్థవంతంగా నడిపించాలని అందుకు కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు వుండాలనే ఉద్దేశం ప్రభుత్వానికి వున్నదని మనవిచేస్తున్నాను. తప్పకు డా కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు ఇంట్రడ్యూస్ చేయడం జరుగుతుంది, దీనికి సంబంధించి గౌరవ సభ్యులను ఏ విధమైన అనుమానం వుండవలసిన అవసరంలేదని మనవిచేస్తున్నాను. ఇకపోతే వా శాఖకు సంబంధించినంత వరకు చాదాపు అన్ని విషయాలు కవర్ చేశానని అనుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— గైడ్స్, డొనేషన్స్ గురించి చెప్పాను.

శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి:—వారు గైడ్స్ గురించి మెన్షన్ చేశారు. ఈ గైడ్స్ అనేది జాడ్యం యివ్వాల్సింది కాదు. మనం చదువుకునే రోజుల్లో యివి లేవు. ఈనాడు సెకండ్ బుక్స్ కంటే ముందు మార్కెట్లోకి వచ్చేస్తున్నాయి. ఈ గైడ్స్ అంతాటు మహమ్మారిలా వ్యాపించింది. టీచరు సక్రమంగా టీచ్ చేస్తే వీటిఅవసరం వుండదు. అందుకు పాఠ్యపుస్తకాలు సక్రమంగా వుండాలి. పాఠ్యపుస్తకాలు సక్రమంగా అందచేయక పోవడం వలన గైడ్స్ వచ్చాయి అన్నారు. ఆ పరిస్థితి లేకుండా చేస్తాం, టీచర్స్ కూడా వారి డ్యూటీ సక్రమంగా చేయడానికి, ఒక ఎసెన్స్ మెంకెపెట్టి,వారిఎఫర్ట్స్ ఎంకరేజ్ చేయడానికి ప్రయత్నిస్తున్నాం అవిషయం నా ప్రసంగంలో చెప్పాను. ఆ తరువాత రిజల్ట్స్ ఇంప్రూవ్ అయినవి, టీచర్స్ యిప్పుడు మంచి ఎఫర్ట్ చేస్తున్నారు. వారికి కావలసిన వసతులు యివ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—గైడ్స్ బాన్ చేయడానికి అభ్యంతరం ఎమిటి? కమిటి అన్ సెక్స్టేబుక్స్ ఈ విషయం రికమెండ్ చేసింది.

శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి:—దానిపై నేను పాలసీ డెసిషనే తీసుకునే అవకాశం లేదని, తప్పకుండా వారి సూచన పరిశీలన చేస్తానని మనవిచేస్తున్నాను. దానిలోవున్న ఇంప్లికేషన్ అన్ని ఎగ్జామిన్ చేసి. బాన్ చేసే అవకాశం వుంటే బాన్ చేద్దాం అలాగే, వారు డొనేషన్స్ విషయంకూడా చెప్పారు. ఈ విషయంలో గౌ. సభ్యులు ఎంత ఆవేదన అయితే పొందారో అంత ఆవేదన వాకు కూడా వుంది. డొనేషన్స్ తీసుకునే యిన్‌స్టిట్యూషన్స్‌ను డిరికగ్నయిజ్ చేస్తామని ఈ సభాముఖంగా, బయటకూడా ప్రభుత్వం చెప్పింది. జి. ఓస్ యిస్యూచేయడం జరిగింది. స్టేట్‌మెంట్స్ యివ్వడం జరిగింది. ప్రభుత్వం డొనేషన్స్ పద్ధతిని డిస్కరేజ్ చేస్తుంది. అయితే యిందులో ఎడ్మినిస్ట్రేటివ్‌గా ఒక చిక్కు వుంది. డొనేషన్సు యిచ్చిన వ్యక్తి నేను యిచ్చాను, వారు దీసుకున్నారుఅని ప్రూవ్‌చేస్తే తప్ప ఎమీ చేయలేము. ఈనాడు కోర్టులో వున్న పరిస్థితి మీకు తెలుసు. ఏదయినా ప్రూవ్ అయితేతప్ప ఎడ్మినిస్ట్రేటివ్ యాక్షన్ తీసుకోవడానికి అవకాశంలేదు. నేను స్టూడెంట్సును ఫైట్ చేయమని చెప్పానన్నారు. విద్యార్థులు దీనితో సహకరించాలని నేను కోరాను. అంటే, ఒక విద్యార్థిని గనుక వారు డొనేషన్ కోరితే— మా ఆఫీసర్సుగాని, వాకుగాని, యిందుకు సంబంధించిన వారికి ముందు ఇన్‌ఫర్మేషన్ యిచ్చి, యీ డొనేషన్ నేను యివ్వబోతున్నాను, వారిని అరెస్టు చేయమని, వారి యిన్‌స్టిట్యూషన్ డిరికగ్నయిజ్ చెయ్యమని కోరితే అది రుజువయితే తప్పకుండా ఆ విధంగా చెయ్యడానికి అవకాశం వుంది. అందువలన, ఆ విధంగా యీ డొనేషన్స్ పద్ధతిని డిస్కరేజ్ చెయ్యడానికి వారిని సహకరించమని నేను కోరాము, అంతేగాని ఫైట్ యివ్వమని కాదు.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు :—ఈ విషయంలో నాకు చాలా ఆవేదన వుంది. బయట చాలా ఆదోళన వుంది. మంత్రిగారికి నేను ఒక్కటే చెబుతున్నాను. వారిని మెరిట్ లిస్టు పబ్లిష్ చెయ్యమనండి; టెక్నికల్ యిన్‌స్టిట్యూషన్స్-ఐ.టి.ఐ పాలిటెక్నిక్స్‌లో యీ పద్ధతి వుంది; ఆ ప్రకారం పెట్టి, తీసుకోమనండి, తరువాత వాళ్ళాడు యిన్‌స్టిట్యూషన్ గురించి నేను స్పష్టంగా చెప్పాను, కమిటీ వేస్తారా? లేదా?

(శ్రీ) బి. వెంకటరామ్ రెడ్డి :—గౌ. సభ్యులు సూచించినట్లు మెరిట్ లిస్టు పబ్లిష్ చేస్తే దానివల్ల నాబోటి వాడికి కూడా యిబ్బంది తప్పుతుంది. మా వెంకయ్యనాయుడు వంటి మిత్రులు వచ్చి మాకు సీటు కావాలని అడిగే పరిస్థితి వుండదు. ఈ విధంగా చేస్తే నేమ చాలా సుఖపడతాను. కాబట్టి, నెక్స్ట్ ఎకడమిక్ ఇయర్ నుంచి మార్కు్సవైజ్ ఎనౌన్స్ చెయ్యమని ఆర్డర్సు యివ్వడానికి అభ్యంతరం లేదు. తప్పకుండా ఆ రకంగా ఆర్డర్సు యిస్తామని మనవిజేస్తున్నాను.

ఇంకా వాళ్ళాడు ఇన్‌స్టిట్యూషన్ గురించి, వారు స్పెసిఫిక్ ఎలిగేషన్స్ చెబితే నేను ఒప్పుకుంటాను, ఎవరి దగ్గర తీసుకున్నారు, ఎక్కడ తీసుకున్నారు, యీ విషయాలన్నీ వారు ప్రాతపూర్వకంగా యిచ్చి, రుజువుచేస్తే, ఆ ఇన్‌స్టిట్యూషన్ ఎవరిది అయినప్పటికి ఎడ్మినిస్ట్రేటివ్ యాక్షన్ తీసుకోవడానికి అభ్యంతరం లేదు.

(శ్రీ) ఎం. వెంకయ్య నాయుడు :—అధ్యక్షా, నేను చెప్పాను. లిస్టు యిస్తాము, పేరు యిస్తాము. ముందు వారిని ఎంక్వయిరీ ఆఫీసర్‌ను పంపించమనండి—

Sri P. Goverdhan Reddy :—It is a vague allegation.

Sri M. Venkaiah Naidu :—I will prove it there itself.

Sri B. Venkatarama Reddy :—That is not correct. Let him come forward with a specific allegatien.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్) :—అధ్యక్షా, స్కూల్సులో లాంగ్వేజ్ టీచర్సు లేరు. తెలుగు పండితులు లేరు, సబ్జెక్టు టీచర్సు లేరు, స్ట్రెంత్‌కు సరిపోయినట్లుగా లేరు. దాని గురించి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఆ విషయం చెప్పలేదు, వారికి అక్కడ చదువు వచ్చే మార్గం చూడండి. పంతుళ్లు లేకుండా చదువు వచ్చే మార్గం వుంటే చూడండి, అప్పుడు యిద్దరం ఆనందపడవచ్చు.

6-20 p.m.

(శ్రీ) బి. వెంకట్రామరెడ్డి:-ఈ విషయంలో నాలుగు రోజులక్రితం సమాధానం చెప్పాను. జిల్లా పరిషత్తు హైస్కూల్సులో జిల్లా సెలక్షన్ కమిటీవారు కొన్ని అప్పాయింట్‌మెంట్స్‌చేసి సెలక్షన్ లిస్టులువేసిన తరువాత రెండు మూడు సంవత్సరాల వరకు అప్పాయింట్‌మెంట్స్ జరగలేదు, కారణం తెలియదు.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—పోస్టులు లేవుఅంటున్నారు జిల్లాలలో.

(శ్రీ బి. వెంకట్రామరెడ్డి:—ఈ విషయమై నేను రిప్యూచేసి ఈసెషన్ ఆఖరు అయే లోపల డిక్లైర్ చేస్తానని మనవి చేస్తున్నాను. ఉపాధ్యాయులు లేకుండా విద్యాలయాలు నడపాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను.

(శ్రీ కె. వెంకటేశ్వరరావు (కోల్హాపూర్):—నేను డినూండుమీద మాట్లాడినప్పుడు రైజ్ చేసిన వాటిలో మూడు పాయంట్లు మంత్రిగారి సమాధానం కవర్ చేయలేదు. ఒకటి—టీచర్ ప్యూపుల్ రేషియో అనుసరించి పోస్టులు క్రియేట్ చేయడానికి ప్రభుత్వం వారు సిద్ధంగా ఉన్నారా అని. రెండు—కొఠారి కమీషన్ రికమెండేషన్సులో కొన్ని భాగాలు చాల చక్కగా ఉన్నాయి. జిల్లా బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ అని క్రియేట్ చేస్తే పరిపాలనా నిర్వహణలో సౌలభ్యం ఉంటుందని చెప్పాను కొఠారి కమిషను రికమెండేషన్సుకు వారు రిఫరెన్స్ ఇవ్వలేదు. మూడు-మహబూబ్‌నగర్ ప్రాపర్‌లో ఎకైక ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రవేట్ మ్యానేజ్‌మెంటులో ఉంది. మహబూబ్‌నగర్ వంటి పట్టణంలో ప్రభుత్వ ఆధీనములో కళాశాల లేకపోవడంసిగ్గుచేటు అని చెప్పాను.

(శ్రీ బి వెంకట్రామరెడ్డి:—ఆమూడు పాయంట్లకు నేను జవాబుచెబుతాను. వెంకటేశ్వరరావుగారు చెప్పిన కొఠారి కమిషను రిపోర్టును వారు ఎంత రిఫర్ చేసారో మేము అంతే రిఫర్ చేస్తున్నాము. ఎంతగా పీలైతే అంతగా దానిని ఎడాప్ట్ చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ బోర్డు ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తాం అని మనవి చేస్తున్నాను. కాంప్రెహెన్సీవ్ ఎడ్యుకేషన్ బిల్లు వచ్చిన తరువాత కొఠారి కమిషను రిపోర్టుకు సంబంధించినంత వరకు ఎడ్యుకేషన్ బిల్లులో ఎంతవరకు వచ్చిందో చూచిన తరువాత ఆ సూచనను పరిశీలిద్దామని మనవిచేస్తున్నాను. టీచర్ ప్యూపిల్ రేషియో 1:25 ఉండాలనేది వారు ఏకీభవించేదే, మేము ఏకీభవించేదే, అందరూ ఏకీభవించేదే అభ్యుదయ పాఠశాలల్లో 1:25 ఉండాలని నిర్ణయం చేసాము. మిగతా వాటిలో టీచర్లను ఆప్పాయింట్ చేసిన తరువాత ఎట్ ది మూమెన్ట్ పాజిబుల్ టైం ఐడియల్ 1:25. సిట్యుయేషన్‌కు రావాలనే ఉద్దేశం ఉంది. ఈ విషయంలో ఎటువంటి భేదాభిప్రాయం లేదని మనవిచేస్తున్నాను. మహబూబ్‌నగర కళాశాల విషయం వారు చెప్పింది వాస్తవమే. ఈనాటివరకు అక్కడ డిగ్రీకళాశాల ప్రభుత్వానికి సంబంధించినది లేదు. దానిని టేకోవర్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం చేసినది. అది త్వరలోనే తీసుకోవడం జరుగుతుంది. దీనికి అదనంగా నాలుగులక్షలు ఖర్చు కాబోతుంది. ఆ విషయం పరిశీలనలో ఉంది. తీసుకోవాలనే నిర్ణయం తీసుకున్నాం, ఆ విషయంలో గౌరవ సభ్యులు ఆందోళన అవసరం లేదని చెబుతున్నాను.

(శ్రీ బి. వెంకటేశ్వరరావు:— ఏడెడ్ స్కూల్సు విషయంలో ఇప్పుడున్న పద్ధతికి స్వస్తి చెప్పాలని కోరాను.

(శ్రీ బి. వెంకట్రామరెడ్డి:—దట్ సజెషన్ ఈజ్ టేకేన్

(శ్రీ సిపెాచ్. శ్యామలరావు —మంత్రిగారు చాలా విషయాలు క్లారిఫై చేసారు. సంతోషం. స్టూడెంట్సు పారిసిపేషనుకు సంబంధించి అంగీకరించారు. పెనేటుకు సంబంధించి ఎలెక్టెడ్ బాడీస్ ఏర్పాటు చేయడానికి మంత్రి గారు అంగీకరిస్తారో లేదో క్లారిఫై చేయాలి.

Sri B. Venkatarama Reddy :—We are bringing an amendment.

(శ్రీ సిపెాచ్.శ్యామలరావు—విద్యార్థులకు కళాశాలలో సీట్లు పెంచాము లెక్చరర్సును పెంచలేదు. పెంచలేదు సరికదా, ఉన్న వేకన్సీలను కూడా నింపలేదు. (శ్రీకాకుళం కాలేజిలో 14 లెక్చరర్లు, ట్యూటర్లు—

Sri B. Venkatarama Reddy:—That is matter of detail. I will certainly examine into it and whatever is necessary will be done. I may be permitted to wind up.

(శ్రీ సిపెాచ్. శ్యామలరావు :—మిడ్ డే మీల్సుకు సంబంధించి చాలా అధ్వాన్నమైనా వరిస్థితి ఉందని మంత్రిగారి దృష్టికి తేవలని ఉంది. పిల్లలకు ఏదో ఉప్మా ఇస్తున్నామని అనుకుంటున్నాం తప్ప టీచర్లు మొత్తానికి మొత్తం హోటల్సుకు అమ్ముకుంటున్నారు. లేదా ఇంటికి తీసుకుపోతున్నారు. ఈ కార్యక్రమం సరిగా జరదడం లేదు. (శ్రీకాకుళం పి.జి. సెంటరుకు మొత్తం ఎక్కువ చేస్తాం అన్నారు. బిల్డింగ్సు స్థల సేకరణకు సంబంధించి ఎప్పుడు ఏర్పాటు చేస్తారో మామీ ఇవ్వాలని కోరుతున్నాను.

Sri B. Venkatarama Reddy:—I only submit one thing. I am speaking on general lines. If individual instances are cited like this here is no end. If they have any perticulhr instance and if they bring it to my notice by way of represntations I am ready to answer.

(శ్రీ సిపెాచ్. జంగారెడ్డి :—మంత్రి గారు చెప్పేది ఏళీ అచ్చాహై, వోళీ అచ్చాహై అన్నట్లు ఉంది. మీరు చెప్పింది బాగా ఉంది, మేము చెప్పింది బాగా ఉందని—

(శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— మంచిగా ఉన్నది మంచి అంటే తప్పా ?

(శ్రీ సిపెాచ్. జంగారెడ్డి :—విద్యా మంత్రి గారు మమ్మల్ని ఎడ్యుకేటో చేస్తారనడంలో సందేహం లేదు. మీవద్ద ఒక లిస్టు పెడతాను. చెన్నారం హైస్కూలులో నలుగురు, ఉప్పరపల్లి హైస్కూలులో నలుగురు, కొత్తూరులో తొమ్మిది మంది టీచర్లు తక్కువగా ఉన్నారు. ఈ విధంగా హైస్కూల్సు నడిపిత స్టాండర్డ్సు ఎట్లా పెరుగుతాయి ? ఉన్న స్టాఫ్‌ను తీసివేస్తున్నారు. ఒక సర్కులరును చదువుతాను—Director proceedings No. VI, Annexure No. I...

Sri B. Venkatarama Reddy :—Let him give a representation.

శ్రీ సి హెచ్. జంగారెడ్డి :—నాలుగు క్లాసులు ఎట్లా నడుపుతారు ఒక్కరు? అష్టావధానం చేసే కవులు కావాలి. ఈ సర్క్యులరును విరమింపచేయాలని కోరుతున్నాను.

Sri B. Machinder Rao (Secunderabad Cantonment) :—The syllabus is not covered according to the new evolution policy. The grants given to the inspection authorities is not sufficient and they are not doing proper inspection.

శ్రీ యం. ఓంకార్ :—ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ మెడిసిన్ పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ ఓపెన్ చేయాలని చాలకాలమునుండి ఆలోచనలో వుంది. మదాసు రాష్ట్రములో 3 సెంటర్స్ వున్నాయి. కర్ణాటకలో రెండు సెంటర్సు వున్నాయి. 3 సంవత్సరాలుగా యిక్కడ తర్జన భర్జనలు సాగుతున్నాయి. ఈ సంవత్సరం నుంచి అయినా దానిని ప్రారంభించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారా? టీచర్స్ సమస్యలు అట్లా వున్నాయనుకోండి. కంటిన్‌జెన్సీ స్టాఫ్ విద్యాశాఖలో 15, 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ కాలేదు. పెన్షన్ సౌకర్యాలు మొదలైనవి ఏమీ వారికి లేవు పెన్షనబుల్ సర్వీస్ కింద మారుస్తారా? ప్రాచ్య లిఖిత గ్రంథాల పరిశోధనా సంస్థ విషయమై తీవ్రమైన తరోపణలు ఇంతవరకు చేయబడివున్నాయి. వాటిని వెంటనే పరిశీలన చేస్తారా?

6-30 p.m.

Sri B. Venkatrama Reddy:—If questions are being allowed like this, there will be no end.

మల్చింద్రరావుగారు యస్.జి.బి.టి. టీచర్స్ విషయం చెప్పారు. ఇవాల్యుయేషన్ ఆఫ్ సిలబస్ విషయం తప్పకుండా కన్సిడర్ చేయడం జరుగుతుంది. ఈ విషయంలో వివరాలు వర్క్‌ఔట్ చేస్తున్నారు. ఓంకార్ గారు చెప్పిన సూచనను ఎగ్జామిన్ చేయిస్తాను. 1-4-68కి ముందు వున్న టీచర్లకు బకాయిలు ఒక కోటి రూపాయల వరకు వుందని సుందరయ్యగారు చెప్పారు. ఎప్పుడు పే చేస్తారని అడిగారు. 1968 ముందు వున్న టీచర్స్ బకాయిలు కోటి వరకు వున్న మాట వాస్తవమే. 1968 నుంచి 1978 వరకు పే చేయడం జరగలేదు. కాని ఈ ప్రభుత్వం ఈ సంవత్సరం రిటైర్ అయినవారికి 10 లక్షలు కేటాయించడం జరిగింది. 10 లక్షలు యివ్వడం జరుగుతోంది, మిడ్ డే మీల్స్‌కి సంబంధించి నంత వరకు శ్యామలరావుగారు చెప్పిన సూచన తీసుకోవబడుతుంది. ఇంప్రూవ్ చేయవలసిన అవసరం వుంది. ఏవిధంగా ఇంప్రూవ్ చేయాలనేది ఎగ్జామిన్ చేస్తున్నాము. మేము చెప్పివడి ప్రతీదీ కరెక్ట్ అంటారు మంత్రిగారు అని జంగారెడ్డి గారు అన్నారు. గౌరవ సభ్యులు మంచి సూచనలు చేసినప్పుడు చాల చక్కటి సూచనలు చేశారని చెప్పాను వారికి నా ధన్యవాదాలు చెబుతున్నాను. ఓంకార్ గారు చెప్పిన కంటిన్‌జెన్సీ స్టాఫ్ విషయం ఎగ్జామిన్ చేస్తాం. ఈ నిమిషములో నేను

చెప్పలేను ఈ ఓపియం సింపతిటిక్‌గా చూస్తాము. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో వున్న పరిస్థితులను ఇంప్రూవ్ చేయాలని, విద్యారంగానికి తగిన విధంగా సహాయం చేయాలనే ఉద్దేశ్యము ప్రభుత్వానికి వుంది. చిత్తశుద్ధితో చేస్తున్నామనేది సభ్యులు అప్రిషియేట్ చేసి ఒక ట్రెడిషన్ ఎస్టాబ్లిష్ చేయాలని కోరుతున్నాను. విద్యకు సంబంధించినంతవరకు రాజకీయాలు లేవు. పార్టీ తేడాలు లేవు. కాబట్టి గౌరవ సభ్యులు తమ కట్ మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకుని ఈ విద్యా డిమాండును ఏకగ్రీవంగా పాస్ చేయాలని మనవి చేస్తున్నాను. విద్యకు 200 కోట్లు అయినా బాగుంటుందని వారే అంటున్నారు. కనుక ఏకగ్రీవముగా దీనిని మంజూరు చేయాలని కోరుతూ ఈ అవకాశమును యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

Sri S. Jaipal Reddy :—Sir, Our Annual Plan Outlay is Rs. 477 Crores. But for the Education, it comes only to Rs. 10 crores, roughly the share comes to 2%. With this 2% provision for education, you cannot really improve the quality or the quantity of education; So, what steps will the Minister for Education take to improve the quality of education? Secondly, our expenditure on elementary education is less than 35% In all the developing countries, the expenditure should be round about 50% to 60%. Whether steps will be taken by the Minister to enhance the amount on elementary education? Thirdly, the Minister is aware that for Babu Jagajjivan Ram College, funds have been released by Government but they were misused by the Management. With the result, the teachers are not receiving their salaries. They were on strike. They are again on hunger-strike. What steps will be taken by the Minister to solve this crisis?

Sri B. Venkatrama Reddy :—It is not 2% but it is 20%.

(శ్రీ) పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :—ప్రభుత్వం గ్రామీణ ప్రజల సౌకర్యం కోసము గ్రామ ప్రాంతాలలో 8 రెసిడెన్సియల్ స్కూల్స్‌ని పెట్టారు. అవి చాల బాగా నడుస్తున్నాయి. దానిలో 80 శాతము వేదవారి పిల్లలు. ఆ హైస్కూల్సులో అన్నీ ఫస్ట్ క్లాసులే. తరువాత చదువుకొనే అవకాశము లేదు. ఇంటర్ మీడియట్ కోర్సు కూడ 8 ప్రాంతాలలో ప్రత్యేకముగా ఏర్పాటు చేస్తే యిక్కడ పాస్ అయిన వారు అక్కడ చదువుకొంటారు. నాగార్జునసాగర్‌లో ఒక కాలేజి మాత్రమే పెట్టారు. అందువల్ల 8 ప్రాంతాలలో 8 జూనియర్ కాలేజీలు పెట్టి ఆ హైస్కూల్స్‌లో పాస్ అయిన విద్యార్థులు చదువుకొనే అవకాశం కల్పించాలి, ఆవ్వర్ ప్రైమరీ స్కూల్సు వరకు వున్న చోట్ల 8 వ తరగతి ఓపెన్ చేయాలంటే ఆ టీచర్ కాస్ట్ అక్కడి ప్రజలు భరించాలంటున్నారు. వెనుకబడిన ప్రాంతమైన నల్లొండ జిల్లాలో ఆ టీచరు ఖర్చును వారు భరించలేరు. అటువంటిది లేకుండా ఓపెన్ చేయడానికి

ఆలోచించాలి. ప్రతి సంవత్సరం బడ్జెట్‌లు ఏప్రిల్ 15 నాటికి పూర్తి చేసి శాలు మే 15 నాటికిగాని, జూన్ 1 వ తేదీ నాటికి గాని అలౌన్స్ చేస్తే బాగుంటుంది, అది కూడా ఆలోచించాలని కోరుతున్నాను

(శ్రీ బి. వెంకట్రామిరెడ్డి :— శ్రద్ధ వహిస్తాం.

(శ్రీ పూల సుబ్బయ్య :— కేర్ సంస్థ చప్పయి చేసే మిడ్ డే మీల్స్‌ఫుడ్ విషయము మంత్రిగారు ఏమీ చెప్పలేదు. కేర్ ఫుడ్ ని పట్టు కంటే శిక్షించడానికి చట్టము ఏమీ లేదు. కేసులు పదిలివేయబడుతున్నాయి. కేర్ ఫుడ్‌కి సంబంధించి కర్నాటక రాష్ట్రములో ఒక చట్టమును తీసుకువచ్చారు. దాని తరువాత అక్కడ మిస్‌యూజ్ అవడం తగ్గినదని తెలుస్తోంది. ఇక్కడ కూడ కేర్ ఫుడ్‌కి సంబంధించి ఒక శాసనము తీసుకురావాలని మనవిచేస్తున్నాను. 1969 కి పూర్వం రిటైర్ అయిన ఉపాధ్యాయులకు 45 రూపాయలు పెన్షను 6-40 p.m.
వస్తుంది, బాగానే ఉంది. 1973 తరువాత లిబరలైజ్డు పెన్షను స్కీము అమలు జరుపుతున్నారు. 1969-73 మధ్య త్రిశంకు స్వర్గం ఏర్పడింది. 1969 తరువాత రిటైర్ అయినటువంటివారందరికి ఈ లీబరలైజ్డు పెన్షను స్కీము అన్వర్తింప చేస్తే బాగుంటుంది. ఆ త్రిశంకు స్వర్గంలో నుంచి వారిని రక్షించాలని కోరుతున్నాను.

(శ్రీ సిహెచ్. శ్యామల రావు :— డిగ్రీ కళాశాలలలో ఉన్న గ్రాడ్యుయేట్ లైబ్రేరియన్సుకు లెక్చరర్ ప్రతిపత్తి ఇస్తున్నారు, జూనియర్ కళాశాలలలో ఉన్న గ్రాడ్యుయేట్ లైబ్రేరియన్సుకు జూనియర్ లెక్చరర్ శాలూకు ప్రతిపత్తిని ఇవ్వడం లేదు. కాబట్టి డిగ్రీ కలాశాలలో ఉన్నవారికి ఇచ్చినటువంటి అదే ప్రతిపత్తి జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న గ్రాడ్యుయేట్స్ లైబ్రేరియన్సుకు కూడా ఇచ్చే ప్రతిపాదన మంత్రిగారు అంగీకరిస్తారా ?

(శ్రీ కె. బి. చెన్న మల్లప్ప (రాయదుర్గం) :— కొన్ని ప్రయివేటు హైస్కూల్సు ఉపాధ్యాయులు లేకుండా, కావలసిన ఎకామడేషను లేకుండా దానికి కావలసిన పరికరాలు అన్నీ లేకుండా నడుస్తున్నాయి. ఆ మేనేజిమెంటు కమిటీవారు ఉపాధ్యాయులకు సరిగా జీతాలు పే చేయడం లేదు. అచ్చట ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. కాబట్టి అటువంటి స్కూల్సును గవర్నమెంటు టేక్ ఓవర్ చేసుకోవాలని మనవిచేస్తున్నాను. నా గ్రామంలోని హైస్కూలులో 10 వ తరగతి వరకు క్లాసులు ఉన్నాయి. దాదాపు 200 మంది విద్యార్థులు ఉన్నారు. అక్కడ మొత్తం ఆరుగురు ఉపాధ్యాయులున్నారు. ఇలా ఉండడంవల్ల విద్యార్థుల భవిష్యత్తు పాడైపోతుంది. వెనుకబడిన ప్రాంతంగా గుర్తింప బడిన మా అనంతపురం జిల్లాలోని ఈ హై స్కూలును గవర్నమెంటు టేక్ ఓవర్ చేసుకొని సరైన సంస్థగా తయారుచేయాలని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker :—The question is :

To reduce the allotment of Rs. 171, 12, 50, 900 for Education by Rs. 100/-

Failure of the Government to implement the scheme compulsory education at the primary level.

To reduce the allotment of Rs. 171, 12, 50, 900 for Education by Rs. 100/-

Government's inability in controlling private educationa institutions collecting huge donations from students.

To reduce the allotment of Rs. 171, 12, 50, 900 for Education by Rs. 100/-

To criticise the policy of the Government in trying to impart religious instruction in the so called model schools violating the secular and socialist concepts of our Construction.

To reduce the allotment of Rs. 171, 12, 50, 900 for Education by Rs. 100/-

Failure of the Government to introduce job-oriented courses at the Intermediate level.

To reduce the allotment of Rs. 171, 12, 50, 900 for Education by Rs. 100/-

Failure of the Government to supply the nationalised text books in time and the hardship caused to the students and parents.

To reduce the allotment of Rs. 171, 12. 50, 900 for Education by Rs. 100/-

To highlight the sleep fall in standars of edubation at the Secondary and Collegiate level.

To reduce the allotment of Rs. 171, 12, 50, 900 for Education by Rs. 100/-

Failure of the Government to improve the literacy rate of the people through an accelerated programme of adult education.

To reduce the allotment of Rs. 171, 12, 50, 900 for Education by Rs. 100/-

For the failure of the State Government in taking earnest steps to increase the education standards particularly at the primary and secondary levels.

To reduce the allotment of Rs. 171, 12, 50, 900 for Education by Rs. 100/-

For failure to sanction the minimum number of posts of teachers required by the three high schools of Anakapalli, Visakhapanam district.

To reduce the allotment of Rs. 171, 12, 50, 900 for Edvcation by Rs. 100/-

For failure to sanction the posts of teachers in the various elementary schools in the Kasimkota Panchayat Samithi Visakhapatnam district.

To reduce the allotment of Rs. 171, 12, 50, 900 for Education by Rs. 100/-

రాష్ట్రములో 8 వ్లెడ్డు ప్రాథమికోపాధ్యాయులకు యింతవరకు 45 రూపాయల ఫించను ఓ. వో. ను విడుదల చేయనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12.50,900 for Education by Rs. 100/-

Since the Government have not accepted to scrap three language formula, to promote Telugu language making it medium of instruction at University level and for not providing adequate seats in the schools colleges and Universities and for not taking over the educational institutions from the private managements.

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

Since the Government have failed in getting completed the Nehru University in Hyderabad City and providing sufficient funds other facilities to the Kakatiya University, Warangal and Nagarjuna University, Guntur to make them self-sufficient.

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

Since the Government have failed in producing and supplying of text books in time to the students and for its failure in supplying the exercise note books at controlled prices in adequate number this year.

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

రాష్ట్రములో విద్యార్థులకు కోర్సు పుస్తకములు, కాపీలు, ఇతర టెక్స్ట్ బుక్స్ బజారులో అధిక ధరలకు విక్రయించినందులకు నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకాలో గిరిజన బడులకు ఉపాధ్యాయుల యొక్క (పోస్ట్స్) ఇవ్వటానికి మరియు సమితి నర్సాపూర్ అవసరమైన ఉపాధ్యాయుల పోస్ట్ మంజూరు యివ్వనందుకుగాను నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

ఎన్నో పాఠశాలలనుండి పదే పదే కోరుతున్నప్పటికి, ప్యారిస్తుకు తగిన టీచరు పోస్టులను కూడా కేటాయించకుండా చివరికి హరిజనవాడల నైతం పాఠశాలలు పెట్టుటకుగాను టీచర్సును కేటాయించబడని విధానానికి నిరసనగా—

To reduce the allotment of [Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

గ్రామీణ ప్రాంతాలలో నిర్బంధ విద్యా విధానమును ఆచరణలో పెట్ట నందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

ఏకోపాధ్యాయ విధానం వలన గ్రామీణ ప్రాంతాలలో విద్యా స్థాయిని తరుగు పరచినందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

చిత్తూరుజిల్లాలో కార్వేటినగరం సమితిలో అవసరమైనన్ని ప్రాథమికో పాధ్యాయులను నియమించ నందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

పుత్తూరు తాలూకా కార్వేటి నగరం సమితిలో రామకృష్ణాపురం, ఆము చాల చెందిన దుర్గాపురం అనే తెల్లగుంట్ల పల్లెలో ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

పుత్తూరు పంచాయితీ సమితిలో అవసరమైనన్ని ప్రాథమికోపాధ్యాయులను నియమించనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

చదువుతోపాటు సంపాదించుకొనుటకు అవసరమైన వృత్తి విద్యా విధానాన్ని ప్రవేశపెట్టుటలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి.

To reduce the allotment of Rs. 171,12 50,900 for Education by Rs. 100/-

ప్రాథమిక విద్యస్థాయిలో చాలా పాఠశాలలకు భవనములు సమకూర్చకపోవుట నందుకు ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి —

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

టీచరు పీపుల్ రేషియో 1:40 ననుసరించి అవసరమైన అధ్యాపక సిబ్బందిని నియమించపోవుటలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి-

To reduce the allotment of Rs.171,12,50,900 for Education by Rs. 100/-

ఎస్.జి.బి.టి. మరియు బి.ఎ.బి.యిడి. శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఉద్యోగములు ఇచ్చుటలో వైఫల్యాన్ని గురించి-

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

రాష్ట్రంలో ప్రతి జిల్లాలో కనీసం జిల్లాకు ఒక పాలిటెక్నిక్ కళాశాలనైనా స్థాపించుటకు నిర్ణయం తీసుకొనుటలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి-

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/-

ప్రభుత్వము నోటు పుస్తకములు సరఫరా మరియు పాఠ్య పుస్తకములు సరఫరా అవసరమున్న మేరకు సరఫరాకు బదులు పిల్లలను తెచ్చుకొమ్మని వత్తిడి చేయరాదని ప్రభుత్వము ఆదేశములు జారీ చేయనందులకు నిరసనగా -

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Re. 1/—

ఇటీవల 1:40 ఉపాధ్యాయ పిల్లల నిష్పత్తి పేరుతో మరియు పొదుపు పేరుతో కొత్త పోస్టులు యివ్వనందులకు మరియు వున్న ఖాళీలను నింపకూడదని ఆదేశము డి.పి.ఐ. గారు జారీ చేసినందులకు నిరసనగా -

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Re. 1/—

ప్రభుత్వము పిల్లలకు కావలసిన ప్రభుత్వ పాఠ్యపుస్తకములను సరియైన సమయమున మార్కెటు విడుదల చేయనందులకు నిరసనగా-

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Re. 1/—

1. జూనియర్ కాలేజీలకు నేటివరకు సరిసమాన స్టాఫ్ ఇవ్వనందుకు నిరసగా-
2. N+1 ఫార్ములా ప్రకారముగా పాత హైస్కూలులయిన శాయంపేట పరకాల తాలూకా నట్లగాని వర్తిలకు వరంగల్లు జిల్లాలలో ఇవ్వనందుకు నిరసనగా-

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/—

For not providing sufficient teaching staff in secondary schools and for deterioration in the standards.

To reduce the allotment of Rs. 171,12,50,900 for Education by Rs. 100/—

For not providing any allotment for establlshing a Degree College at Vinukonda, Guntur district.

The cut motions were negatived,

6-50 P. M. (శ్రీ) సిహెచ్. విఠల్ రెడ్డి (నరసపూర్) :—కట్ మోషన్ ఇచ్చినసభ్యుడు మాట్లాడిన తరువాత మినిస్టరుగారు దానికి సమాధానం చెప్పేపద్ధతివుంది. కాని ఇప్పుడు ఆ పద్ధతి ఏమైంది ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— ఆ కట్ మోషన్‌మీద మాట్లాడి మళ్ళీ సమాధానం ఇచ్చే పరిస్థితివుండదు.

(శ్రీ) సిహెచ్. విఠల్ రెడ్డి :—కట్ మోషను ఇచ్చినతరువాత దానిమీద యాక్షనుఏమిటో తెలియకపోతే ఎట్లాగ ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—వున్న కట్ మోషన్సు అన్నింటిమీద పాయింట్సు వారు కవరుచేశారు.

(శ్రీ) సిహెచ్. విఠల్ రెడ్డి :—ఎప్పుడు కవర్ చేశారు ? మాది కవరు చేయలేదు. 16వ కట్ మోషనును కవరుచేయలేదు.

(శ్రీ) పూలసుబ్బయ్య :—కట్ మోషన్సు డిపార్టుమెంట్సుకు పంపించడం ఆతరువాత రిప్లయిసు రావడం రివాజు. ఆతరువాత రిప్లయిసు ఇవ్వాలి, వైనాన్సు మినిస్టరుగారు ఇదివరకు ఇచ్చారు. ఆ సాంప్రదాయం కాగుంది. ఇప్పుడుకూడా ఆవిధంగా చేయడం కాగుంటుంది.

మిస్టరు డిప్యూటి స్పీకర్ :—అది జరుగుతుంది. ఇక్కడ డిస్కషన్ ఉండదు.

(శ్రీ) సిహెచ్. విఠల్ రెడ్డి :—16వ కట్ మోషను నేను ఇచ్చాను. అది పోయింది. అసలుసమస్య ఏమిటంటే కట్ మోషను ఇచ్చిన తరువాత దాని యాక్షను ఏమిటో తెలియాలికదా ? ఇందులో మంత్రిగారు దానికి సమాధానం చెప్పలేదు. అసలు ఈ కట్ మోషనుద్వారా అడిగితే దానికి యాక్షను ఏమి తీసుకున్నారు ?

Mr. Deputy Speaker:—They will not be allowed to discuss here The department will get instructions as to what action has to be taken by the Government.. ప్రభుత్వంవారు పంపిస్తారు.

(శ్రీ) సిహెచ్. విఠల్ రెడ్డి :—మినిస్టరుగారు దానికి ఆదేశాలు ఇవ్వాలి కదా ?

(శ్రీ జి. రాజారాం :— కట్ మోషన్ ఇవ్వడంతోపాటు మినిస్టర్ గారు సమాధానము ఇచ్చే ప్రయత్నంచేస్తాడు. ఎక్కడైనా ఇవ్వలేకపోతే. దానికి సమాధానం రాకపోతే ఆ కట్ మోషను ఇచ్చిన సభ్యులకు ఆ విషయం తర్వాత మళ్ళి తెలియజేస్తారు. పొయినసారి ఏ మినిస్టరుగారికి ఈ అవకాశం లేదు కనుక ఎక్కడికనే వైవాన్ని మినిస్టరుగా అందరికి సమాధానాలు పంపించాను. ఇప్పుడు అందివిడువ్యలు డిమాండ్సులైన ప్రతి మినిస్టరుగారు వారి వారి డిపార్టుమెంటులకు సంబంధించిన కట్ మోషన్సుకు జవాబు వారే పంపించాలని చెప్పడం జరిగింది.

(శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— నర్సాపురంలో గిరిజనవాడి ఓపెన్ చేయడానికి డిస్ట్రిక్టు ఎడ్యుకేషనలు ఆఫీసరు పర్మిషను ఇచ్చారు. కాని అక్కడ టీచర్సులేరు. అందుకు 16వ పేంబరుగల కట్ మోషను ఇవ్వడం జరిగింది. దానిమీద మినిస్టరు గారు యాక్షను ఏమి తీసుకున్నారో నాకు తెలియాలికదా ? అసలు ఆ పోస్టులు శాంక్షను అయినాయా లేదా ? దానికి సమాధానము రాకపోతే ఏ విధంగా ఉంటుంది.

(శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—ఇది స్పెసిఫిక్ గాలేదు. వారు దీనికి సంబంధించిన వివరాలు ఇస్తే తప్పకుండా యాక్షను తీసుకుంటానని మనవిచేయుచున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— వారు ఇచ్చివటువంటి కట్ మోషనులో కొన్ని నిర్దిష్టమైన విషయాలు వున్నాయి, అవి ఎంక్వయిరీ చేయించి దానికి సమాధానము పంపించండి.

(శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— ఎంక్వయిరీ చేయిస్తాము.

(శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:— గిరిజనసంక్షేమశాఖ డైరెక్టరుగారిదగ్గరకుపోతే మాకు సంబంధం లేదని అంటున్నాడు. ఇది స్కూళ్ళవిషయం మాకు సంబంధం లేదని అంటున్నాడు. డిస్ట్రిక్టు ఎడ్యుకేషనలు ఆఫీసరు స్కూలు ఓపెన్ చేయడానికి పర్మిషను యిచ్చారు. అక్కడ టీచర్సులేరు. ఆ డైరక్టరుగారి దగ్గరకు వెళ్ళితే ఇంకొకరి దగ్గరకు పొమ్మని అంటున్నారు. కాబట్టి దీనికి మీరు డెసిషను తీసుకోవాలికదా?

Sri B. Venkataramaa Reddy:— I will certainly take necessary action in this regard.

Mr. Speaker:— The question is:

That the Government be granted a sum not exceeding Rs. 171,12,50,900 under Demand No. XX— Education.

The motion was adopted and the demand granted.

Mr. Speaker:— Now the House stands adjourned till 8-30 a. m. tomorrow.

(The House then adjourned to meet again at 8-30 a. m. on Wednesday the 30th August 1978.)